ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 154 పేజీలు: 12 వెల: 6.50

ముంబయి అల్లర్ల నిందితుడు 31 యేళ్ల తర్వాత చిక్కాడు..

కేజ్రీవాల్ అరెస్టుపై సిబిఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు 9లో



## యుపిలో పెను విషాదం ప్రాణాలు తీసిన తొక్కిసలాట

### 120 మంది దుర్మరణం

మృతులలో ఎక్కువమంది పిల్లలు, మహిళలే

మరో 150 మందికి తీవ్రగాయాలు

హత్రాస్ పట్టణంలో 'సత్సంగ్' జరుగుతుండగా ఘటన

మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా

**లక్నో,జులై 2:** ఒక మతపరమైన కార్యక్రమంలో ఏర్పడిన తొక్కిసలాటలో 120 మంది చనిపోయారు. వారిలో ముగ్గురు చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. యుపిలోని హత్రాస్‌లో మంగళవారం జరిగిన ఈ ఘటన ఆప్రాంతంలో అందరినీ కలవరపాడుకు గురిచేసింది. ఈ తొక్కిసలాట ఒక సత్సంగ్ కార్యక్రమంలో జరిగింది. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు చేరిన మృతదేహాలను చూస్తే అందరినీ గగుర్పాటుకు గురిచేసింది. ఇప్పటివరకూ 107మృతదేహాలను స్వాధీనంచేసుకున్నామని, 25 మంది వీరిలో మహిళలున్నారని, ఇద్దరు పురుషులున్నట్లు తెలిపారు. మరికొంత మంది >>2



మంగళవారం హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటలో క్షతగాత్రులు



సోమవారం లోక్‌సభలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ఎన్నిసార్లు ఓడినా.. మార్పు రాదా?

విపక్షాలపై లోక్‌సభలో చురకలు వేసిన ప్రధాని మోడీ

99 సీట్లకే కాంగ్రెస్ స్వీట్లు పంచుకోవడమా?

ఆ పార్టీ ఓ పరాన్నజీవి

హిందువులపై రాహుల్ వ్యాఖ్యలను ప్రజలు క్షమించరు

తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశాం

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** లోక్‌సభ ఎన్నికల్లో దేశప్రజలు ఎంతో పరిపక్వతతో తీర్పు చెప్పారని ప్రధాని మోడీ అన్నారు. వరుసగా మూడోసారి అధికారం లోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని కాంగ్రెస్‌పార్టీకి చురకలు వేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే >>2

'నీట్' లీకేజిపై కఠిన చర్యలు: ప్రధాని 2లో


## త్వరలో కొత్త ఇసుక పాలసీ

రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం రానివ్వొద్దు

ధరల నియంత్రణకు కఠిన చర్యలు

సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జులై2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఉన్నారని, ఇందుకు గత ప్రభుత్వ విధానాలు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వాటి పరిష్కారానికి సత్వరచర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా, ప్రజలపై భారం పడకుండా నూతన ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థతో సహా రాష్ట్రంలోని అధ్వాన్నంగా ఉన్న రోడ్లలన్నింటికి యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేస్తామన్నారు. నిత్యావసర వస్తువలు ధరలను తగ్గించేందుకు ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై తన ఛాంబర్‌లో సీఎం చంద్రబాబునాయుడు సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సమీక్షా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారదిశలో మనం తీసుకునే చర్యలకు సంబంధించి ఒక ప్రణాళిక, క్రమ విధానం ఉండాలన్నారు. రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు. సమస్యల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలి,. దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలనే విషయంపై నిర్దిష్టమైన విధానాలతో అధికారులు పనిచేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇసుక లభ్యత, నూతన పాలసీపై చంద్రబాబు తొలుత సమీక్షిస్తూ రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను ,ఆ తరువాత వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు, తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించి ఇసుక విధానం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు ఏజెన్సీలకుఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు సీఎం చంద్ర బాబుకు వివరించారరు, సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగ్గా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు తెలిపారు. వారిని నుంచి సమాచారాన్ని తెలుసు కున్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడానికిఇ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్ల్లో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇసుక కొరత సమస్యను తీర్చడం, ధరలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి అవకాశంలేని, ప్రజలకు ఇబ్బందులు కలిగించని >>2

## ఆగస్టు 5 నుంచి టెట్ పరీక్షలు

**విజయవాడ,జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. ఉపాధ్యాయ అర్హత పరీక్షను ఆగస్టు 5నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నోటిఫికేషన్‌తో పాటు తాజాగా ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ విడుదలవుతుందని భావించారు. అయితే టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం గతరాత్రి బాగా పొద్దు పోయిన తరువాత నేరుగా వెబ్‌సైట్‌లోకి అందుబాటులోకి తీసుకుని వచ్చింది పేపర్-1ఏ ఎస్జీటీ టీచర్లకు, పేపర్-1బీ ప్రత్యేక విద్య ఎస్జీటీ టీచర్లకు నిర్వహించనున్నారు. పేపర్-2ఏ స్కూల్ అసిస్టెంట్లకు, పేపర్-2బీ ప్రత్యేక విద్య స్కూల్ అసిస్టెంట్లకు నిర్వహిస్తారు. ట్రైన్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లకు ప్రత్యేకంగా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష ఉంటుంది. సిలబస్, పరీక్ష విధానం తదితర వివరాలను నోటిఫికేషన్‌లో పేర్కొంది. టెట్ దరఖాస్తు రుసుమును ఈ నెల 3 నుంచి 16 వరకు, దరఖాస్తుల సమర్పణకు 4నుంచి 17వరకు అవకాశం కల్పించారు. ఆన్‌లైన్ నమూనా పరీక్షలకు 16 నుంచి >>2

## జైల్లోనే డి.అడిక్షన్ సెంటర్ పెట్టే యోచన

### విశాఖ సెంట్రల్ జైలును సందర్శించిన హోంమంత్రి అనిత

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** ఐదేళ్ళలో వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గత ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు. ఈ మేరకు ఆమె మంగళవారం మధ్యాహ్నం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బందికి ఖైదీలకు కనీస వసతులు లేవని, పట్టుమని 12 ఏళ్ళు నిండని చిన్నారులు గంజాయికేసులో ఖైదీలుగా జైలులో ఉన్నారని తెలిపారు. చిన్నారులు రూ. 5-10 వేలకు గంజాయి అమ్ముతూ గంజాయి కేసుల్లో ఇరుక్కుని జైల్లో మగ్గుతున్నారన్నారు. అసలు దొంగలు బయట దర్జాగా తిరుగుతున్నారని, అమాయకులు లోపల జైల్లో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదని పూర్తిస్థాయి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు పనిచేయడానికి సరైన వసతులు లేవని, మహిళ పోలీసులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్తలో ఉనా న్నయన్నారు. పోలీస్ వెహికల్ ముందు వెళ్తుంటే వెనుక ఉన్న వారు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. సెంట్రల్ జైల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర కారాగారం 800 మంది కెపాసిటి ఉంటే 3 రెట్లు అధికంగా ఖైదీలు ఉన్నారని తెలిపారు. పెరిగిన నేరాలను బట్టి 2500 మంది ఖైదీలు జైలులో ఉన్నారన్నారు. ఇందులో 1200 మంది గంజాయి ఖైదీలు ఉన్నారని చెప్పారు. జైలు లోపల హృదయ విదారకరం దృశ్యాలు చూసి చలించిపోయానని తెలిపారు. త్వరలో సెంట్రల్ జైల్లో గంజాయి డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఆమెప్రకటించారు. దీనిపై ఉన్నతాధికారు >>2

## రండి..మాట్లాడుకుందాం

సిఎం చంద్రబాబుకు ప్రత్యుత్తరమిచ్చిన తెలంగాణ సిఎం రేవంత్

6న సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ

చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై2:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యుత్తరం రాశారు. ఈ మేరకు సిఎం రేవంత్ చంద్రబాబుకు మంగళవారం సాయంత్రం రిటర్న్ లేఖ రాశారు. ఏపి సిఎం చంద్రబాబునాయుడు చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర విభజన అంశాలపై ముఖాముఖీ చర్చిద్దామన్న చంద్రబాబు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని, ఈమేరకు ఈనెల 6వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజా భవన్ వేదికగా కలిసి చర్చిద్దామని పేర్కొన్నారు. మీరు పంపిన లేఖ అందింది, దానిని చదివాను, భేటీకి ఆహ్వానిస్తున్నానని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. 'విభజన అంశాలపై చర్చల ప్రతిపాదనలకు మీరు చేసిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నా... పెండింగ్‌లోని విభజన సమస్యలను పరిష్కరించుకుందాం. రాష్ట్ర ప్రభుత్వం... తెలంగాణ ప్రజల తరఫున మిమ్మల్నీ (చంద్రబాబు)ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల పరస్పర సహకారానికి ముఖాముఖీ చర్చలు అవసరం.



ఏపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమికి శుభాకాంక్షలు' అని రేవంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. కాగా, విభజన అంశాలపై ముఖాముఖి సమావేశమై చర్చిద్దామని సిఎం చంద్రబాబు సోమవారం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. సోమవారం చంద్రబాబు లేఖకు రేవంత్ రేవంత్ రిప్లై ఇచ్చారు. భేటీకి రేవంత్ సానుకూలంగా స్పందించడంతో... ఈనెల 6న రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు సమావేశం కాబోతున్నారు. రేవంత్, చంద్రబాబు భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చర్చలే పరస్పర సహకారానికి గట్టి పునాది వేస్తాయి. స్వతంత్ర భారతంలో నాలుగోసారి సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన అతికొద్ది మందిలో మీరు ఉన్నారని అంటూ చంద్రబాబు నాయుడును సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు.

## నేడు హస్తినకు సిఎం చంద్రబాబు

### రేపు ప్రధాని మోడీతో భేటీ

**విజయవాడ,జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 3వ తేదీ బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్తున్నారు. ఈ నెల 4వ తేదీన ఆయన ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బేటీ కానున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చంద్రబాబు తొలిసారి చేపట్టే ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులుతో చర్చలు జరపనున్నట్లు సమాచారం. విభజన హామీల అమలుపైనా చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నేతలతో చంద్రబాబు చర్చిస్తారని సమాచారం. గత అయిదేళ్ళలో పెండింగ్‌లోఉన్న ప్రాజె >>2

## విమర్శకు తావులేని మెగా డిఎస్సీ: మంత్రి లోకేష్

**అమరావతి, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 'కూటమి' ప్రభుత్వం ఏర్పాటయ్యాక అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డిఎస్సీని ఎలాంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. టెట్, మెగా డిఎస్సీ నిర్వహణపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. టెట్ నోటిఫికేషన్ విడుదల, మెగా డిఎస్సీ నేపథ్యంలో అధికారులతో పలు అంశాలపై మంత్రి చర్చించారు. టెట్, మెగాడిఎస్సీ మధ్య ఎక్కువ సమయం ఉండాలని అభ్యర్థుల నుంచి వినతులు వస్తున్నాయని అన్నారు. డిఎస్సీ ఎపుడు నిర్వహించాలనే అంశంపై అభ్యర్థులు, విద్యార్థి,యువజన సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. సిలబస్ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రి ఆరా తీవారు. సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని, ఫిబ్రవరి 2024లో ఏ సిలబస్ అయితే టెట్ నిర్వహించామో అదే సిలబస్‌తో జూలై 2024లో పరీక్ష నిర్వహించబోతున్నామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. సిలబస్ వివరాలను ఎపిటెట్. ఎపిసిఎఫ్ఎస్ఎస్. ఇన్ అందు బాటులో ఉంచామని సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని పాత సిలబస్‌తో టెట్ నిర్వహణ అంటూ సోషల్‌మీడియాలోన జరుగుతున్న ప్రచారంలో నిజంలేదని అధికారులు తెలిపారు. మెగా డిఎస్సీలో కొన్నిజిల్లాలకుపలు విభాగాల్లో >>2

## భారీ ఎన్‌కౌంటర్

### అబూజ్‌మడ్‌లో 11 మంది మావోయిస్టుల కాల్చివేత

ఉధృతంగా సాగుతున్న కూంబింగ్

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టుల కంచుకోటకు బీటలు వాలుతున్నాయి. శత్రు దుర్భేధ్యమైన అబూబ్‌మడ్ ప్రాంతంలో అన్నలను ధీటుగా ఎదుర్కొంటూ భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం అన్నలకు కష్టకాలం అని ఇన్నాళ్ళు భావించారు. ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో విస్తారంగా వర్షాలు పడి దండకారణ్యంలో కాలుపెట్టడానికి వీలులేని క్రమంలో మావోలపై పోలీసులు పైచెయ్యి సాధిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. తాజా ఎన్‌కౌంటర్ బట్టి చూస్తే ఛత్తీస్ >>2

## భారీగా ఐఎఎస్‌ల బదలీలు

**విజయవాడ.జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సేవల పరిధిలో ఉన్న పలువురు ఐఎఎస్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. వారందరిని ఆయా జిల్లాలకు కలెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీంబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగా స్వప్నిల్ దినకరన్‌ను, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా శ్యామ్ ప్రసాద్, అనకాపల్లి జిల్లా కలెక్టరుగా కె.విజయ, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరుగా రావిరాల మహేష్ కుమార్, కడప జిల్లా కలెక్టరుగా లోతేటి శివశంకర్, పల్నాడు జిల్లా కలెక్టరుగా అరుణ్ బాబును, నెల్లూరుజిల్లా కలెక్టరుగా ఓ. ఆనంద్‌ను, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి.వెంకటేశ్వర్, అన్నమయ్యజిల్లా కలెక్టరుగా చామకూరి శ్రీధర్, సత్యసాయి జిల్లా >>2



మంగళవారం పలు శాఖలపై మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు

# త్వరలో కొత్త ఇసుక పాలసీ

>> పాలసీని తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో రహదా రుల దుస్థితిపై సీఎం చంద్రబాబు మలి సమీక్షను నిర్వహిస్తూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు దారుణంగా దెబ్బతిన్నా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను బాగుచే యడం ఒక విధానం, అయితే తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం,వెంటనే మరమ్మత్తులు చేయాల్సి న రోడ్లపై దృష్టి పెట్టాలన్నారు.ఎప్ని కిలో మీటర్లు మేర రోడ్లు,ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్దం చేయా లన్నారు. రోడ్లు మరమ్మత్తులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి ఆర్థిక సమస్యలు ఉన్నా, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మత్తులకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం చంద్రబాబు తెలి పారు.నిత్యవసర సరుకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరుకు ధరలపై వ్యవసాయ శాఖ,,మార్కెటింగ్ శాఖ,సివిల్ సప్లయి శాఖ అధికారులు,మంత్రులు సమీక్ష చేసారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సి న చర్యలపైన చివరిగా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిమాం డ్‌కు సరిపడా సరఫరా లేక కందిపప్పు ధర అంతకంతకు పెరుగుతుందని అధికారులు తెలి పారు.టమోటా,ఉల్లిపాయల దరలు ఒక్కోసారి అనుహ్యంగ పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతుందని అధికారులు సీఎంకు వివరించారు. ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళికతో రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కుడా సంప్ర దింపులు జరుపుదామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో 122రైతు బజార్లు ఉన్నా యని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరిం చారు.వాటి నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉద్దేశం నెరవేరడం లేదన్నారు.ఈ మూడు సమీక్షల్లోను మంత్రులు కింజరపు అచ్చె న్నాయుడు,కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్, బీసీ జనార్దన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

# ఆర్థికశాఖ పిఎస్‌గా పీయూష్‌కుమార్ సిఎఫ్‌ఎస్‌ఎస్ సిఇఒ గా వినయ్‌చంద్

**విజయవాడ,జులై 2,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా పీయూష్‌కుమార్‌ను నియమించింది. తాజాగా ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శతో పాటు, ఏపీ స్టేట్ ప్లానింగ్ సొసైటీ సీఈఓగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్ని అప్పగించింది. ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ (ఏపీసీఎఫ్‌ఎస్‌ఎస్) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గా ఉన్న ఐఎఫ్‌ఎస్ అధికారి సునీల్‌కుమార్ రెడ్డిని బదిలీ చేసింది. ఆయన్ను అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించింది.

తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఏపీసీఎఫ్‌ఎస్‌ఎస్ సీఈఓగా వాడ్రేవు వినయ్‌చంద్ వ్యవహరిస్తారని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎన్నిసార్లు ఓడినా.. మార్పు రాదా?

>> తీర్మానం చర్చ సందర్భంగా ప్రధానిమోడీ మంగళవారం లోక్‌సభలో ప్రసంగిస్తూ విప క్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్ని అబద్ధాలు చెప్పి నా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని, వారి భాధను అర్థంచేసు కోగలనని ఎద్దేవాచేసారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీపై మోడీ సెటైర్లువేసారు. కాంగ్రెస్‌ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారని, వరుసగా మూడు సార్లు ఆపార్టీ 100 సీట్ల మార్కు దాటలే దన్నారు. ఇన్నిసార్లు ఓ డినా వారిలో ఎలాంటి మార్పులరాలేదన్నారు. ప్రజలు ఏంకోరుతున్నారో ప్రతిపక్షాలకు అర్థం కావడంలేదని, 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్‌నేతలు మిఠాయిలు పం చుకుంటున్నారని, కాంగ్రెస్ వందకు 99 సీట్లు కాదని, 543లో 99 సీట్లు వచ్చాయని, వారి స్ట్రైక్‌రేట్ 26శాతం మాత్రమేనని ప్రజా తీర్పును ఇకనైనా ఆనేతలు గౌరవించాలని అన్నారు. సభా గౌరవాన్ని హుందాతనాన్ని కాపాడాల్సి న బాద్యత ఎన్నికైన ఎంపిలుగా మనదేనని పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించామని, అదిచూసే ప్రజలు మరోసారి మాకు అవకాశ మిచ్చారని గత పదేళ్లలోప్రపంచ దేశాల్లో దేశప్ర తిష్ట మరింతపెరిగిందని, ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోందని, భారత్‌ప్రథమ్ అనే మా విధాన ంమరింత ముందుకు తీసుకెళతామని అన్నారు. కొన్ని దశాబ్దాలపాటు దేశంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయని దేశం ఎంతో తీవ్రంగా నష్టపోయిందన్నారు. 2014లో దేశం నిరాశ నిస్పృహలతో కూరుకున్నదని, ప్రజలంతా మార్పుకోరుకున్నారని, అప్పుడు ఏపేపర్‌చూసినా కుంభకోణాల వార్తలే అని గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో 50పైసలు అవినీతిజరిగేదన్నారు. గతంలో గ్యాస్ కెనెక్షన్ల కోసం ఎంపిలచుట్టూ తిరిగేపరిస్థితి ఉందని రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేదని వీటన్నింటితోప్రజలు విసుగెత్తిపోయారన్నారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే ఈ మార్పు వచ్చిందని ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిం దన్నారు.

### పిల్లాడి తీరులో మార్పురాలేదు..రాహుల్‌పై ఛలోక్తులు

ఇండియాకూటమి నేతగా వచ్చినరాహుల్‌పై ప్రధానిమోడీ ఛలోక్తులతోసభలో నవ్వులు కురిపించారు.చిన్నపిల్లాడి మనస్తత్వం ఇంకా పోలేదని, చట్టసభలో ఆలింగనంచేసుకుంటారు. కన్నుగీటి వెళతారని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి వంటిదని, ఆపార్టీమిత్ర పక్షాల ఓట్లను సైతం తినేస్తుందని సెటైర్లు వేసారు. రాజకీయంగా యువరాజుకు ఇంకా పరిణతి రాలేదన్నారు. పిల్లాడి తీరు మారాల్సి ఉందని తననికొడుతున్నారంటూ దొంగ ఏడ్పులు ఏడ్చాడని అన్నారు. ఆ పిల్లాడు సభలో కన్ను కొట్టిన తీరును అంతా చూసారన్నారు. కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తిన మోడీ హిందువులను ఉగ్రవాదులుగా చూస్తున్నదని ఆరోపించారు. ఒబిసి వర్గాలను దొంగలుగా చిత్రిస్తోందని, అబ ద్ధాల రాజకీయాలు ఎంతోకాలం నిలబడవ న్నారు. చివరకు ఈవిఎంలపైనా బురదజల్లా రన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లన రాఫెల్‌పైనా దుష్ప్రచారంచేసారన్నారు.

ఎల్ఐసి బ్యాంకులు, అగ్నివీర్‌లోనూ అబద్ధాలు చెప్పారన్నారు. రైతులకు ఎంఎస్‌పి ఇవ్వడం లేదని అన్నారని ఇలాంటి కల్లబొల్లి కబుర్లు ప్రజలు నమ్మలేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ వ్యతిరేకం అని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చెప్పారని, నెహ్రూ ప్రభుత్వ విధానాలు నచ్చకే ఆయన రాజీనామా చేసారని ప్రధానిమోడీ గుర్తుచేసారు.

# 'నీట్' లీకేజీపై కఠిన చర్యలు: ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** నీట్‌యుజి ప్రశ్నాపత్రాల లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. పార్లమెంటులో ప్రధాని నీట్ లీకేజిపై స్పందించారు. ప్రశ్నా పత్రాల లీకేజిల అంశం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై జరిగిన చర్చలోప్రసంగించిన మోడీ నీట్‌ప్రశ్నాపత్రి లీక్ నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. విద్యావ్యవస్థను బలోపేతంచేసే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా లోక్‌సభలోప్రసంగించినమోడీ లీక్‌ఘటనపైవేగంగా దర్యాప్తు జరుగుతున్న దన్నారు. ఇప్పటికే సిబిఐకి దర్యాప్తు అప్పగిం చామని, మూడు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యా యయని, ఆరుగురుకిపైగా అరెస్టు చేసారన్నారు. ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు నీట్‌పై ప్రభుత్వం ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. పరీక్ష నిర్వ హణను మరింతగా పటిష్టం చేస్తున్నట్లు చెప్పారు. నీట్ లీకేజి అంశాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతంచేస్తున్నాయని, రాజకీ యం చేస్తున్నాయని మండిపడ్డారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:02/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 585208
2nd Prize Rs.7000/- 38282
3rd Prize Rs.3500/-
11446 19701 19826 37117 41036
43563 58683 75333 78341 85188
4th Prize Rs.200/-
0105 0346 0713 1164 4062
4157 4517 7522 7787 9703
5th Prize Rs.100/-
0974 3747 4458 4667 4858
5841 5905 5982 8644 9494
6th Prize Rs.50/-
087 119 245 316 491
565 642 735 899 953

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 232323
2nd Prize Rs.7000/- 41859
3rd Prize Rs.3500/-
05209 06113 17551 18193 19081
37209 49862 52037 81201 83046
4th Prize Rs.200/-
0108 0608 0616 3014 3239
4527 5283 8411 9312 9836
5th Prize Rs.100/-
0654 1464 2019 2099 2796
3341 4129 5358 8053 9063
6th Prize Rs.50/-
051 154 270 367 424
569 660 702 803 983

DrawDate on:02/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 149311
2nd Prize Rs.7000/- 35733
3rd Prize Rs.3500/-
23391 30103 32233 42602 48791
58827 80890 86776 88453 89055
4th Prize Rs.200/-
1832 2146 2814 3508 3597
3637 5713 7261 8299 9876
5th Prize Rs.100/-
0574 0763 0992 2976 3619
3894 8389 8415 8777 9218
6th Prize Rs.50/-
063 104 259 355 469
571 677 730 874 908

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 663803
2nd Prize Rs.7000/- 45910
3rd Prize Rs.3500/-
03909 06566 10213 25378 37441
40771 48214 49652 96259 97657
4th Prize Rs.200/-
0021 0903 1059 1996 2682
3462 4210 4327 5487 8751
5th Prize Rs.100/-
1047 1790 2893 2961 5078
6124 6358 6371 9408 9972
6th Prize Rs.50/-
050 117 298 372 473
548 603 718 850 962

DrawDate on:02/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 532110
2nd Prize Rs.7000/- 65635
3rd Prize Rs.3500/-
19103 21284 32918 43415 54159
65299 65882 76359 87243 98286
4th Prize Rs.200/-
0124 2055 4256 4441 4820
7323 7811 8137 8893 9908
5th Prize Rs.100/-
1153 1644 1797 3796 4416
4654 6470 6861 7089 9257
6th Prize Rs.50/-
006 154 221 305 485
553 683 777 846 943

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 153443
2nd Prize Rs.7000/- 86103
3rd Prize Rs.3500/-
18187 29103 31370 42931 53729
64270 64936 75187 75716 97600
4th Prize Rs.200/-
2295 3536 4601 5341 6060
7191 7323 8533 9139 9936
5th Prize Rs.100/-
1570 2274 2451 3557 3958
4055 4771 6673 7613 7667
6th Prize Rs.50/-
026 172 264 377 499
584 643 701 885 950

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:02/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 687734
2nd Prize Rs.1000000/- 211769
3rd Prize Rs.7000/- 91015
4th Prize Rs.3500/-
03604 19071 32798 56361 57802
67745 68907 69808 79456 89372
5th Prize Rs.200/-
1330 1526 4003 4727 5530
5735 6551 6599 7040 9017
6th Prize Rs.100/-
1245 1371 1807 6523 7294
7458 7526 8319 8725 9691
7th Prize Rs.50/-
023 156 218 323 425
535 646 733 815 916
8st Prize Rs.100000/- 687734
9st Prize Rs. 50000/- 87734
10st Prize Rs. 30000/- 7734
11st Prize Rs. 1000/- 734
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 485263
2nd Prize Rs.1000000/- 789223
3rd Prize Rs.7000/- 22360
4th Prize Rs.3500/-
04304 04513 16496 28016 28470
31674 55844 68552 73387 87254
5th Prize Rs.200/-
1794 2060 2478 3049 4421
5588 5641 7783 8546 9854
6th Prize Rs.100/-
0855 1036 4263 4839 5074
6632 6768 7240 7876 9729
7th Prize Rs.50/-
085 130 250 342 469
564 654 741 814 964
8st Prize Rs.100000/- 485263
9st Prize Rs. 50000/- 85263
10st Prize Rs. 30000/- 5263
11st Prize Rs. 1000/- 263
12st Prize Rs. 100/- 63
13st Prize Rs. 10/- 3

DrawDate on:02/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LB 638728
2nd Prize Rs.1000000/- 157534
3rd Prize Rs.7000/- 40326
4th Prize Rs.3500/-
02947 12947 19831 22854 27089
68116 75666 84433 85832 92325
5th Prize Rs.200/-
0466 0536 0681 5017 5433
6872 6928 8393 9121 9986
6th Prize Rs.100/-
0491 3036 4207 4349 4790
5872 6274 6427 7689 7986
7th Prize Rs.50/-
071 112 292 346 487
529 678 750 800 948
8st Prize Rs.100000/- 638728
9st Prize Rs. 50000/- 38728
10st Prize Rs. 30000/- 8728
11st Prize Rs. 1000/- 728
12st Prize Rs. 100/- 28
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SG 931689
2nd Prize Rs.1000000/- 393586
3rd Prize Rs.7000/- 05816
4th Prize Rs.3500/-
00320 08649 09491 09732 21301
38636 44192 75885 79699 98140
5th Prize Rs.200/-
0763 3190 3234 4215 4274
4694 4876 5302 7883 9481
6th Prize Rs.100/-
1264 1315 3194 3394 4422
6724 6899 7401 7457 8466
7th Prize Rs.50/-
007 196 241 384 487
582 698 757 803 973
8st Prize Rs.100000/- 931689
9st Prize Rs. 50000/- 31689
10st Prize Rs. 30000/- 1689
11st Prize Rs. 1000/- 689
12st Prize Rs. 100/- 89
13st Prize Rs. 10/- 9

DrawDate on:02/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- BK 216076
2nd Prize Rs.1000000/- 647391
3rd Prize Rs.7000/- 74741
4th Prize Rs.3500/-
05741 18327 28734 35325 38908
44638 49529 81891 81901 92888
5th Prize Rs.200/-
1650 2032 3595 5007 5008
5231 6332 8318 8804 9258
6th Prize Rs.100/-
1456 1463 3554 3601 4452
4911 7042 7222 7987 9250
7th Prize Rs.50/-
038 198 243 339 449
586 696 765 866 917
8st Prize Rs.100000/- 216076
9st Prize Rs. 50000/- 16076
10st Prize Rs. 30000/- 6076
11st Prize Rs. 1000/- 076
12st Prize Rs. 100/- 76
13st Prize Rs. 10/- 6

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DH 249610
2nd Prize Rs.1000000/- 863607
3rd Prize Rs.7000/- 53398
4th Prize Rs.3500/-
01197 03482 36328 38995 42869
44783 45514 58323 64691 84046
5th Prize Rs.200/-
1224 2674 4384 5160 6381
7077 7250 8239 8892 8935
6th Prize Rs.100/-
1858 2742 2800 3042 3633
3861 5647 7210 8115 8767
7th Prize Rs.50/-
063 100 247 385 495
569 605 714 816 924
8st Prize Rs.100000/- 249610
9st Prize Rs. 50000/- 49610
10st Prize Rs. 30000/- 9610
11st Prize Rs. 1000/- 610
12st Prize Rs. 100/- 10
13st Prize Rs. 10/- 0



మంగళవారం హత్రాస్ ఘటనలో రోధిస్తున్న బాధితులు

## విమర్శకు తావులేని మెగా డిఎస్సీ: మంత్రి లోకేష్

>> తక్కువ పోస్టులు వచ్చాయంటూ పలువురు అభ్యర్థులు తనని కలిసిన విషయాన్ని మంత్రి లోకేష్ అధికారుల వద్ద ప్రస్తావించి వివరాలు అడిగారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులపై కొంతమంది కోర్టును ఆశ్రయిం చారని, దీనివల్ల పోస్టులు తగ్గాయని అధికారులు వివరణ ఇచ్చారు. అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో పోస్టులకు సంబందించి న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కూళ్ల మూసివేతకు సంబంధించి గత ప్రభుత్వం తీసు కొచ్చిన జీఓ 117 వల్ల ఎలాంటి నష్టం కలిగిం దన్న విషయమై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మెగా డిఎస్సీలో వయోపరిమితి సడలింపు అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఔట్‌సోర్సి ంగ్ కింద పనిచేస్తున్న 1633 మంది బోధన సిబ్బంది డిమాండ్లపై అధ్యయనం చేసి వారికి నష్టం జరగకుండా తీసుకోవాల్సి న చర్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి లోకేష్ కోరారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో స్కైల్ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశి ధర్,కమిషనర్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## భారీగా ఐఎఎస్‌లు బదలీలు

>> కలెక్టరుగా టిఎస్ చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్‌గా బి.రాజకుమారి, విశాఖ జిల్లా కలె క్టరుగా హరేందిరా ప్రసాద్‌లు నియమితుల య్యారు.

## నేడు హస్తినకు సిఎం చంద్రబాబు

>> క్టులకు సంబంధించిన వివరాలను అధి కారులు ఇప్పటికే ఆయన సేకరించారు. వివిధంశాలపై ఆయన కీలకంగా సమీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక స్థితి, ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ఆయన సమగ్ర సమా చారంతో ఉన్నారు.కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి నిధులు కేటాయింపుకు చంద్ర బాబు ప్రధాని మోడీని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించే అవకాశం ఉంది.

# భారీ ఎన్‌కౌంటర్

>>ఘడ్‌లో నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్‌లోని కోహ్కామెటా అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు మావోయిస్టు లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కోహ్కామెటా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారం మేరకు సమీప అటవీ ప్రాంంలో డీఆర్జీ ఎస్టీఎఫ్ బీఎస్ఎఫ్ ఐటీవీటీ భద్రతా బలగాలు ఉమ్మడి కూంబింగ్ నిర్వహించారు. కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు మావోలు తారసపడడంతో ఇరువురు మధ్య ఎదురుకా ల్పులు జరిగాయి. కాల్పుల్లో 11 మంది మావో యిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసు ఉన్నతా ధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మృతిచెందిన మావో యిస్టుల మృతదేహాలను అటవీ ప్రాంతం నుంచి తరలించేందుకు పోలీసు అధికారులు కృషి చేస్తున్నారు.

## ఆగస్టు 5 నుంచి టెట్ పరీక్షలు

>> ప్రశ్నపత్రాలను అందుబాటులో ఉంచు తారు. ఈ నెల 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. టెట్ పరీక్షలు ఆగస్టు 5 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. పరీక్షల అనంతరం ప్రాథమిక 'కీ'ని ఆగస్టు 10న, తుది కీని 24న విడుదల చేస్తారు. ఆగ స్టు 30 టెట్ ఫలితాలు ప్రకటిస్తారు. టెట్‌కు సం బంధించిన పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమగ్రంగా వివరించారు.

# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

>> తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వారం దరినీ సమీపంలోని ఆసుపత్రులకు తీసుకు పోయారు. ఒక ప్రార్థనా కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటకారణంగా ఇదంతా జరిగిందని ఈటా చీఫ్‌మెడికల్ అధికారి డా.ఉమేష్ కుమార్‌త్రిపాఠి అన్నారు. ఈటా ఎస్‌ఎస్‌పి రాజేష్‌కుమార్ మాట్లాడుతూ చనిపోయినవారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారన్నారు. సికిందర్‌రావు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ తొక్కి సలాట జరిగిందనిఅ ఆన్నరు. ఇప్పటివరకూ 107 మృతదేహాలను గుర్తించామని, వారిలో 23 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు న్నారన్నారు. ఇదిలా ఉంటే గాయపడినవారిలో 100 మందికిపైగా ఉన్నట్లు తేలింది. హత్రాస్ లోని మానవ్ మంగళ్‌మిలన్ సద్భావనా సమాగమం కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనా కార్యక్రమం జరిగింది. అకస్మాత్తుగా జరిగిన తొక్కిసలాటలోనే ఈ ఘోరం జరిగిందని అధి కారులు చెపుతున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ ఒక్కసారిగా బయటకు వచ్చారని, డ్రెయిన్‌పై రోడ్డునిర్మాణం జరిగిందని, అందరూ అందులోపడి నలిగిపోయారని కలెక్టర్ ఆశిష్‌కుమార్‌మాట్లాడుతూ మొత్తంగా 107 మందివరకూచనిపోయినట్లు అధికారులు గుర్తిం చారన్నారు. సికందరరావు పోలీస్‌స్టేషన్‌పరిధి లోని ఫుల్రాయ్ గ్రామంలోజరిగిన సత్సంగ్‌లో ఈఘోరం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్‌డి జవినల్ మేజిస్ట్రేట్ అనుమతులిచ్చారని, అధికారులు కూడా భద్రతా ఏర్పాట్లుచేసారని, ఇతర ఏర్పాట్లు అన్నీ నిర్వాహకులే చేసుకున్నారని కుమార్ చెప్పారు. మృతుల కుటుంబాలకు రెండేసి లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి 50 వేల రూపాయలపరిహారం అందిస్తున్నట్లు కలె క్టర్‌తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధితులకు సత్వరమే చికిత్సలు అందించాలని కోరారు. ఘోరప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, యూపి సీఎం ఆదిత్యనాథ్ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. యుపిలోని ఇద్దరు మంత్రులు లక్ష్మీనారాయణ్‌చౌదరి, సందీప్‌సింగ్‌లను గ్రామానికి పంపించామన్నారు. ప్రధాన కార్యదర్శి, డిజిపిలను కూడా ఆప్రాంతానికి వెళ్లి పర్యవేక్షణచేయాలని ఆదేశించామని తెలిపారు. సంఘటనపై విచారణజరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేసామన్నారు. ఆగ్రా అదనపు డిజి ఆలిఘర్ కమిషనర్‌ల నేతృత్వంలోనికమిటీ సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపి నివేదిక ఇస్తుందన్నారు. లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీ కూడా ఈఘోర సంఘటనపై సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. అంతేకాకుండా ఇండియా కూటమిలోని పార్టీల కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.



మంగళవారం విశాఖ జైలు వద్ద మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత

# జైల్లోనే డి.అడిక్షన్ సెంటర్ పెట్టే యోచన

>> లతో సమీక్ష నిర్వహించి జైలుసిబ్బంది సంక్షేమం చూస్తామని హామీ ఇచ్చారు. అధేవిధంగా ఖైదీలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించి ఉక్కుపాదంమోపుతాం అన్నారు. త్వరలో ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుందని ఆమె వెల్లడించారు. అసలు దిశ చట్టం చేయలేదని, ఇక దిశ చట్టం ఎక్కడ ఉంటుందని, అందచేతనే దిశ పోలీస్‌స్టేషన్ పేరు మారుస్తున్నట్టు ప్రకటించారు. సిఎస్ఆర్ నిధులతో 76 టెస్టుఉ నిర్వహించే ఒక ల్యాబ్ ప్రారంభించామన్నారు. క్షమాభిక్షలకు కూడా ఐదేళ్ళ నుంచి నిలిపివే శారన్నారు. లోపల అనేక వస్తువులు తయారు చేస్తున్నారని, వాటిని అమ్మకాలు చేసేందుకు కూడా తాము ఆలోచన చేస్తామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకే మంత్రుల సబ్‌కమిటి కూడా ఏర్పాటు చేసామన్నారు. వాస్తవ పరిస్థితులు తెల్సుకునేందుకు జైల్లో పర్యటించామన్నారు. కనీసం బెయిల్ మంజూరు చేసుకోలేక అనేక మంది జైల్లో మగ్గుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరా లను అడిగి తెల్సుకున్నారు. జైలు సందర్శనలో భాగంగా శ్రామికవనంలో ఖైదీలు తయారు చేస్తున్న వివిధ వస్తువులను పరిశీలించారు. ప్రింటింగ్ ప్రెస్, బుక్ బైండింగ్, చేనేత మగ్గం, శానిటైజర్, ధర్రీ యూనిట్, స్టీల్ యూనిట్, పెయింటింగ్ కేంద్రాలను తనిఖీ చేసారు. అక్కడ తయారవుతున్న నోటు పుస్తకాలు, బైండింగ్ పుస్తకాలు, చేనేత వస్త్రాలు, కుర్చీలు, శానిటైజర్ కిట్లు, ఇతర వస్తువులను పరిశీలించారు. అక్కడ నైపుణ్యంతో పనిచేస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు. జైలు సందర్శనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి గంజాయికేసులోని రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు.

## వారం - వర్జ్యం

తేది : 03-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.7.11
రోహిణి తె.4.07
వర్జ్యం రా.8.17-9.51
దు.మ.11.53-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సోదరుల నుండి ధనలాభం.

**మిథునం:** రుణాలను కొంతవరకు తీరుస్తారు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** శ్రమాధికం. పనులలో జాప్యం పెరిగిన చివరికి పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు. వాహన, భూయోగాలు పొందుతారు.

**వృశ్చికం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:**సంతానం నాకు నూతన ఉద్యోగవకాశాలు పొందుతారు. విద్యా, వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**కుంభం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



తిరుపతి రుయాలో చికిత్సలో ఉన్న లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న సచివాలయ సిబ్బంది

# ఐసియులో అందిన ఎన్టీఆర్ భరోసా పింఛన్

## - కమిషనర్ చొరవను అభినందించిన పార్టీలు

**పుంగనూరు,జూలై 2 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మహిళ తీవ్రఅనారోగ్యానికి గురై తిరుపతి రూయా వైద్యశాలలో అత్యవసర చికిత్సలో ఉండగా, కమీషనర్ నర్సింహప్రసాద్ ఆదేశాల మేరకు ఆమె పింఛన్‌ను వైద్యశాలకు వెళ్ళి అందచేసి సెహబాష్ అనిపించారు, సచివాలయ ఉద్యోగులు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని నక్కబండకు చెందిన లబ్దిదారు రాణీ పద్మావతమ్మకు హఠాత్తుగా ఆరోగ్యం వికటించడంతో తిరుపతి రూయా వైద్యశాలలో అత్యవసర చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. జూలై ఒకటవ తేదీన పట్టణంలో 5560 మంది లబ్దిదారులకు గానూ 96శాతం పింఛన్లు అందచేసిన మున్సిపల్ కమీషనర్‌కు రూయాలో రాణీపద్మావతమ్మ చికిత్సలో ఉన్న విషయం తెలిసింది. దీంతో మంగళవారం తెల్లవారుజామునే సచివాలయ అడ్మిన్ ఆనంద,సాయకుడు రాజూనాయక్‌ను తిరుపతికి పంపారు. ఉదయానికల్లా తిరుపతి రూయలో చికిత్సలో ఉన్న ఆమెకు రూ.7వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అందచేశారు.

ఆర్థిక,ఆరోగ్య ఇబ్బందుల్లో ఉన్న రాణీపద్మావతమ్మ కుటుంబానికి ప్రభుత్వం అందించిన పింఛన్ సకాలంలో ఆదుకున్నట్లయింది. కమీషనర్ నరి ్సంహప్రసాద్, సిబ్బందిని దేశం నాయకులు సివి రెడ్డి,గిరి, శ్రీకాంత్,దినేష్,జనసేన నాయకులు రమణ, బిజెపి నాయకులు మదన్,విజయ్‌శంకర్,ప్రసాద్ తదితరులు అభినందించారు.

# స్కూల్ బస్సు ప్రమాద ఘటనలో చిన్నారులకు మెరుగైన వైద్యం: మంత్రి లోకేష్ ఆదేశం

**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** కావలి సమీపంలో మంగళవారం పాఠశాల బస్సును ఢీకొన్న ఘటన తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని రాష్ట్ర ఐటి, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రమాదంలో క్లీనర్ మృతి బాధాకరమని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. స్కూలు యాజమాన్యాలు తమ బస్సులన్నింటినీ కండిషన్‌లో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. బస్సుల ఫిట్నెస్ విషయలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**ప్రైవేటు పాఠశాల పైకప్పు కూలి విద్యార్థులకు గాయాలు:**

కడప జిల్లా అక్కాయపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పైకప్పు కూలి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటన బాధాకరమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.

నిబంధనలు పాటించకుండా స్కూలును నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటమైందని మంత్రి లోకేష్ తెలిపారు.

# విద్యుత్తు బిల్లులు డిస్కంల యాప్‌ల్లోకి వెళ్లి కట్టాల్సిందే!

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు బిల్లుల చెల్లింపుకు సంబంధించి ఇంధన శాఖ నూతన విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ఇకపై ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం తదితర యూపీఐ యాప్‌ల ద్వారా ఇప్పటి వరకు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్న వినియోగదారులకు ఆ సదుపాయం అందుబాటులో ఉండదు. జూలై నెల నుంచి వాటి ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే సేవలు నిలిచిపోయాయి. ఇప్పటికే క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు సేవలను ఆ యాప్‌లు నిలిపేశాయి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి సంబంధిత విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం) వినియోగదారులు మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బిల్లులు చెల్లించాలని సూచించాయి. ఆర్‌బీఐ మార్గదర్శకాలను అనుసరించి ఆయా చెల్లింపు సంస్థలు జులై ఒకటో తేదీ నుంచి బిల్లుల చెల్లింపు సేవలు నిలిపేశాయి. దీంతో విద్యుత్ వినియోగదారులు ప్రతినెలా బిల్లు చెల్లింపు కోసం ఆయా డిస్కం వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను వినియోగించక తప్పని పరిస్థితి ఏర్పడింది. డిస్కంల యాప్/వెబ్‌సైట్ లోకి వెళ్లిన తర్వాత ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, ఇతర యూపీఐ యాప్‌లను ఉపయోగించి బిల్లులు చెల్లించవచ్చు. అలాగే డెబిట్, క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, క్యాష్ కార్డ్స్ ద్వారా బిల్లులు చెల్లించే అవకాశం ఉంది. ఏపీసీపీడీసీఎల్: ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సెంట్రల్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిస్కం వెబ్‌సైట్ ద్వారా ఇక మీదట విద్యుత్ బిల్లులు చెల్లించాలి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలోని వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్టర్న్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిస్కం వెబ్‌సైట్ ద్వారా బిల్లులు చెల్లించాలి. ఉమ్మడి చిత్తూరు, అనంత పురం, కర్నూలు, వైఎస్సార్ నెల్లూరు జిల్లాల పరి ధిలో వినియోగదారు లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సౌత ర్న్ యాప్/ వెబ్‌సైట్ ద్వారా బిల్లు లు చెల్లిం చాలి.



ప్రధాని మోడీని కలిసిన జనసేన పార్టీ ఎంపీలు

# రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులకు సహకరించండి

## - ప్రధాని మోడీకి 'జనసేన' ఎంపిల వినతి

**అమరావతి,జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మోడీని జనసేన పార్టీ ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్ల మెంట్‌లోని ప్రధాని కార్యా లయంలో వీరు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిని ముందుండి నడిపించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, రాష్ట్ర విభజన అంశాలు, కేంద్ర నుంచి రావాల్సిన గ్రాంట్లు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో టూరిజం అభివృద్ధికి, జాతీయ విద్యాసంస్థను నెలకొల్పటానికి సహకరించాలని జనసేన పార్టీ ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

# డిప్యూటి సిఎం పవన్ కీలకాదేశాలతో విజయవాడలో అదృశ్యమైన యువతి కేసు ఛేదించిన పోలీసులు

## - జమ్మూలో యువతి ఆచూకి లభ్యం

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ కీలకాదేశాలతో విజయవాడలో అదృశ్యమైన యువతి కేసును పోలీసులు ఛేధించారు. భీమవరం పట్టణానికి చెందిన శివకుమారి అనే మహిళ తన కుమార్తె 9నెలల కితం కన్పించకుండా పోయినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఇటీవల విజయవాడ కలిసి ఫిర్యాదు చేసింది. విజయవాడకు చదువుకునేందుకు వచ్చిన తన కుమార్తెను కొందరు కిడ్నాప్ చేసారని, ఆమె ఆచూకీ తెలియకుండా చేసారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. దాంతో విజయవాడలో ఈ ఘటన చోటు చేసుకున్న పరిధిలో పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పవన్ కల్యాణ్ స్వయంగా ఫోన్ చేసి కేసును పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో కదిలిన ఆ స్టేషన్ పోలీసు యంత్రాంగం. కేసుపై సీరియస్‌గా దృష్టిపెట్టింది. స్వయంగా విజయవాడ నగర పోలీసు కమిషనర్ రామకృష్ణ ఈ కేసుకు సంబంధించి సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ క్రమంలో ఈ ఘటనపై పోలీసులు తీసిన ఆరాలో లభించిన క్లూస్ ఆధారంగా ఆమె ఎక్కడ ఉందో కనిపెట్టారు. ఆమెను విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడు జమ్ము తీసుకుని వెళ్ళి అక్కడ ఉంటున్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ మేసేజ్‌లను ట్రాక్ చేయడం ద్వారా పోలీసులు విషయాన్ని తెలుసుకోగలిగారు. పోలీసు కమీషనర్ మిస్సయిన యువతి ఆచూకీ తెలియడంతో ప్రత్యేక బృందాన్ని జమ్మూకు పంపారు. యువతి, ఆమెను అక్కడికి తీసుకుని వెళ్ళిన యువతితో సహా పోలీసులు జమ్మూ నుంచి విజయవాడకు రానున్నారు.

# మాజీ సిఎం జగన్ నివాసం వెనుక రోడ్డులో అడ్డంకుల తొలగింపు

**విజయవాడ,జూలై 2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ నివాసం ప్రాంగణం చుట్టూ పలు అడ్డంకులు ఉండేవి. వీటి వల్ల సామాన్య ప్రజలు అటుగా వెళ్లడానికి అవకాశం ఉండేది. అధికారుల ఆంక్షలతో ప్రజలు ఆ సమీపంలోని తమ ఇళ్ళకు వెళ్ళాలన్నా చుట్టు తిరిగే పరిస్థితి ఉండేది, నూతనంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం క్రమంగా ఈ దారిలో అడ్డంకులను తొలిగిస్తుంది. బ్బందులకు గురిచేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సుళువుగా మారే విధంగా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళ్తే కట్టడి చేసే టైర్ కిల్లర్లు, హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్ సాయంతో తీసివేశారు.

ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ఫ్రూట్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును సైతం ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 6వ తేదీన పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిస్ టీకాలు

**విజయవాడ.జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ జూన్‌సిస్ దినోత్సవం సందర్భంగా జులై 6న పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేస్తారు. రాష్ట్ర పశు సంవర్థక శాఖ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనను అనుసరించి అన్ని ప్రాంతీయ పశు వైద్య శాలలు, వెటర్నరీ పోలి క్లినిక్స్, సూపర్ స్పెషాల్టి హాస్పిటల్స్ వద్ద టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని 5 లక్షల యాంజీ రేబీస్ టీకాలు పశు సంవర్థక శాఖ సిద్ధం చేసింది. రాష్ట్రంలోని అన్ని పశు వైద్యశాలల వద్ద సమగ్ర సమాచారాన్ని అందిస్తారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ 1962ను సంప్రదించవచ్చునన్నారు.

## మీ సేవలు స్ఫూర్తి దాయకం


# పదవి విరమణచేసిన రైల్వే సిబ్బందికి బకాయిలు చెల్లిస్తున్న డీఆర్‌ఎం వినీత్ సింగ్



**గుంతకల్లు రైల్వే, జులై 02 ప్రభాతవార్త:** రైల్వే అభివృద్ధిలో కార్మికుల సేవలు స్ఫూర్తిదాయకమని డిఆర్ఎం వినీత్ సింగ్ పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జూన్ మ ఆసంలో పదవి విరమణ గావించిన సిబ్బందికి బకాయిల చెల్లింపు కార్యక్రమం స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో జరిగింది. ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన 60 మంది రైల్వే కార్మికులకు రూ.21కోట్ల 20 లక్షల 28వేల 506 రూపాయల బకాయిలను డిఆర్ఎం వినీత్ సింగ్ చెల్లించారు. ప్రతి ఉద్యోగి కూడా ఏదో ఒక రోజు పదవి విరమణ గావించవలసిందే అని చెబుతూ.. రైల్వే అభివృద్ధిలో ముఖ్యంగా కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ ఉన్న సమయంలో సైతం రైల్వే సిబ్బంది రేయింబవళ్లూ అహర్నిశలు కష్టపడి రైల్వే ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పకుండా కాపాడుకోవడం వృత్తి పట్ల తమ సిబ్బందికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం రైల్వే చెల్లిస్తున్న ఈ బకాయిల డబ్బును అధిక వడ్డీ, చీటీలు, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి నష్టపోకుండా ప్రభుత్వ జాతీయ బ్యాంకులలో జుమా చేసి అతి జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు, సీనియర్ డిఇఇ( టిఆర్ఎస్ఓ) సి.వీరయ్య, డిసిఎం పోమశేఖర నాయుడు, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధజకారులు, పదవీ విరమణ గా వించిన సిబ్బంది, వారివారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలంటీర్ల వంకతో ఎండలో వృద్ధులను తిప్పి, వారి ప్రాణాలు తీసిన జగన్

## 18 రోజుల్లోనే పెన్షన్లు అందించి మాట నిలబెట్టుకున్న ఎన్డీఏ ప్రభుత్వం: మాజీ మంత్రి కెఎస్ జవహర్



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇచ్చిన హామీని 18 రోజుల్లోనే అమలు చేసి, దేశ చరిత్రలో నిలిచిపోయేలా పింఛనప్ల పండుగకు 'కూటమి' ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని మాజీ మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డికి రూ. వెయ్యి పెంచటానికి ఐదేళ్లు పడితే, చంద్రబాబు అధికారం చేపట్టిన 18 రోజుల్లోనే పెంచిన రూ.వెయ్యితోపాటు ఇస్తానన్న బకాయిలతో ఇంటివద్దకే రూ.7వేలు తెచ్చిఇచ్చి పండుటాకులకు పండుగ తెచ్చారన్నారు. నాడు వలంటీర్ల వంతో జగన్‌రెడ్డి పింఛన్‌దారులకు పింఛన్ ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 60 మంది ప్రాణాలు తీశారని మండిపడ్డారు. ఆ శాపమే జగన్‌రరెడ్డిని వెంటాడిందని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ జనం, ఉద్యోగులు మోసపోయి అధికారం ఇచ్చారని, అధికారం ఇచ్చిన ప్రజలకు జగన్‌రెడ్డి వాత పెడితే వారు మళ్లీ చంద్రబాబు పాలనను కోరుకుని అఖండ మెజార్టీని అందించారని అన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్లు లేకుండా పింఛన్‌లు ఇవ్వలేనని చెప్పిన అసమర్థుడు అని అన్నారు. నేడు సచివాలయ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో ఒక్క రోజే99.5శాతం పింఛన్ల పంపిణీ చేశారన్నారు.


# బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

BAJAJ FINSERV

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-07-24) గూడూర్; P5N7SGL7060673, 7498738, 7500155, 7499009, 7499615, 7499752, 7499399, 7498111, 7499214, 7499957, 7566989, 7576432, 7576654. హిందూపూర్ - ధన లక్ష్మీ రోడ్; PEG4SGL7688038, 7682612, 7748984. మార్కాపూర్; PW03SGL7268576, 7438097. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7437354, 7438343, 7437179, 7495785, 7495597, 7578276, 7575532, 7600706, 7628273, 7655432, 7687986, 7700825, 7720214, 7719678, 7718341. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7434300, 7497147, 7518591, 7635828. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7203478, 7636759, 7658553, 7681313. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7628574, 7675121, 7720071, 7729690. (12-07-24) కర్నూల్ - గాంధీ నగర్; P482SGL7427172, 7427642, 7485025, 7510341, 7510704, 7537520, 7537168, 7548768, 7577669, 7576756, 7594717, 7595056, 7626665, 7627338, 7653789, 7701590. విజయవాడ - భవానీపురం; PMB1SGL7460965, 7498899, 7535381, 7582497, 7590915, 7590413, 7592015, 7615502, 7658926, 7659323, 7658722, 7666225. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7576780, 7702364, 7720768, 7721037, 7720532, 7719242, 7721337, 7744124. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7427069, 7510522, 7537033, 7563046, 7574769, 7606237, 7630902, 7631177, 7630294, 7675097. (13-07-24) కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7561139, 7722535. నెల్లూరు; P468SGL7459013, 7507138, 7562263, 7635667, 7673897, 7674303, 7674016, 7673761, 7673590. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 7511437, 7554775, 7576206, 7596144, 7588950, 7604490. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7511315, 7510315, 7565773, 7629327, 7643558, 7656436, 7707545, 7707312. శృంగవరపు - కోట; P25WSGL7633834. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7436748, 7486624, 7510881, 7510642, 7511121, 7533498, 7563854, 7577356, 7684826, 7704034, 7721699, 7730445, 7749225. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7466537, 7483073, 7484292, 7491485, 7505281, 7511240, 7549239, 7596391, 7607754, 7615426, 7633907, 7626787, 7645628, 7654126, 7654312, 7653792, 7669800, 7731355, 7729489, 7730084, 7735977, 7732794, 7743054. (16-07-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL7481029, 7509864, 7518864, 7552443, 7576448, 7577073, 7661254, 7729057, 7730929, 7744112. చీరాల - సంత బజార్; P6R9SGL7423940, 7482817, 7483078, 7493393, 7491969, 7493153, 7604660, 7670293, 7716865, 7716414, 7730635, 7730019, 7743904. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL7535169, 7547563. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7454824, 7482015, 7547604, 7701179, 7728243, 7749681, 7749444. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL7702568. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL7425465, 7468260, 7541824, 7607402, 7642586, 7662295, 7745271, 7743548, 7745492. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7498147, 7510112, 7600998, 7634118, 7736194. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL7553228, 7564922, 7564642, 7565334, 7564448, 7565026, 7565184, 7564802, 7565486, 7574812, 7592554, 7601924, 7672011, 7720382, 7714523, 7714740, 7749316, 7742944. విఝియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL7287983, 7437215, 7459174, 7457343, 7481442, 7479150, 7495813, 7496529, 7494619, 7494752, 7494936, 7494334, 7495663, 7495348, 7542742, 7549207, 7565608, 7592304, 7592811, 7604586, 7602975, 7630600, 7638329, 7647209, 7645660, 7647494, 7673485, 7667466, 7700334, 7700214, 7703955, 7716893, 7736457, 7735951, 7736361, 7741932, 7745684, 7745381. (17-07-24) ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; P566SGL7425189, 7425106, 7425291, 7500075, 7542769, 7554186, 7641867. గుడివాడ; P563SGL6282590, 7484312, 7496317, 7496193, 7535936, 7577552, 7746129. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7287492, 7384429, 7411331, 7452989, 7454158, 7457460, 7456324, 7472409, 7472775, 7478582, 7484642, 7494828, 7595431, 7608196, 7718558, 7717678, 7718404, 7717260, 7717914, 7743711. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7423148, 7442396, 7442044, 7442231, 7470243, 7484736, 7497585, 7496854, 7506907, 7534569, 7554806, 7565663, 7577805, 7577600, 7576880, 7577368, 7662507, 7668854, 7734982. పీలేరు - కడప రోడ్; P6U9SGL7456035, 7554383, 7564754, 7697890, 7716635, 7742520. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL7521004, 7554761, 7674628, 7698349. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7060568, 7228040, 7251712, 7321063, 7424380, 7673930, 7670107, 7673770, 7670856, 7670504, 7673608, 7673296, 7687971. తుని - సినిమా రోడ్; P6I3SGL7499417, 7552883, 7630925, 7635952, 7635298, 7643706, 7702327, 7716556, 7721490, 7749154. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7442110, 7435201, 7682265, 7682439, 7681421, 7682551. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409SGL7481686, 7481550, 7481802, 7564855, 7696841, 7735097. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7483057, 7495550, 7496108, 7495961, 7495775, 7577460. (18-07-24) కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7101162, 7333212, 7425996, 7494420, 7494559, 7494062, 7494265, 7508047, 7509108, 7554591, 7561112, 7561700, 7576268, 7730304, 7748496, 7743579, 7743762. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7459302, 7459023, 7493504, 7493275, 7492955, 7492775, 7605549, 7606339, 7605972, 7605263, 7636097, 7635587, 7636613, 7637034, 7635805, 7631040, 7636368, 7636841, 7636230, 7642629, 7642492, 7642776, 7699047, 7715108, 7743736. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7458820, 7459252, 7552924, 7547360, 7552706, 7604531, 7604823, 7628268, 7627700, 7628114, 7628381, 7628515, 7627909. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7427028, 7468553, 7563365, 7606332, 7640351, 7689667, 7682957, 7718637. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL7436801, 7470231, 7594264, 7627854, 7653452, 7733961, 7736909, 7746081. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7442738, 7473820, 7473504, 7509693, 7510045, 7504983, 7535298, 7589251, 7661047, 7701031, 7718398. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7428037, 7494425, 7568045, 7576770, 7577185, 7576906, 7590095, 7590272, 7589648, 7591753, 7591551, 7590789, 7590485, 7720011, 7746910. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7671632, 7687265, 7686137, 7686843, 7687045, 7735609. వైజాగ్ - మధురవాడ; PI93SGL7480840, 7491556, 7523941, 7540417, 7642486, 7660235, 7670566, 7680122, 7704666, 7731530. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7442980, 7478342, 7520022, 7519717, 7519848, 7540541, 7561524, 7593268, 7593521, 7630256, 7629982, 7642010, 7653779, 7719278, 7727992, 7727915, 7729958, 7732724, 7749273. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7541762, 7540785, 7746818, 7746297, 7743375. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7440619, 7500327, 7493183, 7521744, 7588460, 7600579, 7697705, 7712562, 7712714. (19-07-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7458686, 7498197, 7542164, 7550169, 7730170. భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL7471983, 7591284, 7670138, 7684015, 7719218, 7742901. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7440559, 7721130. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7424146, 7440571, 7479874, 7479705, 7494506, 7537270, 7535577, 7535795, 7580383, 7634794, 7641303, 7641838, 7683918, 7684557, 7683688, 7715334, 7749769. రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7046177, 7456175, 7574509, 7688009, 7698444, 7736199. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL7455854, 7494817, 7493717, 7495997, 7496322, 7509024, 7510476, 7520358, 7535029, 7542464, 7576143, 7609375, 7685304, 7684911, 7699050, 7741736, 7746325. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7143851, 7498297, 7507502, 7554969, 7564207, 7565798, 7589980, 7595254, 7607650, 7627662, 7631367, 7660772, 7746587. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7661317, 7722800. వైజాగ్; P408SGL7428117, 7423346, 7439662, 7438424, 7453111, 7461061, 7464798, 7468376, 7479778, 7523032, 7534430, 7535124, 7536020, 7534103, 7534981, 7534262, 7534573, 7534743, 7552738, 7552958, 7552370, 7564954, 7565958, 7565766, 7565641, 7560472, 7565437, 7567555, 7565226, 7594995, 7605262, 7604232, 7606782, 7604775, 7606031, 7632274, 7661255, 7656988, 7661461, 7657217, 7660506, 7661033, 7669101, 7673566, 7667622, 7684996, 7706527, 7704455, 7699461, 7718047, 7732566, 7733036, 7750815, 7750544, 7750931, 7750712. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7156803, 7435859, 7436331, 7436001, 7436141, 7464497, 7485833, 7510469, 7520099, 7519466, 7534836, 7536288, 7535963, 7536478, 7535662, 7536852, 7536615, 7563313, 7566991, 7560194, 7634307, 7644825, 7649308, 7671680, 7671974, 7734326, 7743500. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7483545, 7483882, 7505806, 7523274, 7523131, 7522945, 7518806, 7536033, 7554042, 7549569, 7662002, 7656384, 7667580, 7667732, 7670962, 7682465, 7685155, 7701274, 7697848, 7722043, 7721750, 7727880, 7749156, 7743681, 7750236, 7749694, 7749310. (20-07-24) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8SGL6752944, 7095179, 7117197, 7132074, 7147283, 7459415, 7459670, 7465663, 7485109, 7495478, 7551462, 7581610, 7581981, 7595094, 7600856, 7601007, 7606016, 7615744, 7714796, 7744719, 7744878. తణుకు; P6I4SGL7437631, 7456569, 7459054, 7469813, 7485057, 7497740, 7498769, 7509653, 7698654, 7730996, 7734928, 7727829, 7735279. తిరుపతి; P442GOL5790638, 7454495, 7454174, 7454699, 7454341, 7455081, 7497552, 7538571, 7579812, 7581131, 7581816, 7580373, 7582017, 7580672, 7581473, 7589481, 7643316, 7653249, 7734768. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7425225, 7470153, 7496012, 7496621, 7496182, 7496362, 7551256, 7562012, 7654653, 7653289, 7657430, 7657542, 7672000, 7668170, 7671818, 7668307, 7680433, 7706664, 7705867, 7723257. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL7435938, 7520066, 7520215, 7519597, 7519806, 7551600, 7606763, 7603177, 7602865, 7630078, 7683089, 7681301, 7717060, 7742907. వైజాగ్ - పెందుర్తి; PI92GOL7434358, 7435127, 7493225, 7491494, 7505524, 7519583, 7604235, 7636083, 7646954, 7646492, 7649354, 7645709, 7649490, 7654834, 7705439, 7700106, 7700685, 7706212, 7719243, 7714521, 7729384.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# కొత్త చట్టాలతో 'న్యాయం' జరిగేనా?

భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మనదేశంలో బ్రిటిష్ పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి(ఐపిసి), నేరశిక్షాస్మృతి (సిఆర్‌పిసి), భారత సాక్ష్యాధార చట్టాలు కనుమరుగు కాబోతున్నాయి. వాటి స్థానంలో గత యేడాది పార్లమెంటులో ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత(బిఎన్‌ఎస్), భారత్ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్), భారతీయ సాక్షా అధినియమం బిఎస్‌ఎ), చట్టాలు ఆదివారం అర్ధరాత్రినుంచి అమలులోకివచ్చాయి. అయితే ఈ చట్టాలవల్ల జరిగే ప్రయోజనాలు, నష్టాల గూర్చి సమగ్రచర్చ జరగకపోవడం పట్లవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారపక్షం ఈ చట్టాలను పూర్తిగా సమర్థిస్తుండగా కొందరు మేధావులతోపాటు విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. భారత నేర న్యాయవ్యవస్థ నేరాల దర్యాప్తు విచారణ ప్రక్రియలో ఈ కొత్తచట్టాలు వేగం తీసుకువచ్చి, ఆధునిక న్యాయవ్యవస్థను అందించబోతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. బ్రిటిష్ పాలననాటి చట్టాలు శిక్షలకు ప్రాధాన్యతఇస్తే తాము తెచ్చిన చట్టాలు న్యాయానికి పెద్దపీట వేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ కొత్తచట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన నలభైఐదు రోజుల్లోగా తీర్పు వెలువడాలి. అంతేకాదు తొలివిచారణ జరిగిన అరవై రోజుల లోపల చార్జిషీట్‌దాఖలు చేయాల్సి ఉంటుంది. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. అయితే రాజద్రోహం అనే పదాన్ని తొలగించి దేశ సౌభ్రాతృత్వం, సమగ్రతకు భంగం కలిగించేచర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం పటిష్టమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ చట్టంప్రకారం చిన్నారులపై అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష, లేదా యావజ్జీవ కారాగారశిక్ష పడుతుంది. బాధిత మహిళలను పిల్లలను ఆస్పత్రుల్లో చేర్చగానేవారికి మొదట ఉచితంగా వైద్యం అందించాల్సి ఉంటుంది. అలాగే మూకదాడిని హత్యతో సమానంగా పరిగణించి విచారిస్తారు. శిక్ష అమలులో భాగంగా నిందితులతో సామాజిక సేవలు చేయించడం అనే కొత్తనిబంధనను ప్రవేశపెట్టారు. ప్రస్తుతమున్న సిఆర్‌పిసి ప్రకారం తొలుత ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాతనే విచారణప్రారంభించాలి. వివాహ సంబంధిత వివాదాలు, వ్యాపార గొడవలు వంటి కొన్నింటిలో తొలుత విచారణ జరిపి ఆ తర్వాత అవసరమైతే ఎఫ్ఐఆర్ దాఖలు చేస్తారు. కానీ కొత్త చట్టం ప్రకారం పోలీసులు ఏ కేసుల్లోనైనా తొలుత ప్రాథమిక విచారణ జరిపి అవరమైతేనే ఎఫ్ఐఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా పోలీసుస్టేషన్ పరిధిలో సంబంధం లేకుండా సంఘటనఎక్కడ జరిగినా ఏ పోలీసు స్టేషన్‌లోనైనా ఎఫ్ఐఆర్‌దాఖలు చేసే వెసులుబాటు కల్పించారు. దీనిని జీరో ఎఫ్ఐఆర్‌గా వ్యవహరిస్తారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఏదైనా సంఘటనపై ఫోన్ తదితర సమాచారం ద్వారా ఫిర్యాదుచేయవచ్చు. అరెస్టు చేసిన వ్యక్తుల వివరాలను పోలీసు స్టేషన్‌లో అందరికీ కన్పించేలా ప్రదర్శించాలి. దాంతో ఆ వ్యక్తికి సంబంధించిన బంధుమిత్రులు న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం నిందితుల ఆస్తులను జప్తుచేసే అధికారం ఇడికి ఉన్నట్లే ఆస్తులను జప్తు చేసే అధికారం ఈ కొత్త చట్టప్రకారం దర్యాప్తు అధికారులకు ఉంటుంది. ఈ చట్టంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని లోక్ సభలో ప్రవేశపెట్టినప్పుడే విపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. దేశంలో కొందరు ముఖ్యమంత్రులు కూడా ఈ చట్టంపట్ల సానుకూలత వ్యక్తంచేయడం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారతదేశంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కొరకు ఆందోళనలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు చేపట్టడం సహజం. ఈ చట్టంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురుకావచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా బిఎన్‌ఎస్ చట్టంలోని 226 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొంటానని బెదిరించడం ద్వారా అవతలి వ్యక్తితో పని చేయించుకోవాలని ప్రయత్నిస్తే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకొనే అవకాశాలున్నాయి. నేర స్వభావం కల్గిన వ్యక్తుల విషయంలో పర్వాలేదు కానీ విద్యార్థులు, కార్మికులు, ఎందరో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకుఆత్మార్పణకు ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారిపై ఈచట్టం ప్రకారం కేసులు నమోదయ్యే అవకాశాలున్నట్లు సామాజిక ఉద్యమకారులు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా ఈ నూతన చట్టాలపై విభిన్న అభిప్రాయలు వ్యక్తమౌతున్నాయి. మరింత లోతుగా అధ్యయనంచేసి ప్రజలకు అవగాహనకల్పించి అమలుకు శ్రీకారం చుట్టి ఉంటే బాగుండేదేమో. ఇక ఈ చట్టాలను అమలుచేసే విషయంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అవి దుర్వినియోగంకాకుండా చూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది. అదే సమయంలో నేరస్తులు చట్టాల నుండి తప్పించుకోకుండా చూడాలి. అందుకు ఈచట్టాలను అమలుచేసే అధికార యంత్రాంగానిదే కీలక బాధ్యత. గతంలో ఎన్నోచట్టాలు చేశారు. అమలులో త్రికరణశుద్ధి లోపం కారణంగా నేరస్తుల్లో భయభక్తులు లేకుండా పోయాయి. అందుకు నిర్భయ చట్టాన్ని ఉదహరించవచ్చు. ఆ చట్టంతో మహిళలపై జరుగనున్న నేరాలుపూర్తిగా కనుమరుగవుతాయని ఎవరూ ఆశించలేదు కానీ తగ్గుముఖం పడతాయని అందరూ ఊహించారు. కానీ ఆ తరువాత బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో కూడా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది.



సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.

జాన్సన్



సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

సర్‌జె రొనాల్డ్స్

## ప్రజావాక్కు



### కొత్త ప్రభుత్వం ముందు సవాళ్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాత సీసాలో కొలువైన కొత్త బ్రాండెడ్ సారాయిలా తనని తానే గొప్పగా ప్రమోట్ చేసుకోగలిగిన పరిచయం అక్కరలేని పార్టీ, ఆ పార్టీ సీనియర్‌నేత ఆధ్వర్యంలో బోలెడన్ని సవాళ్లను ముందుపెట్టుకుని కొత్తప్రభుత్వం కొలువుదీరింది. గెలిచినోళ్లకు మాండ్యేటు, ఓడినోళ్లకు మ్యానిపులేటు. ఈ సందేహాలన్నీ పక్కన పెడితే తిరుగులేని పూర్తిస్థాయి మెజారిటీ సాధించుకున్న కూటమికి గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు బోలెడన్ని సానుకూలాంశాలు ఏర్పడ్డాయి. ముందుగా చెప్పుకోవాల్సింది. ఒకప్పుడు దేశ, రాష్ట్ర ఆర్థికపరిస్థితులను కృంగదీసిన కరోనాలాంటి వైరస్ ప్రభుత్వంలేదు. శాసనసభలో పూర్తిమెజారిటీతో నిర్ణయాధికారానికి అవకాశముంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఎవరూ తక్కువ కాదు

రెండు పర్యాయాలు ఘోర పరాజయం పాలై లోక్‌సభలో కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పుంజుకుని లోక్‌సభ స్థానాలను గణనీయంగా పెంచుకోగలిగింది. అలాగేపది సంవత్సరాలపాటు ప్రతిపక్షంలో ఉండి తెలంగాణలోను అధికారంలోకి రాగలిగింది. ఎపిలో ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీగా ఉన్న తెలుగుదేశం 2024 శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికార పీఠాన్ని అధిష్టించగలిగింది. రాష్ట్రంలోనూ దేశంలోనూ ఇలా ఎన్నోసార్లు జరిగింది. ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు అధికార పక్ష పార్టీలుగా మారిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయాల్లో జరుగుతున్న ఈ పరిణామాలను గమనిస్తూకూడా తెలంగాణకు చెందినబిజెపి నాయకులు మూర్ఖంగా మాట్లాడుతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సంపదను వెలికి తీయాలి

మనదేశంలో రాజులకాలంలో, బ్రిటిష్ వారికాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికం పోతుంది. అలాగే భూగర్భంలో ఉంటే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వమే చేపట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### కొత్త చట్టాలపై అవగాహన ఏది?

కొత్త న్యాయ, నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయసాక్షా అధినియమ్ అమలు ప్రారంభమైంది. స్వదేశీ న్యాయవ్యవస్థ ఉండాలనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు స్వస్తిపలికి కేంద్రం వీటిని అమల్లోకి తెచ్చింది. ఇదివరకే ఉన్న జీరో ఎఫ్ఐఆర్ మరింత పక్కాగా కొనసాగించడంతోపాటు పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడం పౌరులకు ఎంతో ఉపయోగకరం. ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్లుజారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థ పరిధిలోకి రావడంపై సానుకూల స్పందన ఉంది. కొత్త చట్టాలలో సెక్షన్ల కుదింపు వల్ల గందరగోళ పరిస్థితికి తెరదించారు. త్వరితగతిన కేసులు పరిష్కారానికి నూతన చట్టాలు దోహదపడనున్నాయి. కొత్త చట్టాలపై పోలీసులకే కాక సాధారణ ప్రజలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల సమయం ఉన్నా అధికార పీఠంఎక్కిన రెండు రోజులకే ఒక గ్యారంటీని అమలు చేసింది. కాంగ్రెస్ ఆ తరువాత ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగిలిన గ్యారంటీలను అమలు చేసే ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంది ప్రభుత్వం. అయితే ఈ గ్యారంటీలను బిజెపి మొదటి నుంచి అవహేళన చేస్తూ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని అసలవి గ్యారంటీల కావని గారడీలు అంటు విమర్శిస్తూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో కూడా కాంగ్రెస్ గ్యారంటీలపై విష ప్రచారం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో తాను పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

-మిథునం, హైదరాబాద్

### కఠిన చర్యలు తీసుకోవాలి

పొగాకును సమాజం నుంచి దూరం చేయగలిగితే 40 శాతం క్యాన్సర్ కేసులను నివారించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి రైతులు పొగాకుసాగు మానుకొని, ఆహార ఉత్పత్తులవైపు దృష్టి మళ్లించాలి. పాలకులు కూడా పొగాకుని సమాజం నుంచి దూరం చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్లాస్టిక్ సంచుల నిషేధం అమలయ్యేదెన్నడు?

**ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వ హించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మందించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అను సరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.**



డి.జె.మోహనరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి పది లక్షలకుపైగా ప్లాస్టిక్ సంచులు వినియోగించబడుతున్నాయి. ఇదే వినియోగ విధానాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులు కొనసాగితే 2050 నాటికి పర్యావరణంలో దాదాపు పన్నెండువందల కోట్ల టన్నులకుపైగా ప్లాస్టిక్ చెత్త ఉంటుంది అని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెపుతున్నాయి. 2021 నుండి ప్లాస్టిక్ వ్యర్థాలు 7.11 శాతం పెరిగాయి. 2024లో 220 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏర్పడతాయని ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే 2024 నివేదిక తెలిపింది. ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే అనేది పర్యావరణ కాలుష్యానికి దారితీసే ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని మించి ఉత్పత్తి చేయబడిన ప్లాస్టిక్ వ్యర్థాల మొత్తాన్ని సూచించింది. చైనా, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్, జపాన్ దేశాలు 51 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి చేస్తాయని ఈ నివేదిక తెలిపింది. భారతదేశం 3,91,879 టన్నుల మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తుందని ప్రపంచంలో చైనా (787,069 టన్నులు) తర్వాత జలవనరుల కాలుష్యంలో రెండవ అగ్రగామిగా నిలుస్తుందని స్విస్ ఎర్త్ యాక్షన్ విశ్లేషణలో తేలింది. 2008లో కేవలం ప్లాస్టిక్ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ నిషేధం ద్వారా ప్లాస్టిక్ రహిత దేశంగా ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా రువాండా నిలిచింది. 1930 ప్రారంభంలో ఇంగ్లాండ్‌లోని నార్త్‌విచ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో అనుకోకుండా పాలిథిన్‌ను సృష్టించినప్పుడు సాధారణంగా ఉపయోగించే ప్లాస్టిక్ ఆవిర్భవించింది. మొదటిసారిగా దీనిని రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైన్యం వారి చేతి తొడుగుల కోసం రహస్యంగా ఉపయోగించారు. 1965 నాటికి పాలిథిన్ షాపింగ్ సంచులపై స్వీడిష్ కంపెనీ సెల్లోప్లాస్ట్ పేటెంట్ పొందింది. ఇంజినీర్ స్టెన్ గుస్టాఫ్ తులిన్ రూపొందించిన ప్లాస్టిక్ బ్యాక్ యూరోప్‌లో వస్త్రం, ప్లాస్టిక్‌ను భర్తీ చేసింది. ఐరోపాలో 80 శాతం బ్యాగ్ మార్కెట్‌ను నియంత్రించిన తర్వాత ప్లాస్టిక్ సంచులు విదేశాలకు ఎగుమతి చేయబడ్డాయి. 1979 సంవత్సరం వచ్చే సరికి యునైటెడ్ స్టేట్స్‌లో విరివిగా ఉపయోగించబడ్డాయి. ప్లాస్టిక్ కంపెనీలు సంచులను కాగితం, పునర్వినియోగ సంచుల కంటే అధికంగా విక్రయించడం ప్రారంభించాయి. 1997లో సముద్ర పరిశోధకుడు చార్లెస్ మూర్ 1.6 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తేలియాడే ప్లాస్టిక్ చెత్త గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ కనుగొన్నారు. 2019 నాటికి ప్లాస్టిక్ భూగోళం అంతటా వ్యాపించింది. మరియానా ట్రెంచ్‌లో సముద్రపు ఉపరితలం నుంచి 35,849 అడుగుల దిగువన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కణాలు కనిపించాయి. ఒక్కసారి మాత్రమే ఉపయోగించిన తర్వాత పారవేసే ప్లాస్టిక్ వస్తువులను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంటారు. ఇవి 50 మైక్రాన్ల కంటే తక్కువమందం కలిగి ఉంటాయి. వాటిని డిస్పోజబుల్ ప్లాస్టిక్స్ అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని ప్యాకేజింగ్‌లో ఉపయోగి



స్తారు. వీటిలో కిరాణా సంచులు, ఆహార ప్యాకేజింగ్, సీసాలు, స్ట్రాస్, కంటైనర్లు, కప్పులు, కత్తిపీట లాంటివి ఉన్నాయి. చాలా ప్లాస్టిక్‌లు నేలలో కలవవు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోయి క్షీణించడానికి సుమారు 700 నుండి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. నెమ్మది నెమ్మదిగా మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతాయి. యేటా మిగిలిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాల్లో కేవలం తొమ్మిది శాతం మాత్రమే రీసైకిల్ చేస్తుండగా మరో 12 శాతం వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. మిగిలిన 78శాతం వ్యర్థాలు భూమ్మీద, సముద్రంలోనూ యేటేటా మేటలుగా పేరుకుపోతున్నాయి. సముద్ర పర్యావరణంతోసహా భూసంబంధమైన, జల జీవావరణ వ్యవస్థలపై చెత్తతో నిండిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ప్లాస్టిక్‌వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడ్డాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులవల్ల వచ్చే కాలుష్యాన్ని పరిష్కరించడం అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన పర్యావరణ సవాలుగా మారింది. 2002లో వినాశకరమైన వరదల సమయంలో డ్రైనేజీలకు ప్లాస్టిక్ సంచులు అడ్డుకుంటున్నాయని సన్నని ప్లాస్టిక్ సంచులపై నిషేధాన్ని అమలు చేసిన మొట్టమొదటి దేశంగా బంగ్లాదేశ్ ప్రపంచంలో నిలిచింది. అప్పటి నుండి చైనా, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, మొరాకో, కెన్యా, రువాండా, మారిటానియా, శ్రీలంక, పాపువా, న్యూగినియా, వనాటు, అల్బేనియా, జార్జియా దేశాలు క్రమక్రమంగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాయి. 1979లో హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం ప్లాస్టిక్ షాపింగ్ బ్యాగ్‌లను నిషేధించిన మొదటి రాష్ట్రంగా ఆవిర్భవించింది. అప్పటి నుండి కొన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించడానికి భారతదేశంలో ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 2017లో దేశ రాజధాని నగరం ఢిల్లీలో బ్యాగ్‌లు, కత్తులు, కప్పులు, ప్లేట్‌లతో కూడిన నిషేధాన్ని ఆమోదించింది. మనదేశంలో 1 జులై 2022 నుండి దేశవ్యాప్తంగా తక్కువ వినియోగం, అధిక చెత్తను పోసే అవకాశం ఉన్న గుర్తించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియోగాన్ని నిషేధించింది. నిషేధిత వస్తువుల జాబితాలో ప్లాస్టిక్ కర్రలతో కూడిన ఇయర్‌బడ్స్, బెలూన్‌లకు ప్లాస్టిక్ కర్రలు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండీ స్టిక్స్, ఐస్‌క్రీమ్‌స్టిక్స్, అలంకరణ కోసం పాలిస్టైరిన్ (థర్మోకోల్) ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రా, ట్రేలు, స్వీట్ బాక్సుల చుట్టూచుట్టడం లేదా ప్యాకింగ్ ఫిల్ములు, ఆహ్వాన కార్డులు, సిగరెట్ ప్యాకెట్లు, వంద మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ లేదా పివిసి బ్యానర్లు, స్టిరర్లు ఉన్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల నుండి వెలువడే విష రసాయనాలు మానవులు, జంతువులలో అనేక ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వహించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మందించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అనుసరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. •

# చేనేత రంగానికి చేయూతను అందివ్వాలి

మోటె చిరంజీవి


మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన చేనేత రంగం రోజురోజుకు కష్టాల పాలవుతుంది. ఆర్డర్లు లేక నేతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో వ్యవసాయరంగం తర్వాత రెండవ స్థానాన్ని ఆక్రమించినటువంటి చేనేత రంగంలో కనీస వేతనాలు లేక నేతన్నలు ఇబ్బంది పడుతూ, కార్మికుల కష్టాలను కూడా తీర్చలేకపోతుంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన నేతన్నలు అర్థాకలితో అలమటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత వస్త్ర శాఖ పూర్తిగా ఆగిపోయింది. నేతన్నల నుంచివస్త్రాలను సేకరించి ప్రభుత్వం సంస్థలకు అందచేసేందుకు ఏర్పాటు చేసినటువంటి పథకాలన్నీ కూడానిలిచిపోయాయి. ఒక్కస్కూల్‌పిల్లల యూనిఫార్మ్ తప్ప ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆర్డర్లన్నీ ఆగిపోయాయి. దీంతో చేతినిండా పనిలేక వస్త్ర శాఖలోని ఉద్యోగులకు, నేతన్నలకు పని లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో అవసరమైనటువంటి వస్త్రాలను నేతన్నల ద్వారానే తయారు చేసేవారు. ఈ విధంగా ప్రతి యేటా రూ.600 కోట్లవరకు విలువైన బట్టల తయారీకి నేతన్నలకు ప్రభుత్వం ఆర్డర్లను ఇచ్చేది. ఫలితంగా రాష్ట్రంలోని సుమారు 35వేల పైచీలుకు నేతన్నలకు ప్రతినెల రూ. 15వేల నుండి రూ. 20వేలవరకు ఆదాయంలభించేది. గత ప్రభుత్వంలో నేతన్నలకు ఇబ్బంది లేకుండా వారి జీవనం సాగిందని చెప్పొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినప్పటికీ కేవలం స్కూల్ యూనిఫార్మ్ మినహా ఇతర ఆర్డర్లు వారికిఇవ్వలేదు. పాఠశాలలు కూడా తెరుచుకున్నాయి. పనులు లేక నేతన్నలంతా ఖాళీగా ఉన్నారు. తమ జీవనం సాగించడానికి కూలి పనులకు వెళ్లే దుస్థితి దాపురించింది. కాలానికి అనుకూలంగా మన చేనేత కళా కారులు తమ కళను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, అంతర్జాతీయంగా ఖ్యాతినిగడించింది. వివిధ రకాల డిజైన్లను తయారు చేయడంలో నేతన్నలు నైపుణ్యం సాధించారు. పోచంపల్లి వస్త్రాలు అమెరికా, స్విడ్జర్లాండ్, సింగాపూర్, లండన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవేకాకుండా కాటన్ బెడ్‌షీట్స్, డ్రెస్ మెటీ రియల్స్‌కు కూడా అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. రాష్ట్రంలో యూన్సిలరీ వర్కర్లు సహా చేనేత కార్మికులు 40,533 మంది ఉండగా, పవర్‌లూమ్‌పై ఆధారపడి జీవిస్తున్నటువంటి కార్మికులు 35,762 మంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నటువంటి చేనేత సహకార సంఘాలు 336 కాగా రాష్ట్రంలో చేనేత సహకార గ్రూపులు 615, ఇందులో పవర్ లూమ్ సహకార సంఘాలు, 157, గార్మెంట్ సొసైటీలు 122గా ఉన్నాయి. అలాంటి నేతన్నల బతుకు ఆధునిక యంత్రాలతో పోటీపడలేక ఛిద్రమైంది. కళపై ఉన్నటు వంటి మక్కువతో మగ్గం మీద నేసినటువంటి వాటికి గిట్టుబాటు ధర లేక దళారుల దోపిడీకి గురై, మరమగ్గానికి దూరం కావలసినటువంటి పరిస్థితి దాపురించింది. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి కొన్ని సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయాయి. తెలంగాణ వీవర్స్ ఫండ్ సేవింగ్ అండ్ సెక్యూరిటీ స్కీం కింద నేతన్నలు పొదుపు చేసుకున్న సొమ్ముకు మరో రెండింతలు ప్రభుత్వం కలిపి వారిబ్యాంకు ఖాతాల్లో జమ చేసేది. బట్టల తయారీకి సంబంధించి యార్న్, డైస్, కెమికల్స్, తదితర ముడిసరుకుపై ప్రభుత్వం 40శాతం సబ్సిడీ ఇచ్చేది. రైతు బీమా తరహాలో నేతన్న బీమా స్కీం కింద గత ప్రభుత్వం ఏదైనా కారణం చేత నేతన్నలు చనిపోతే రూ. ఐదు లక్షల బీమాను కుటుంబ సభ్యులకు అందచేసేది. అంతేకాకుండా పావలా వడ్డీ, మార్కెటింగ్ సపోర్ట్, క్యాష్ క్రెడిట్ సపోర్ట్ స్కీం తదితర పథకాలు అన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వంలో నిలిచిపోయాయి. వీటిని తక్షణమే అమలు పరచాలి. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉపాధి లేమితో రాష్ట్రవ్యాప్తంగా కొంత మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇప్పటి ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉండాలి. వారికి కావలసిన వనరులను సబ్సిడీ కింద సమకూర్చాలి. గతంలో ఉన్న పథకాలన్నీ ఇప్పుడు కూడా వర్తింప చేయాలి. •

# పాఠ్యపుస్తక ప్రణాళికలో సమాజ అవసరాలు



గిరిజ పైడిమర్రి

నేడు ప్రధానంగా చర్చ జరుగుతున్న అంశాలలో విద్యావిధానం ముఖ్యమైంది. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు ఈ విషయమై మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులలో వారి వారి స్థాయిని బట్టి చర్చ కొనసాగుతున్నది. ఏ పని అయినా విజయవంతంగా చేయడానికి ప్రణాళిక చాలా అవసరం. విద్య కేవలం సర్టిఫికేట్స్ కొరకుకాకుండా సమాజాన్ని అర్థం చేసుకొని, సమాజ ప్రగతికి, వ్యక్తి అభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యావిధానం ఉండాలి. అంటే ఆయా సమాజాల అవసరాలు, సమస్యలు దృష్టిలో పెట్టుకొని వాటిని సాధించడానికి వీలుగా పాఠ్యపుస్తకాల ప్రణాళిక ఉండాలి. సమాజ అవసరాలు మారితే పాఠ్యపుస్తకాల ప్రణాళికలో కూడా మార్పులు రావాలి. విద్యాప్రణాళిక రచనలలో సమానత్వం, గుణాత్మకత, నిబద్ధత ఉండాలని కొఠారి కమిషన్ నొక్కి చెప్పింది. 1986నాటి జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి ప్రణాళికలో కొన్ని మౌలిక అంశాలు చేర్చాలి. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగ బాధ్యతలు, ఏకత్వభావన, జాతీయ సార్వజనీన వారసత్వం- సంస్కృతి, సమసమాజం, ప్రజాస్వామ్యం, లౌకిక చట్టాలు, స్త్రీపురుష సమానత్వం, స్త్రీలను గౌరవించడం, వాతావరణ పరిరక్షణ, పర్యావరణ భావన, సామాజిక రుగ్మతలు, అవరోధాలు, మూఢాచారాల నిర్మూలన చిన్నకుటుంబ భావన, శాస్త్రీయ దృక్పథం ఉండాలి. రాష్ట్ర విద్యాపరిశోధనా సంస్థ ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా ప్రచారం చేస్తూ అమలు చేస్తుంది. రాష్ట్రస్థాయిలో వివిధ బోధనాంశాలకు పాఠ్య ప్రణాళికా నిర్మాణ సంఘాలను రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. ఈ సంఘాలలో ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయివరకు ఆయా విషయాలను బోధించే ఉపాధ్యాయులు, విషయనిపుణులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మొదలైన వారు సభ్యులుగా ఉంటారు. విస్తృత చర్చల తర్వాత పాఠ్యపుస్తకాలు రూపుదిద్దుకుంటాయి. అవి నాలుగైదేళ్లు అమలులో ఉండి, తిరిగి ఆనాటి అవసరాల మేరకు మళ్లీ కొత్తగా రూపొందించబడతాయి. విద్యావిధానంలో పాఠ్యపుస్తకం ఒక ఆయుధం లాంటిది. దీనిని సమర్థవంతంగా రూపొందించి, ఉపయోగిస్తేనే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందించబడుతుంది కాబట్టి, పాఠ్యపుస్తకాల ప్రణాళిక సూత్రాలు విద్యార్థులకు అందాలంటే పాఠ్యపుస్తకం రచన చాలా జాగరూకతతో సాగాలి. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలను విద్యార్థుల స్థాయిని బట్టి రచించాలి. 29 జులై 2020న కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని ప్రకటించింది. మే ఒకటో తేదీన ప్రధాన మంత్రి దీనిని సమీక్షిస్తూ మన విద్యావిధానానికి ఆన్‌లైన్ విద్యాబోధన గుండెకాయలా ఉండబోతుందని ప్రకటించారు. ప్రపంచ స్థాయిని అందుకోవడానికి ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. కొంత వరకు ఇది నిజమే కావొచ్చు. కానీ ఆన్‌లైన్ బోధనవల్ల విద్యాప్రమాణాలు పెరిగినట్టు ఎక్కడా సాక్ష్యాలు లేవు. ఉపాధ్యాయునికి విద్యార్థికి ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఇది



దూరం చేసింది. నూతన విద్యా విధానంలో పేర్కొన్న మరి కొన్ని అంశాలను పరిశీలిస్తే తరగతి గదిలో రూపు దిద్దుకునే దేశ భవిష్యత్తు ఎటుదారి తీస్తుందో తేలికగానే అర్థంచేసుకోవచ్చు. ప్రైమరీ స్థాయిలోనే వృత్తివిద్యాకోర్సులను ప్రవేశపెట్టడం అందులో ఒకటి. డిగ్రీలో మూడేళ్లలో ఎప్పుడైనా విద్యార్థి చదువు మానేసి సర్టిఫికేట్ పొంది వృత్తులను ఎంపిక చేసుకునే విధంగా అవకాశం ఇవ్వడం రెండోది. దీనివల్ల ఏంజరుగుతుంది? పేదల చదువులకు ధనికుల చదువులకుమధ్య అగాధం ఏర్పడుతుంది. చాలావరకు పేద పిల్లలు మాత్రమే మధ్యలో చదువు మానేస్తారు. పేద పిల్లలు వృత్తి నైపుణ్యాల వైపు, ధనికుల పిల్లలు ఉన్నత విద్య, పరిశోధన, పాలనారంగాలవైపు వెళ్లేందుకు మార్గం పడుతుంది. దీనితో దేశంలో పేదరికం మరింత పెరిగే అవకాశంఉంది. ప్రతిభను ప్రాతిపదికను ముందుకు తేవడం మూడోది. దీనివల్ల కింది స్థాయి పిల్లలు అవకాశాలు దోచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతేకాదు అంబేద్కర్ పుణ్యమా అని ఇప్పటి వరకూ అమలవుతున్న రిజర్వేషన్లు కూడా కోల్పోయే ప్రమాదం పొంచిఉంది. ఇటీవల పాఠ్య పుస్తకాలలో తొలగించిన పాఠ్యాంశాలను గమనిస్తే నేటి యువతరానికి అంతంత మాత్రంగా ఉన్న సైన్సు టెంపర్మెంటు కాస్తాపోతుంది. ఎందుకంటే శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే ఆవర్తన పట్టిక, శక్తివనరులు మొదలైన పాఠ్యాంశాలను తీసివేశారు. పదవ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలోని ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యానికి సవాళ్లు అనే పాఠాలను తొలగించారు. దీనితో భారతదేశంలో సెక్యులరిజం అంతరించే ప్రమాదం ఉంది. కరోనా వలన విద్యార్థులస్థాయి వెనుకబడి విద్యార్థుల మీద ఒత్తిడి పెరిగిందని అందువలన కొన్ని పాఠ్యాంశాలను తొలగించాలని ఎన్‌సిఇఆర్‌టి అధికారులు వెల్లడించారు. మన విద్యావిధానం అంతర్జాతీయ స్థాయిని అందుకోవాలంటే శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ పేద, ధనిక, కులమతాల తారతమ్యాలులేకుండా సమసమాజంవైపు అడుగులువేస్తూ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకునేలా పాఠ్యపుస్తకాల రూపకల్పన జరగాలి. విద్యావిధానంలో ఊహలు, కల్పితాలు, రెచ్చగొట్టే విధానాలు చొరబడకుండా చూడాలి. ముఖ్యంగా ఎలాంటి రాజకీయశక్తులు తలదూర్చడం సరికాదు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ పాఠ్యపుస్తకాలు అమలులోఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ విద్యావిధానంలోనియత, అనియత అని రెండు పద్ధతులున్నాయి. సార్వత్రిక పాఠశాలలు మరో కోవకు చెందుతాయి. ఒకటినుంచి ఐదో తరగతి వరకు ఆయా పాఠ్యపుస్తకాల రచయితలు రాసిన పాఠాలు ఎక్కువగా ఉన్నాయి. ఆరు, ఏడు తరగతులలో కొన్ని ఆయా రచయితలు రాసినవి, మరికొన్ని ఇతర రచయితల రచనల నుంచి తీసుకున్నవి ఉన్నాయి. ఎనిమిదినుంచి పదో తరగతి వరకు ఇతర రచయితల రచనల నుంచి తీసుకొనివాటికి అభ్యసాలు మాత్రం పాఠ్యపుస్తక రచయితలు రాశారు. ఇవి విద్యార్థుల స్థాయిని బట్టిఉన్నాయా? అన్నది వివాదాంశం. ఆరో తరగతి నుంచి పదో తరగతివరకు పద్యభాగం, గద్యభాగం విడివిడిగా ఉండేవి. ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాలలో పద్య, గద్యభాగా లు రెండూ కలిసే ఉన్నాయి. ఇంతకు మునుపు ఎనిమిదో తరగతిలో ఉన్న ఛందస్సు, సంస్కృత సంధులనుప్రస్తుతం ఆరవ తరగతిలోనే పరిచయం చేశారు. అన్నప్రాసన నాడే ఆవకాయ అన్నం తినిపించినట్టు ఉంది. ఇది పాఠ్యపుస్తకాల రచయితలకు తరగతి గది అనుభవం కంటే ఎస్‌సిఇఆర్‌టి ఆఫీసు అనుభవమే ఎక్కువగా ఉండడం దీనికి కారణం కావచ్చు. ఇకపోతే అన్ని తరగతుల పాఠ్యాంశాలకు సంబంధించి ఇచ్చిన దాదాపు అన్ని ప్రాజెక్టులు వారి వారి స్థాయిని మించి ఉన్నాయి. ఇది కూడా విద్యార్థులతో వారికి ప్రత్యక్ష సంబంధం లేదనడానికి సాక్ష్యం. తరగతి గది బోధన, విద్యార్థులతో నిరంతరం ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్న ఉపాధ్యాయులు పాఠ్యపుస్తక రచయితలుగా ఉంటే ఇలాం టివి పునరావృతం కాకుండా ఉంటాయి. •

july 3MN 5 PG -GNT.qxd:july 3MN 5 PG -GNT.qxd 01/01/01 7:38 AM Page 1



# గుంటూరు వార్త



## ప్రజా సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం శ్రద్ధ పెట్టలేదు : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 2 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం శ్రద్ధ పెట్టలేదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు ఎటువంటి సహకారాన్ని అయినా తాను అందిస్తానన్నారు. మంగళవారం స్థానిక పట్టాభిరామస్వామి



కళ్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి అధ్యక్షతన పరిశుభ్రత – శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ సిబ్బంది, అధికారులతో ఎమ్మెల్యే అరవింద్‌బాబు నిర్వహించారు. ఎంతో మంది కమిషనర్లు మారినా పరిశుభ్రత మాత్రం మెరుగుపడటం లేదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. రెండు మూడు నెలల్లోనే స్పష్టంగా పరిశుభ్రత కనిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వైస్ చైర్మన్ షేక్.మీరావలి, నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, కొప్పూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను భారాలను తగ్గించాలి : వినియోగదారుల సంఘం

నరసరావుపేట, జూలై 2 ప్రభాతవార్త : ఆస్తిపన్ను భారాలను తగ్గించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా 15 శాతం ఆస్తి పన్ను పెంపు విధానం తక్షణమే తొలగించాలని పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజలు ఆస్థి పన్నులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలపై అధిక భారాలను మోపిందన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై చెత్తపన్ను సైతం తొలగించాలన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఆస్థి పన్ను పెంచే విధానాన్ని తిరిగి అమలు చేయాలని, ప్రజలపై ఆర్థికభారం లేకుండా వారి కుటుంబాలను ఆదుకోవాలని కుంచాల స్వామి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## సామాన్యులకు బ్యాంకులు మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే అరవిందబాబు



నరసరావుపేట, జూలై 2 ప్రభాతవార్త : సామాన్యులకు బ్యాంక్‌లు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బ్యాంక్ మేనే జర్లతో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద్‌బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్లతో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్ని బ్యాంక్‌ల ద్వారానే ప్రజలకు చేరుతాయన్నారు. బ్యాంక్ సర్వీసులు సులభతరం అయ్యాయన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినియోగదారులకు ఆయా బ్యాంక్‌లసర్వీసులు ఉండాలన్నారు. ఒక్క రోజులోనే పెన్షన్ డబ్బులను సచివాలయ సిబ్బంది లబ్దిదారులకు అందజేశారని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా బ్యాంక్‌లు పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## ముస్లిం మైనార్టీల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష...

నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. తక్షణమే మైనార్టీలకు సంబంధించి నిలిచిన పనులను పూర్తి చేయాలని మైనార్టీ సంక్షేమశాఖ అధికారులు, పంచాయితీరాజ్ శాఖ అధికారులు, వక్ఫ్‌బోర్డు అధికారులు, ఉర్దూ అకాడమి అధికారులకు ఎమ్మెల్యే అరవింద్‌బాబు పలు సూచనలు చేశారు. ప్రజల కోసం పని చేయాలనే లక్ష్యంతో తాను రాజకీయాలలోకి వచ్చానన్నారు. ప్రజలకు మేలు జరిగే పథకాల పట్ల నిర్లక్ష్యం వద్దన్నారు. అభివృద్ధి, సంక్షేమం టిడిపికి రెండు కళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, కపలవాయి విజయ్‌కుమార్, మాజీ వైస్ ఛైర్మన్ మీరావలి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు 1వతేదీనే జీతాలు : కొమ్మాలపాటి



నరసరావుపేట, జూలై 2 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగుదేశం ప్రభుత్వం 1వతేదీనే జీతాలు ఇచ్చిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులు జీతాల కోసం ఎదురు చూసేవారన్నారు. జీతాలు ఎప్పుడు పడతాయో తెలియక ఎదురు చూసేవారన్నారు. గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉండేదన్నారు. అయితే చంద్రబాబునాయుడు నాయకత్వంలో వచ్చిన ప్రభుత్వం 1వతేదీనే ఉద్యోగులందరి ఖాతాలలోకి జీతాలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం ఉద్యోగులను, పెన్షన్‌దారులను ఇబ్బంది పెట్టారని తెలిపారు. వాలంటీర్లతో పని లేకుండా సచివాలయ ఉద్యోగులు ఒక్క రోజులోనే పెన్షన్లు పంపిణీ చేయవచ్చని నిరూపించడం జరిగిందన్నారు. పెన్షన్‌లు 24 గంటల్లో 90 శాతం పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం సాధించిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

నరసరావుపేట టౌన్, జూలై 2 ప్రభాతవార్త : పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు. టిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, సిబ్బందితో కలిసి



ఆయన 9వ వార్డులో పర్యటించారు. స్థానిక కోటప్పకొండ రోడ్డు, శ్రీనివాసనగర్‌లో శానిటేషన్ కార్యక్రమాలను స్వయంగా కమిషనర్ పరిశీలించి వారికి సూచనలు చేశారు. కాలువలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ సిల్ట్‌ను ఉంచవద్దన్నారు. వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఖాళీ స్థలాల్లో మురుగునీరు, మొక్కలు లేకుండా సదరు యజమానులకు తెలియజేయాలన్నారు. పట్టణ పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు క్రాంతికుమార్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'రాజకీయ ఎదుగుదల చూడలేక ఆరోపణలు'

గుంటూరు విద్య, జూలై 2,ప్రభాతవార్త : జనసేన నాయకులుగా ఎదుగుతున్న నన్నుచూసి ఓర్వలేక కొంతమంది పని కట్టుకొని నాపై మోసపూరితమైన ఆరోపణలు చేస్తున్నారని రైతులను మోసం చేశాననే పలువురు చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలని ఇది కేవలం రాజకీయ పరంగా చేస్తున్నవని జనసేన నాయకులు మిర్చి వ్యాపారస్తుడు రవికుమార్ పేర్కొన్నారు.సా ్థనికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.మిర్చి వ్యాపారపరంగా కొంతమంది బ్రోకర్లు మిర్చిని విక్రయించి డబ్బులు తీసుకెళ్తారని ఆ నేపథ్యంలోనే వ్యాపార లావాదేవులు జరుగుతాయని అయితే కొందరు మిర్చి బ్రోకర్లు రాజకీయ నాయకులను అడ్డుపెట్టుకొని నాపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.అన్ని నిజాలు కొద్దిరోజుల్లో బయటపడతాయని పేర్కొన్నారు.నాపై ఆరోపణ అంశాల్లో అవి అవాస్తవాలని నల్లపాడు పోలీసులకు కూడా తగిన ఆధారాలతో చూపించడం జరిగిందని తెలిపారు.

## 'కేర్‌వెల్'లో ఘనంగా డాక్టర్స్‌డే

గుంటూరు విద్య,జూలై 2,ప్రభాతవార్త : నగరంలో అతితక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యసేవలు



అందిస్తూ అందరి మన్ననలను పొంది 2వ వార్షికోత్సవం మరియు డాక్టర్స్ డే సందర్భంగా కేర్‌వెల్ హాస్పటల్ నందు ఉచిత ఓపి సేవలు మరియు అన్ని రకాల వైద్య పరీక్షలపై ప్రతే ్యక రాయితీ ఇస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ భాష తెలియజేశారు. రెండవ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా హాస్పటల్ ప్రాంగణంలోని కార్యక్రమంలో డాక్టర్ షేక్ నాగూర్ భాష మాట్లాడుతూ మానవతా దృక్పదంతో సమాజంలని ప్రజలకు సేవ చేయాలనే ఉద్ధేశ్యంతో గత రెండు సంవత్సరాల క్రితం డాక్టర్స్ డే రోజు కేర్‌వెల్ హాస్పటల్ ప్రారంభించడం జరిగిందన్నారు. తెలిపారు కేర్‌వెల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్ భాషా పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కుమారస్వామి

పిడుగురాళ్ల, జూలై 2 ప్రభాతవార్తః పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కె కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024-2025 యేడాదికి సంబంధించి పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కుమారస్వామి, ఉపాధ్యక్షురాలిగా పి భవాని, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా పి మాణిక్యం, ట్రెజరర్‌గా లోకేశ్వరి, లైబ్రేరియన్‌గా ఎస్‌వి కోటేశ్వరరావు, లేడీస్ రిప్రజెంటీవ్‌గా పి నవ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను ప్రముఖ క్రిమినల్ సీనియర్ న్యాయవాది దారా చెన్నయ్య ఆధ్వర్యాన నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని పిడుగురాళ్ల సీనియర్ న్యాయవాదులు రెడ్డి సాంబశివరావు, కె కాశీవిశ్వనాథం, యు కోటేశ్వరరావు, పి మరియన్న, ఎ రూత్, కె జాలారావులు అభినందించారు. అలాగే నూతన కార్యవర్గాన్ని పట్టణ ప్రముఖులు, పుర:ప్రముఖులు అభినందించారు.



# మెరుగైన వైద్యం లక్ష్యంగా .. తెనాలి ప్రభుత్వ వైద్యశాల ప్రక్షాళనకు చర్యలు: మంత్రి మనోహర్


తెనాలి,జూలై2,ప్రభాతవార్త: గుంటూరు జిల్లాలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు ఉన్న ప్రాధాన్యతా క్రమంలో హాస్పటల్‌కు వచ్చిన ఏ ఒక్కరూ మెరుగైన వైద్యం అంటూ గుంటూరు హాస్పటల్‌కు వెళ్ళే పరిస్థితి లేకుండా పూర్తి స్థాయిలో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలను ప్రక్షాళన చేసే దిశగా ముందుకు వెళుతున్నామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. షుమారు 3గంటల పాటు వైద్యశాలలోని 17విభాగాల పనితీరును పరిశీలించారు. హాస్పటల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సివిల్ పనులు, వాటి అంచనాలు, వివరాలను తెలుసుకుని అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రతి విభాగంలోను రోగులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, సింగిల్ పేషెంట్ కూడా మెరుగైన వైద్యం అంటూ గుంటూరు వెళ్ళే పరిస్థితి ఉండకూడదన్నదే తమ లక్ష్యం అంటూ వైద్యాధికారులకు అందుకు అనుగుణంగా అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం పెంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వారి సలహాలను తెలుసుకుంటూ తగు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మనోహర్ మీడియాతో మాట్లాడుతూ తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల పట్ల తనకున్న ప్రత్యేక ఆసక్తిని వివరించారు. వైద్యశాలలో పేదలకు పూర్తి వైద్యం, ఉపశమనం లభిస్తుందన్న ధైర్యాని ్న కల్పించే విధంగా వైద్య సేవలు ఉండాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లాలోనే 2వ పెద్ద వైద్యశాలగా గుర్తింపు ఉన్న తెనాలి వైద్యశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు అన్ని చేపడతామన్నారు. 200పడకల హాస్పటల్‌తో పాటుగా, తల్లి పిల్లలు విభాగం 100 పడకల హాస్పటల్ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించే భవనంలో క్రిటికల్ కేర్ 100పడకల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రిలో



పరికరాల కొరత, నిధుల కొరత కూడా ఉందని వీటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే దాతల సహకారాన్ని కూడా తీసుకుంటామన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని సహకారంతో సమస్యలను అధిగమించే దిశగా మంచి ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. ప్రతిరోజు వెయ్యి మంది రోగులు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి చికిత్సకు వస్తున్నారని, ఆ సంఖ్యను ఇంకా పెంచేందుకు ఫ్రెండీ ్ల హాస్పటల్‌గా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. హాస్పటల్‌లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఉండేలా చూస్తామన్నారు. డయేరియా వంటి వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఒకవేళ డయేరియా కేసులు ఉంటే అందుకు అనుగుణంగా వైద్యులు స్పందించాల్సిన అవసరాన్ని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో అధికారులు మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, హాస్పటల్ ఉన్నతాధికారులు, సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గ సమస్యలపై సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి వినతి

మాచర్ల, జూలై 2 ప్రభాతవార్తః దశాబ్ద కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధికి అమడదూరంలో ఉందని, సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును



మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి మాచర్ల నియోజకవర్గ సమస్యలను విన్నవించారు. వెల్దుర్తి మండలంలో దశాబ్దాల తరబడి రైతుల కలగా ఉన్న వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మాచర్ల పట్టణానికి బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని అందించే పథకానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామాలకు తాగునీటి కుళాయి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలతోపాటు ట్రామాకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి నియోజకవర్గ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు కల్చరల్,జూలై 2,ప్రభాతవార్త : జర్నలిస్టులకు అండగా ఉంటానని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు,ఐఎస్ హామీ ఇచ్చారు.స్థానిక సాయిబాబా రోడ్డులోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం గుంటూరు జర్నలిస్టులు ఆయన్ను మర్యాదపూర ్వకంగా కలసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి,పుష ్పగుచ్ఛం అందించి గౌరవించుకున్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని చౌడవరం జర్నలిస్టు కాలనీ సమస్యలు,అభివృద్ధి ప్రతిపాదనలపై జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యేతో చర్చించారు ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీ అధ్యక్షుడు పొగర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2009లో గుంటూరులోని ప్రముఖ మీడియా జర్నలిస్టులందరికి రామాంజనేయులు కలెక్టర్‌గా ఉన్నప్పుడే ఇళ్ళ పట్టాలు అందించారని ఎమ్మెల్యే కు గుర్తుచేశారు.

## శ్రీసాయినాథ సన్నిధానానికి రూ.3లక్షల విరాళం



గుంటూరు కల్చరల్,జూలై 2,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని శ్రీగణపతి దత్తాత్రేయ సహిత శ్రీసాయినాథ సన్నిదానం అభివృద్ధికి శ్రీనివాసనగర్ కాలనీ వాస్తవ్యులు దండమూడి సత్యనారాయణ,బసవపున్నమ్మ దంపతులు రూ.3లక్షల విరాళం సమరి ్పంచారు.విద్యానగర్ రింగురోడ్డు దగ్గర నిర్మితమవుతున్న శ్రీసాయి మహాద్వారం నిర్మాణానికి విరాళం ఉపయోగించనున్నట్లు గౌరవఅధ్యక్షులు యడ్లపాటి అశోక్‌కుమార్,అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య తెలిపారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు మొవ్వ సంజీవరావు,ఆవుల అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## అవోపా...లో డాక్టర్స్,చార్టెర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం




గుంటూరు విద్య,జూలై 2,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని ఆవోపా సమావేశ మందిరంలో అవోపా అధ్యక్షులు కె.వి.బ్రహ్మం అధ్యక్షతన డాక్టర్స్ దినోత్సవం,చార్టెర్డ్ ఎకౌంటెంట్స్ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అవోపా రాష్ట్ర అధ్యక్షులు టి.రాంబాబు పాల్గొన్నారు.తటపర్తి రాంబాబు మాట్లాడుతూ ప్రపంచంలో కావలసిన రెండు ముఖ్యమైనవి ఆరోగ్యం మరియు సంపద మన ఆరోగ్యాన్ని రక్షించే వైద్యులను సన్మానించుకోవడం,మన సంపదను ఎలా ఉపయోగించుకోవాలో సలహాలిచ్చే చార్టెర్డ్ ఎకౌంటెంటలను సన్మానించుకోవడం మన అదృష్టమని,వైద్యవృత్తి చాలా పవిత్రమైందని ఈ వైద్యవృత్తిని అంకితభావంతో నిర్వహించాలని తెలిపారు.శంకరనేత్రాలయం వైద్యులు పొట్టి సుధాకర్ మాట్లాడుతూ ఇలాంటి సన్మానాలు వైద్యుల యొక్క బాధ్యతను మరింత పెంచుతుందని తెలిపారు.సమావేశంలో 18మంది డాక్టర్లను,6గురు చార్టర్డ్ ఎకౌంటెంట్‌లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు,నగర కార్యదర్శి రాధాకృష్ణయ్య,ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు,మద్దిశాయి రమేష్,ప్రోగ్రామ్ కన్వీనర్స్ డాక్టర్ రామ్‌కుమార్,దేవరశెట్టి అమర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై కంది విత్తనాలు పంపిణీ



గురజాల, జూలై 2 ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన రాయితీపై కంది విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఏవో సంధ్యారాణి ఆధ్వర్యాన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు అర్హులైన రైతులకు కంది విత్తనాలు అందజేశారు. అలాగే కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బొల్లయ్య, ఐనాల శ్రీను, కొట్టే శ్రీను, జనసేన నేత కటకం అంకారావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: ఎమ్మెల్యే 'యరపతినేని'

గురజాల, జూలై 2 ప్రభాతవార్తః ప్రతి కూటమి కార్యకర్తకు అండగా ఉంటానని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో కూటమి నేతలతో నిర్వహించిన సర్వసభ్య




సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లలో ఇంతకు ముందెన్నడూ రాష్ట్రంలో, నియోజవర్గంలో చూడని రౌడీయిజం, దౌర్జన్యాలు చూశామన్నారు. వైసీపీకి 151 సీట్లు ఇచ్చిన ప్రజలే వారి అరాచకాలకు బుద్ధి చెబుతూ 11కు పరిమితం చేశారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తూ ఉంటారని, కూటమి నేతలు ప్రజలు సంక్షేమం అందించడానికి పాటుపడాలని అన్నారు. వైసీపీ నేతలు చేసిన తప్పి దాలను మనం చేయకూడదన్నారు. ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని కోరారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఇంత తిరుగుబాటుకు కారణం ఐదేళ్లపాటు వైసీపీ నేతలు చేసిన అరాచక పాలనే అన్నారు. ప్రజలు అలసిపోయి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారన్నారు. మనమంతా బాధ్యతగా ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్, మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, బొల్లయ్య, జనసేన నేత కటకం అంకారావు, బడిదెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

**RC/1194/2018** **Date : 03-10-2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు బ్రాంచ్, గుంటూరు జిల్లా
వర్సస్
మెస్సర్స్ కల్లం బాయిల్డ్ రా రైస్ & ఫ్లోర్ మిల్స్ మరియు ఇతరులు

టు
(సిడిఆర్-1) మెస్సర్స్ కల్లం బాయిల్డ్ రా రైస్ & ఫ్లోర్ మిల్స్, డి.నెం.3-36, మెయిన్ రోడ్డు, తొట్లపాలెం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.
(సిడిఆర్-2) శ్రీ కల్లం పేరి రెడ్డి, డి.నెం.26-19-178, 2వ లైన్, ఎ.టి. అగ్రహారం, గుంటూరు జిల్లా.
(సిడిఆర్-3) శ్రీమతి కల్లం లక్ష్మి దేవి, డి.నెం.26-19-178, 2వ లైన్, ఎ.టి. అగ్రహారం, గుంటూరు జిల్లా.
(సిడిఆర్-4) శ్రీ జక్కిరెడ్డి బ్రహ్మారెడ్డి, డి.నెం.15-14-116/ఎ, నవ భారత్ కాలనీ ఎక్స్‌టెన్షన్, గుంటూరు జిల్లా.
(సిడిఆర్-5) శ్రీమతి కల్లం మస్తానమ్మ, డి.నెం.26-19-178, 2వ లైన్, ఎ.టి. అగ్రహారం, గుంటూరు జిల్లా.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.196/2014లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.3,40,89,810.53 పై (క్యాష్ క్రెడిట్ ఖాతా బకాయి @ 13.05% చొప్పున వార్షిక వడ్డీతో కలిపి రూ.3,33,55,100.53 పై మరియు కార్ లోన్ ఖాతా బకాయి @ 12.25% చొప్పున వార్షిక వడ్డీతో కలిపి రూ.7,34,710/-) మైనస్ రూ.21,03,300/- (బ్యాంక్ పేర్కొన్న సుప్రా ద్వారా గ్రహించబడినది)** + సదరు మొత్తముపై **తేది:25-04-2014** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 05-08-2024 ఉదయం 10.30 గం॥లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 03వ రోజు అక్టోబర్ 2022న జారీచేయబడినది).

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

## చిగురిస్తున్న రైతన్న ఆశలు..కురుస్తున్న చిరుజల్లులు

యడ్లపాడు, జులై 2, ప్రభాతవార్త : మండలంలో కురుస్తున్న వర్షాలవల్ల రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులలో నిమగ్నమైనారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో నాటిన ప్రత్తి విత్తనాలు కొంత వరకు మొలకలు వచ్చినా మరి కొన్ని ఇంకా రావలసి ఉందంటున్నారు రైతులు. రోజు వారి ఎంతో





కొంత వర్షపాతం నమోదు కావటంతో రైతులు ఒకింత ఊరట చెందినట్లే అయింది. ముందుగా భూములు దున్నుకున్న రైతుల పొలాలలో ఇప్పటికే ప్రత్తి మొక్కలు చిగురించాయి. జులై మాసంలో అధికారుల లెక్కలు ప్రకారం అశాజనకమైనన వర్షపాతం నమోదు అవుతుందని తెలుపుతున్నారు.

## మున్సిపల్ కమిషనర్ కారు ధ్వంసం :పోలీసులకు ఫిర్యాదు



మాచర్ల, జూలై 2 ప్రభాతవార్తః మాచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్ అద్దె కారును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం రాత్రి కమిషనర్ కారును పురపాలక సంఘ ఆవరణలో పార్కు చేశారు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఉదయం వేళ విధులకు వచ్చిన సిబ్బంది ఇది గుర్తించి కమిషనర్ వెంకటదాస్‌కు సమాచారం అందించారు. వెంటనే కమిషనర్ అక్కడకు చేరుకొని కారును పరిశీలించారు. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని ధ్వంసమైన కారును పరిశీలించి కేసు నమోదు చేశారు.

## యువకుని అదృశ్యంపై కేసు నమోదు



మాచర్ల, జూలై 2 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని నాలుగోవార్డు నెహ్రూనగర్ రెండో లైన్ పోలేరమ్మ గుడి వద్ద నివాసముంటున్న 21 సంవత్సరాల గుండెబోయిన రామ్‌శ్రవణ్ ట్రాక్టర్ మెకానిక్‌గా జీవిస్తున్నాడు. సోమవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. వెళ్లేటప్పుడు బ్లూ కలర్ జీన్స్‌ప్యాంట్, జీన్స్ షర్ట్ ధరించి బైకుపై వెళ్లాడని తండ్రి అంజిబాబు తెలిపారు. తండ్రి అంజిబాబు మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమాచారం తెలిసిన వారు సెల్ః 9440796240, 9182628038లను సంప్రదించాలని కోరారు.

## 'ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి'

మాచర్ల, జూలై 2 ప్రభాతవార్తః ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాల్లోని నీటి తొట్టిల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలను తప్పనిసరిగా వాడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీ వ్యాధిని దూరం చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'బడిలోకి వేసే అడుగు భవితకు వెలుగు'

రెంటచింతల, జూలై 2 ప్రభాతవార్తః బడిలో వేసే అడుగు భవితకు వెలుగు అవుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. మంగళవారం రెంటచింతలలోని రేగులమాన్యంలో




ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ వారు బాగా చదువుకోవడం వలనే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించిందన్నారు. విశాలమైన మైదానంతోపాటు విద్యార్థులు బాగా చదువుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందన్నారు. స్టూడెంట్స్ కిట్స్ రూపంలో వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, రామకృష్ణ, బాలస్వామి, సిద్ధయ్య, మాజీ ఎంపీటీసీ కుమార్, ప్రభురాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఐక్యమత్యంతో అభివృద్ధి చేద్దాం'

రెంటచింతల, జూలై 2 ప్రభాతవార్తః ఐక్యమత్యంగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేద్దామని ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ అన్నారు. రెంటచింతలలోని మండల పరిషత్ కార్యాలయంలో టీడీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరరావు మాట్లాడుతూ డయేరియా నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలపై ఆగష్టు 31వ తేదీ వరకు స్టాప్ డయేరియా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ కూలీలకు 2.50 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 1.25 లక్షల పనిదినాలు కల్పించినట్లు ఏపీవో జయచంద్ర తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు పండ్ల తోటల పంపకానికి ముందుకొస్తే నూరుశాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఏవో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 190 క్వింటాల జీలుగులు వచ్చాయని, రైతులు తమ వంతుగా రూ. 38 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఈ ఏఈ శ్రీనివాసరెడ్డి, శౌర్రెడ్డి, శ్రీనివాసరావు, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6,771 మందికి పింఛన్ల పంపిణీ

దుర్గి, జులై 2, ప్రభాతవార్త : దుర్గి మండలంలో సామాజిక యన్టీఆర్ భరోసా పింఛన్లు 6,771 మందికి పంపిణీ జరిగింది. మొత్తం 6,856 మంది లబ్దిదారులుండగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 1వ తేదీనే నూటికి నూరుశాతం పింఛన్లు అందించాలనే లక్ష్యం కాగా సోమవారం 6,264 మందికి పంపిణీ జరిగింది. మిగిలిన 85 మందికి మంగళవారం పంపిణీ చేపట్టగా వారిలో 46 మంది చనిపోగా 35 మంది ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయారు. మిగిలిన నలుగురికి పింఛన్లను అందచేశారు.

## వైయస్ఆర్ విగ్రహం ధ్వంసానికి యత్నం

దుర్గి, జులై 2, ప్రభాతవార్త : దుర్గి బస్టాండ్ సెంటర్‌లోని వైయస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు



ప్రయత్నం జరిగింది. గ్రామానికి చెందిన నక్కనబోయిన నరేష్ సుత్తితో వైయస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేస్తుండగా స్థానికులు దానిని నివారించి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. సుత్తితో విగ్రహం చేతిపై కొట్టడంతో చేయిభాగం కొంత దెబ్బతిన్నది.

నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి
(ఎస్టాబ్లిష్‌డ్: 1967, Regd. No. 56 of 1967) "జె.కె.సి. కాలేజి క్యాంపస్", గుంటూరు - 6.
విద్యాసంస్థల అభివృద్ధికై విరాళముల కొరకు విజ్ఞప్తి

గుంటూరులో సాధారణ, సాంకేతిక మరియు ఉన్నతవిద్య ప్రధానోద్దేశ్యంగా నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి 1967వ సంవత్సరములో స్థాపించి, అదే సంవత్సరము భారత సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద రిజిష్టర్ చేయబడినది. నేడు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి, గుంటూరు వారి ఆధ్వర్యములో నిర్వహించబడు విద్యాసంస్థలు (1) జె.కె.సి. కాలేజ్, గుంటూరు (2) డా.కె.ఎల్.పి. పబ్లిక్ స్కూలు, గుంటూరు (3) ఆర్.వి.ఆర్.&జె.సి. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, గుంటూరు (4) ఆర్.వి.ఆర్. & జె.సి. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, చౌడవరము (5) జె.కె.సి. కాలేజ్ ఆఫ్ లా, గుంటూరు (6) చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, చౌడవరము (7) మాదల ఈరంకులు ఖన్నార్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, గుంటూరు విద్యాసంస్థల అభివృద్ధికి (అదనపు పి.జి. కోర్సులు, అదనపు తరగతులు ప్రారంభించుటకు మరియు అదనంగా వసతి ఏర్పాట్లు, నూతన ప్రయోగశాలలు, ఎక్విప్‌మెంట్, హాస్టల్స్, నూతన తరగతి గదులు ఇత్యాదులైన సౌకర్యములు కల్పించుటకు) విరాళములు అందజేయవలసినదిగా పారిశ్రామిక, వ్యాపారవేత్తలను, సేవా ట్రస్ట్‌లను, ఇతర శీలవంత ప్రజలను, మా విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులను, తల్లిదండ్రులను, విద్యాభిమానులను దోహదము చేయతలచిన ప్రతి ఒక్కరికి వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

విరాళములు అందచేయువారు తమ విరాళములను "నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి, గుంటూరు" పేరున అకౌంట్ పేయీ డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ / పే ఆర్డరు / ఆర్.టి.జి.ఎస్. / చెక్ ల ద్వారా కార్యాలయంలో అందజేయవలసినదిగా మనవి.

విరాళాలపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80-జి క్రింద మినహాయింపు లభించును.

గుంటూరు
తేది : 30-06-2024
నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటి యాజమాన్యము

# పల్నాడు జిల్లా వార్త



## పల్నాడు జిల్లా కలెక్టర్‌గా అరుణ్‌బాబు



నరసరావుపేట, జూలై 2 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పి.అరుణ్‌బాబు నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా అరుణ్‌బాబు ప్రస్తుతం సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఐఏఎస్ ఆఫీసర్ల సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పల్నాడు జిల్లాకు వచ్చారు. అరుణ్‌బాబుకు పల్నాడు జిల్లాతో మంచి సంబంధాలున్నాయి. గతంలో ఆయన నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారిగా, గురజాల ఆర్డీవోగా పని చేసిన అనుభవం ఉంది. అన్ని రాజకీయ పార్టీలు పల్నాడు జిల్లాలో ఉండే పరిస్థితులు తదితర అంశాలపై ఆయనకు అవగాహన ఉంది. అదే విధంగా రాజకీయ ప్రముఖులు, ఇతర వర్గాలతోనూ ఆయనకు ఆర్డీవోగా ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. పల్నాడు జిల్లాపై అవగాహన ఉండటంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన వేగంగా స్పందిస్తారనే నమ్మకం ప్రజల్లో ఉంది. కాగా పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా కలెక్టర్ బాధ్యతలను ఎల్.శివశంకర్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన బదిలీపై వెళ్ళాల్సి వచ్చింది. ఆయన స్థానంలో శ్రీకేష్ లత్కర్‌ను ఎన్నికల కమిషన్ ఇక్కడకు కలెక్టర్‌గా పంపించింది. కొద్ది నెలలు మాత్రమే శ్రీకేష్ లత్కర్‌కు పల్నాడు జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించే అవకాశం వచ్చింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఏపిలో పలువురు కలెక్టర్లను బదిలీ చేయగా సత్యసాయి జిల్లా నుండి అరుణ్‌బాబు పల్నాడు జిల్లాకు రానున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 2 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని కోడెల శివప్రసాదరావు



స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పది మొక్కలనైనా సంరక్షిస్తే భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించగల్గుతామన్నారు. గతంలో ఏకంగా అడవులు సృష్టించేందుకు ప్రభుత్వాలు మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టేదన్నారు. స్వచ్ఛమైన వాతావరణం, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం కావాలి అంటే పచ్చని మొక్కలను నాటాలన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను, పాఠశాలను సందర్శించిన సర్పంచ్

విజయపురిసౌత్, జులై 2 ప్రభాతవార్త: తాళ్లపల్లి సర్పంచ్‌గా పసుపులేటి బ్రహ్మానాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం తాళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను



తెలుసుకున్నారు. రోగులకు సరైన వసతులున్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వీరాంజనేయపురంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ వెంకట్రామయ్య, బట్టు సత్యనారాయణ, నాళం అమరనాగేశ్వరరావు, పగడాల కోటేశ్వరరావు, మన్నెం కుంట శ్రీనివాసరావు, పసుపులేటి భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవం

కారంపూడి, జులై 2 ప్రభాతవార్త: మండలంలోని పెద్దకొదమగుండ్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి 30వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో సుప్రభాత సేవ, కుంభార్చనలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణం జరిగింది. కల్యాణ మహోత్సవంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవస్థాన అర్చకులు



గుదిమెళ్ల వెంకటశేషాచార్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను దివ్యరథోత్సవం చేశారు. గ్రామంలోని పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను లైంగిక వేధింపులకు గురిచేసిన కీచక ఉపాధ్యాయుడు దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

కారంపూడి, జులై 2 ప్రభాతవార్త: విద్యార్థులను లైంగిక వేధింపులకు గురిచేసిన కీచక ఉపాధ్యాయుడి సంఘటన మండలంలోని పెద్దకొదమగుండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ హైస్కూల్లో సాంఘీక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు తోకల వెంకటేశ్వర్లు 6వ తరగతికి క్లాసులు తీసుకునేందుకు వెళ్తున్నాడు. విరామ సమయంలో విద్యార్థులు బయటకు వెళుతుండగా తనకు అనుకూలమైన విద్యార్థులను క్లాసులో ఉండమని వారితో లైంగిక వేధింపులు చేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలో పెద్దకొదమగుండ్ల, చినకొదమగుండ్ల గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులతో తరచుగా లైంగిక వేధింపులు చేయడంతో మంగళవారం విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. హైస్కూల్లో కీచక ఉపాధ్యాయుడిపై వాదనకు దిగడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వీ సాంబశివరావు వచ్చి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. హైస్కూల్లో జరిగిన విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్‌కు సమాచారం అందించారు. వెంటనే పాఠశాలకు



చేరుకొని కీచక ఉపాధ్యాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులను విచారించారు. విద్యార్థులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. ఇంతలో అధికారపార్టీ నేతలు, ఉపాధ్యాయ సంఘ నేతలు హైస్కూలుకు చేరుకున్నారు. హైస్కూల్లో జరిగిన విషయం రహస్యంగా ఉంచుదామని, సెలవుపై పంపించి తరువాత వేరే పాఠశాలకు బదిలీపై పంపుదామని ఉపాధ్యాయులు నిర్ణయించుకున్నారు. ఎంఈఓ రవికుమార్ హైస్కూల్ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడు చేస్తున్న లైంగిక వేధింపులను జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి యేసుబాబుకు సమాచారం అందించారు. వచ్చిన ఫిర్యాదుపై ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుపై తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఈఓ యేసుబాబు విలేకరులకు తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. పెద్దకొదమగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులను లైంగిక వేధింపులకు గురికావడంతో పాఠశాలకు విద్యార్థులు రావాలంటేనే భయపడుతున్నారు. ఎంతో చరిత్ర ఉన్న పాఠశాలకు కీచక ఉపాధ్యాయులతో విద్యార్థులు సతమతమవుతున్నారు.

## డాక్టర్ ముద్దన రమేష్‌బాబుకు ఘనసత్కారం

చిలకలూరిపేట, జులై2, ప్రభాతవార్త: జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎపి ప్రైవేట్ హస్పటల్స్ కాంపౌండర్స్, నర్సుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ గైనిక్ నిపుణులు, జయ నర్సింగ్ హోం అధినేత డాక్టర్ ముద్దన రమేష్‌బాబును అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఐయంఎ మాజీ కార్యదర్శి డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరిని కూడా వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ చిలకలూరిపేటలో



ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం డాక్టర్స్ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా, సంతోషంగా ఉందని అన్నారు. రానున్న కాలంలో కూడా మంచి మంచి కార్యక్రమాలు చేపట్టాలని అసోసియేషన్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండ్రుముట్ల నాగేశ్వరరావు, కోశాధికారి అనపర్తి వెంకట్, యండి మోహిద్దీన్, చల్ల రాజు, ఏ రాము, బి శ్రీనునాయక్, బి వెంకట్, బి రాంబాబు నాయక్‌లు పాల్గొన్నారు.

## పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ దినోత్సవం

చిలకలూరిపేట, జులై2, ప్రభాతవార్త: పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశమందిరంలో పట్టణానికి చెందిన నలుగురు ప్రముఖ వైద్యులను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. పట్టణానికి చెందిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎవిఎస్ సురేష్ కుమార్, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ జి వరలక్ష్మి, డాక్టర్ బలరామకృష్ణ తేజస్వీ, డాక్టర్



ఎన్ మైథిలిరాణిని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శరత్‌బాబు, సుబ్బారావులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రోటరి మాజీ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి, పండరీపురం రోటరిక్లబ్ సభ్యులు పాల్గొని సన్మాన గ్రహీతలను సత్కరించారు.

## ప్రధాని పిలుపుతో పర్యావరణ రక్షణకై మొక్కలు నాటిన బిజెపి నాయకులు

చిలకలూరిపేట, జులై2, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు అమ్మపేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని మంగళవారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు గృహాల ముందు పార్టీ నాయకులు మొక్కలు నాటారు. మొక్కలనున పెంచకపోతే మానవ మనుగడకు పెను ప్రమాదం పొంచి ఉన్నదని, నేటి



వాతావరణంలో మార్పులకు అదే ప్రధాన కారణమని ప్రధాని తెలిపిన విషయాలను జయరామిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, పొత్తూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని బిల్లులు చెల్లించాలి

చిలకలూరిపేట, జులై2, ప్రభాతవార్త: ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి ఇకమీదట వినియోగదారులందరూ ఫోన్‌పే, జీపే, పేటియం మరియు ఇతర యూపిఐ యాప్‌లనందు మీరు బిల్లులు చెల్లించుటకు మా ఎపిసిపిడిసిఎల్ డిస్కం పేరు కనిపించదని విద్యుత్ శాఖ ఈఈ సిహెచ్ రమేష్ మంగళవారం తెలిపారు. కావున వినియోగదారులందరూ ఎపిసిపిడిసిఎల్ కన్స్యూమర్ యాప్‌ను గూగుల్‌ప్లే స్టోర్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకొనిగాని, లేదా మా డిస్కం వెబ్‌సైట్ ఎపిసిపిడిసిఎల్.ఇన్ నుంచిగానీ బిల్లులు చెల్లించవచ్చునని వివరించారు. అలాగే మీరు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వ్యాలెట్లు, క్యాష్ కార్డ్స్ కూడా వీటిద్వారా వినియోగించుకోవచ్చునని వారు వివరించారు.

## ప్రజలకు ఇక ప్రతిరోజూ పండుగే : ప్రత్తిపాటి

యడ్లపాడు, జులై 2, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు ఇక ప్రతిరోజూ పండుగేనని, ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని మైదవోలు, యడ్లపాడు, లింగారావుపాలెం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్



భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అయన పాల్గొని తెదేపా నేతలతో కలసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామాజిక పింఛన్ ఒక్కసారిగా వృద్దులకు 4వేలు, దివ్యాంగులకు 6వేలు పెంచిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికి దక్కుతుందన్నారు. చిలకలూరిపేట నియోజక వర్గంలో 11రకాల పింఛన్లకు సంబంధించి 37,900మందికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జగన్‌మోహనరెడ్డి దుర్మార్గపు పాలనలో పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయటంతో రాష్ట్రంలో 34మంది అవ్వతాతలు మృత్యువాత పడినట్లు విమర్శించారు. వైకాపా నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినట్లు మండిపడ్డారు. వారి ఉసురు తగిలి వైకాపా ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయిందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తెదేపా, భాజపా, జనసేన నేతలు పాల్గొన్నారు.

## నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

యడ్లపాడు, జూలై 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల చిత్రపటాలకు తెదేపా మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు అధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.



సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ సందర్భంగ ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతర వృద్దులకు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ సర్వీసు ప్రారంభం


యడ్లపాడు, జూలై 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని యడ్లపాడు, మైదవోలు గ్రామాలకు చెందిన విద్యార్దులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగారావుపాలెం వెళ్ళేందుకు వారి సౌకర్యార్థం యడ్లపాడు నుండి లింగారావుపాలెం వరకు అర్‌టీసి బస్సును సోమవారం నుండి ప్రారంభించటం జరిగింది.



యడ్లపాడు నుండి సుమారు 30మంది, మైదవోలు నుండి సుమారు 70మంది విద్యార్దులుపై ఈ బస్సు సౌకర్యం వినియోగించుకోనున్నారు. ఉదయం, సాయంత్రం పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సు ఏర్పాటుచేయటం జరిగిందని అర్‌టీసి అధికారులు తెలిపారు. పదవ తరగతి వరకు చదివే బాలికలకు మరియు 12 సంవత్సరాల లోపు బాలురు ఉచిత బస్ పాస్ సౌకర్యం కలదన్నారు. అదేవిధంగా 12 సంవత్సరాలు పైబడిన బాలురకు రాయితీతో బస్ పాస్ సౌకర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎమ్ కెవి రామిరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మీరావలి, గ్రామ పెద్దలు నంబూరు శివరామకృష్ణయ్య, ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు, డి రామాంజనేయులు పాల్గొన్నారు.

## తిరుపతికి పాదయాత్రగా బయలు దేరిన మండల వాసులు

యడ్లపాడు, జులై 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం, మైదవోలు, సొలస, ఉప్పరపాలెం గ్రామాల నుండి సుమారు పది మంది వరకు తిరుమలకు పాదయాత్రగా మంగళవారం బయలు దేరినారు. ఈ సందర్భంగా లింగారావుపాలెం గ్రామానికి చెందిన కాకాని మాధవరావు



వివరిస్తూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే భద్రాచలం నుండి తిరుపతికి పాదయాత్రగా వస్తామని మొక్కుకోవటం జరిగిందని, అందులో భాగంగా భద్రాచలం నుండి మంగళవారం ఉదయం మండలానికి రాగా ఇందులో మిగిలిన గ్రామాల నుండి కొందరు యాత్రలో పాల్గొన్నారని తెలిపారు. మొత్తం పది మంది వరకు యాత్రకు బయలు దేరారని, సమానులు ఇతర వస్తుల నిమిత్తం ఆటోలను ఏర్పాటుచేసుకోవటం జరిగిందన్నారు.

july 3MN 7 PG - GNT.qxd:july 3MN 7 PG - GNT.qxd 01/01/01 7:17 AM Page 1



## 'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



వినుకొండ,జులై2,ప్రభాతవార్త: మండలంలోని పెదకంచర్ల గ్రామంలో జెడ్పి స్కూల్ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంసి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి. డబ్ల్యుఎస్‌సి పల్నాడు నుంచి కన్సల్టెంట్స్ రమేష్ పాల్గొన్నారు. డయేరియా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ మోషన్ చంద్, ఏఎన్ఎం దీవెనమ్మ, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీనాయన ఆశ్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జీ.వీ

వినుకొండ,జులై2,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ కాశీనాయన ఆశ్రమంను స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడి పలు



విషయాలు తెలుసుకున్నారు. ఆధ్యాత్మిక భక్తి జీవితం గురించి, అలౌకిక విషయాల పట్ల ప్రజలకు అవగాహన కలిస్తూ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహక బృందాన్ని అభినందించారు. తన సహాయ, సహకారాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 'గిరిజన విద్యార్థులకు ఉచిత టెట్, డిఎస్సీ శిక్షణ ఇవ్వాలి'

వినుకొండ,జులై2,ప్రభాతవార్త: గిరిజన విద్యార్థులకు ప్రత్యేకంగా ఉచిత టెట్, డిఎస్సీ కోచింగ్ ఇవ్వాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మూడవతు విష్ణునాయక్ డిమాండ్ చేశారు.



మంగళవారం ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిని కలసి వినతిపత్రం అందజేశారు. గిరిజన విద్యార్థులు ఆర్థికంగా వెనకబడి ఉన్నారని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. మంచి కోచింగ్ సౌకర్యం కల్పిస్తే డిఎస్సీలో ప్రతిభ కనబర్చే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడవత్ మస్తాన్‌నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవసరం'

నూజెండ్ల,జులై2,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు మానవాళి మనుగడకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని పల్నాడు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు జడ్డా లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన అమ్మ పేరుతో ఒక



మొక్క కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఐనవోలు గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం మొక్కలు నాటారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి దాతల సాయం



బొల్లాపల్లి,జులై2,ప్రభాతవార్త: మండలంలోని పేరూరుపాడు గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌కు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెనుమల వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు కాసరగడ్డ గోవిందరాజులు కలసి సెంటర్‌కు ఫ్యాన్లు, చాపలు, వంట సామాగ్రిని బహుకరించారు. ఈ సందర్భంగా వెల్లటూరు సెక్టార్ సూపర్‌వైజర్ పద్మజారాణి ఫౌండేషన్ సభ్యులకు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు అనిల్, సభ్యులు మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, గంగినేని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'విత్తనోత్పత్తి పథకాన్ని సద్వినియోగించుకోవాలి'

కొల్లిపర,జూలై 2 ప్రభాతవార్త: విత్తనోత్పత్తి పథకాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు అన్నారు.మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వెంకట్రావు మాట్లాడుతూ వరి విత్తనాలు



కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని చెప్పారు.వరి విత్తనాలను మొలక శాతం చూచిన తరువాతే రైతులు వరినారుమళ్ళు పోచుకోవా లన్నారు. విత్తనోత్పత్తి పథకం ద్వారా పంటలను పండిస్తే రైతులు ఆ పంట నుండే విత్తనాలను తామే తయారు చేసుకోవచ్చ న్నారు. ముడిజింకును దుక్కిలో వేసి కలియదున్నటం మంచిదన్నారు.భూమికి ముడిజింకు అందించటం వలన జింకు లోపం నివారించు వచ్చన్నారు.గ్రామసభలో డీఆర్‌డీఏ ఏపిఎం ప్రియదర్శిని,కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 99శాతం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ: ఎంపీడీఓ



కొల్లిపర,జులై 2 (ప్రభాతవార్త):ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మండలంలో 99 శాతం పంపిణీ పూర్తయిందని ఎంపీడీఓ విష్ణుప్రసాద్ అన్నారు. మండల కేంద్రం కొల్లిపరలో ఎంపీడీఓ భీమవరపు పద్మావతితో కలసి ఆయన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పూర్ణశంకర రావు, పరిపాలనాధికారి చంద్రమోహన్, మండల వ్యవసాయాధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## హిందువులకు రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి: హిందూ సంఘాల డిమాండ్

తెనాలి, జులై 2, ప్రభాతవార్త : పార్లమెంట్ సమావేశాల్లో రాహుల్ గాంధీ హిందువులను హింసావాదులుగా, తీవ్రవాదులుగా పోల్చుతూ చేసిన ప్రసంగం దేశంలోనే హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఉందని తక్షణమే హిందువులందరికి ఎంపి రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని హిందూ సంఘాలు వారి ఆందోళన వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. స్థానిక గాంధీచౌక్‌లో మంగళవారం సాయంత్రం ఎంపి రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ పలు హిందూ



సంఘాలు సమిష్ఠిగా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అంబటి మారుతీరామ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా యువమోర్చా అధ్యక్షులు మైలా హరికృష్ణ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొరాని వాసుదేవనాయుడు, పట్టణ అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు, అనిల్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ నాయకులు రామాంజనేయులు, కొత్తమాసు రామకృష్ణ, నిరంజన్, నరేంద్ర, కోటేశ్వరరావు, శ్రీనివాస్, కడియాల నందకుమార్, లక్ష్మీనారాయణ, రామారావు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

పిట్టలవానిపాలెం,జూలై2,ప్రభాతవార్త: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి సత్యానంద్ తెలిపారు.మండల పరిదిలోని మంతెనవారిపాలెం గ్రామంలో



మంగళవారం వ్యవసాయ శాఖ అద్వర్యంలో రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి సత్యానంద్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కేజి కి రూ.5 లపై సబ్సిడీ పై అందిస్తున్న బిపిటి 5204 ఎంటియు 1224,ఎంటియూ1061 వరి విత్తనాలు అన్ని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ పెద్ద వెంకటపతిరాజు మాట్లాడుతూ 2024 25 సంవత్సరానికి పంట సాగుదారుల హక్కు పత్రాలను రెవిన్యూ శాఖ అందిస్తున్నారని అ పత్రాలను ఈ క్రాఫ్ బుకింగ్ చేయడానికి ప్రకృతి వైపరిత్యాల సమయంలో నూ.ధాన్యం అమ్మకాలు సమయంలోనూ ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గోకరాజు వర్మరాజు,మంతెన నరసింహామూర్తిరాజు ,దండు శ్రీనివాసరావు,ఏఐఒ విఏఏ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలించిన అధికారులు

కర్లపాలెం,జూలై2,ప్రభాతవార్త: బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అదేశాల మేరకు కర్లపాలెం గ్రామ పంచాయితి మంచినీటి ఫిల్టర్ బెడ్‌ను ఆర్‌డబ్ల్యూ.ఎస్ డీఈ కె.శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు.గ్రామస్తుల పిర్యాదు మేరకు తాగునీటి కలుషితం కాకుండా తీసుకోవల్సిన చర్యలపై ఆయన



ఏఈ దిలీప్,కర్లపాలెం మెడికల్ అధికారి గోపీనాథ్ ,కార్యదర్శి మోడి శ్రీనివాసరావు తో కలిసి ఫిల్టర్‌బెడ్ వాటర్ ట్యాంక్నుఉ పరిశీలించి కచ్చితంగా తాగునీటిని ఫిల్టర్ చేయాలని క్లోరినేషన్ చేయించాలని వారికి సూచించారు.వారి వెంట పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం: యుటిఎఫ్

కర్లపాలెం,జూలై2,ప్రభాతవార్త: ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం బడి ఈడు గల పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం అని బాపట్ల జిల్లా యూటిఎఫ్ శాఖ కోశాదికారి ఎం.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం కర్లపాలెం యూటిఎఫ్ శాఖ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి కర్లపాలెం యూటిఎఫ్ శాఖ అధ్యక్షులు బి.వి శ్రీనివాస అధ్యక్షత వహించగా ఎం.వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ శాఖ కర్లపాలెం ప్రధాన కార్యదర్శి వైవి నారాయణ



మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలోనూ సామాజిక స్పృహ కల్పించడంలో యూటిఎఫ్ ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటిఎఫ్ ప్రతినిధులు ఈ పోలీస్‌రావు,సిహెచ్ ప్రభాకర్ జి డేవిడ్,ఎం.గణపతిరెడ్డి, టి.శ్రీనివాసరావు, వి,రాఘవేంద్ర,బాబూజిరెడ్డి,పి.ఉషకిరణ్,బి.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాను నియంత్రించాలి: జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణబాబు

పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త: స్టాఫ్ డయేరియా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి ఈ వ్యాధిపట్ల అవగాహన కల్పించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.శ్రావణబాబు కోరారు. మండల పరిధిలోని మన్నవ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అక్కడ సిబ్బందికి సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో బాధ్యతగా రెండు నెలలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు చెప్పారు. జూలై, ఆగస్టు నెలలు ఆషాలు గ్రామములోని ఇంటింటికి తిరుగుతూ, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5సంవత్సరములలోపు పిల్లలను గుర్తించి వారిలో ఎవరికైనా విరోచనములు అవుతుంటే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్



టాబ్లెట్లు ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగాను, కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరారు. మన ప్రాంతంలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కాకుండా ఎంతో బాధ్యతగా ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. స్టాఫ్ డయేరియా కార్యక్రమానికి సంబంధించిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ ఎండి హుస్సేన్, సూపర్‌వైజర్ ఎం.వేణు, హెచ్ఆర్, డిపిఎంఒ, ఎంసీహెచ్‌పిలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## పరకామణిలో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు

పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానంలోని పరకామణిలో కానుకలను లెక్కించేందుకు వెళ్ళారు. సంస్కృత కళాశాలలో విద్యనభ్యసించిన అనంతరం ఉపాధ్యాయులుగా సేవలందించి ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఈ పూర్వ విద్యార్థులు ఉద్యోగ విరమణ చేశాక, శేషజీవితాన్ని సామాజిక సేవ కార్యక్ర మాలకు వినియోగిస్తున్నారు. అందులో భాగంగా టిటిడిలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను లెక్కించేందుకు దేవస్థానం కొంతమం




దికి అవకాశం కల్పిస్తుంది. ఈసారి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థులైన ఎం. కృష్ణకిషోర్, ఎం.వి. సోమేశ్వర్లు, నిమ్మరాజు శ్రీనివాసమూర్తి, అగ్నిహోత్రం శ్రీనివాసమారుతి వున్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము బడిలో సేవలందించామని, విశ్రాంతి తీసుకునే సమయంలో గుడిలో కూడా తాము సేవలందించాలనే ఉద్దేశంతో తాము తిరుమలకు వెళ్ళినట్లు చెప్పారు. ప్రతి వ్యక్తి శేష జీవితాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. తాము నలుగురము కూడా ఆ దేవదేవుని సేవలో పాల్గొనాలనే ఉద్దేశంతో తిరుమలకు వెళ్ళినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ టిటిడి కల్పిస్తున్న ఈ సేవలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు సూచించారు.

## నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడమే ధ్యేయం: ఉప సర్పంచి మున్నంగి సుబ్బారెడ్డి

పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తోందని, అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాయంవారిపాలెం ఉప సర్పంచి మున్నంగి సుబ్బారెడ్డి సూచించారు. మండల పరిధి



మామిళ్ళపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు మంగళవారం వరి విత్తనాలను అందజేశారు. రైతులకు మేలు చేసేందుకు టిడిపి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని చంద్రబాబునాయుడు సద్వినియోగం చేసుకొంటూ వారి సేవకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి భాను, టిడిపి సీనియర్ నాయకుడు సూదా శివ నాగేశ్వరరావు, దోనె రాంబాబు, పొట్టకర్ర సుధాకర్, ఈమని సుధాకరరెడ్డి తదితరులున్నారు.

## రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

చెరుకుపల్లి, జూలై 2 (ప్రభాతవార్త) : రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకులు ఎం.ఆర్.కె.మూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని కామనేని వారిపాలెం గ్రామస్తులు పంట కాల్వ పూడికతీత తొలగింపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌కె మూర్తి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో రైతులకు సాగునీరు దిగువకు వచ్చే విధంగా కాల్వ పూడిక తీత తీయడం జరుగుతుందన్నారు. ప్రొక్లెయిన్‌కు కొబ్బరికాయ కొట్టి పూడిక తీత పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వలగాని సుబ్బారావు, నాగుల నరేంద్ర, పీటా శ్రీనివాసరావు, పీటా వెంకటేశ్వర్లు, కామినేని సుబ్బారావు, బలగాని వెంకటేశ్వరరావు, బొర్రు






శ్రీనివాసరావు, దాసరి స్వాములు, సాంబశివరావు, బెల్లంకొండ చినబాబు, బసవయ్య, వెంకట్రావు, శ్రీకాంత్, హేమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

చెరుకుపల్లి, జూలై 2 ప్రభాతవార్త : ప్రభుత్వం దివ్యాంగుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ దివ్యాంగుల అధ్యక్షుడు కొమ్మూరి రాధాకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు దివ్యాంగుల పెన్షన్ రూ.3వేల నుండి రూ.6పెంపు సందర్భంగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, అనగాని సత్యప్రసాద్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ దివ్యాంగులకు నూరు శాతం పెన్షన్ పెంపును తాము హర్షిస్తున్నామన్నారు. అలాగే పూర్తిగా మంచాన పడ్డన వారికి గత ప్రభుత్వం రూ.5వేలు ఇస్తే టిడిపి ప్రభుత్వం రూ.15వేలు ఇవ్వడం పట్ల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ దివ్యాంగుల సెక్రటరీ మంచాల స్టాలిన్, గోనుగుట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు మల్లాది రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, విస్సంశెట్టి శ్రీనివాసరావు, జి.శ్రీను, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## నేటి నుండి తెనాలిలో శ్రీసీతారామ గాన సభ సంగీతోత్సవాలు

తెనాలి, జూలై 2, ప్రభాతవార్త : శాస్త్రీయ సంగీతానికి తెనాలి ప్రాంతానికి శ్రీసీతారామ గాన సభ ద్వారా ఒక అనుబంధాన్ని ఏర్పరచ్చిన నారుమంచి సుబ్బారావు ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకువెళుతూ ఈనెల 3,4,5తేదీల్లో శ్రీసీతారామ గాన సభ శాస్త్రీయ సంగీత ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి దుర్భాహరిబాబు శాస్త్రి పేర్కొన్నారు.



మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో హరిబాబు శాస్త్రి మాట్లాడుతూ కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ పంక్షన్ హాల్ వేదికగా సంగీత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం6.30గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. తొలిరోజు హైదరాబాద్ సంగీత విద్వాంసురాలు ఎం.వి.కమలారమణి గాత్ర కచేరి, 4వ తేది హైదరాబాద్ సంగీత విద్వాంసులు వైద్యనాథన్ బాలసుబ్రమణ్యం గాత్ర కచేరి, 5వ తేది గుంటూరుకు చెందిన ప్రముఖ హరికథ బాగవతార్ ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి భాగవతారుచే భక్త రామదాసు హరికథ గానం ఉంటుందన్నారు. యావన్మంది శాస్త్రీయ సంగీతాభిమానులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పిరాట్ల రమణి, మృంద విధ్వాంసులు కె.వి.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ పరిధిలో గంజాయి విక్రేతల అరెస్టు -రూ.22వేలు విలువైన గంజాయి స్వాధీనం: డిఎస్పీ రమేష్

తెనాలి, జూలై 2, ప్రభాతవార్త : యువతలోని చైతన్యాన్ని నిర్వీర్యం చేసే గంజాయి వినియోగం అత్యంత ప్రమాదకరమని తెలిసినా యువత అందుకు బానిసలై గంజాయి విక్రయ దారుల వ్యాపారులకు తోడ్పడుతున్నారని ఈ విషయంలో రాష్ట్ర మంత్రి తెనాలి ప్రాంతంలో గంజాయి విక్రయాలు నియంత్రించేందుకు ఇచ్చిన ప్రోత్సాహం నేపథ్యంలో ఇప్పటి వరకు తెనాలిలో 55మందిని



అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని మరలా గంజాయి విక్రయిస్తూ ఆరురుగు ముఠా త్రీటౌన్ పోలీసుల నిఘాలో పట్టుబడ్డారని తెనాలి డిఎస్పీ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయి విక్రయ దారుల వివరాలను డిఎస్పీ రమేష్ వెల్లడించారు. పట్టణానికి చెందిన అంగిరేకుల గంగాధరరావు (గంగానమ్మపేట), పల్లెకొండ దుర్గాప్రసాద్ (కఠెవరం), గడ్డం ప్రసాద్ (చెంచుపేట), షేక్ సైఫా (కొలకలూరు), అరవపల్లి భువనేశ్వర్ (ఐతానగర్), జనవరపు తేజ (యడ్ల లింగయ్యకాలనీ)వీరందరూ చెంచుపేట ఉడా కాలనీలో గంజాయి విక్రయాలు చేస్తున్నట్లుగా సమాచారం లభించడంతో త్రీటౌన్ సిఐ రమేష్‌బాబు అత్యంత చాకచక్యంగా వారిని వలపన్ని అదుపులోకి తీసుకున్నారని వారి వద్ద నుండి చిన్న పొట్లాలుగా ఉన్న కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయ దారులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు 55మందిని రిమాండ్‌కు పంపినట్లు డిఎస్పీ తెలిపారు. గంజాయి విక్రయ దారులను ఉపేక్షించబోమని, అటువంటి సమాచారం ఎవరి వద్ద ఉన్నా పోలీసు శాఖకు సహకరించాలని వారి వివరాలు గుప్తంగా ఉంచడం జరుగుతుందని డిఎస్పీ రమేష్ తెలిపారు. సమావేశంలో సిఐ రమేష్‌బాబుతో పాటు ఎస్ఐ హైదర్ ఆలీ, పిసిలు టి.మురళీ, జి.శ్రీనివాసరావు, జి.నరేంద్ర, తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఛైర్‌పర్సన్ కుటుంబసభ్యులపై పోలీసులకు ఫిర్యాదు

సత్తెనపల్లి, జూలై 2 ప్రభాతవార్త : మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త చలంచర్ల సాంబశివరావుపై కేదారి వెంకట్రావు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో గత 20 సంవత్సరాల నుండి సత్తెనపల్లిలో ఉంటున్నానని, ఎనిమిది సంవత్సరాలుగా బిల్డర్‌గా జీవనం సాగిస్తున్నానన్నారు. పట్టణంలో ఇల్లు నిర్మించి విక్రయిస్తుండేవాడినని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి మున్సిపల్ ఛైర్మన్ భర్త చలంచర్ల సాంబశివరావు తాను ఏ నిర్మాణం చేపట్టినా లంచం ఇవ్వాలని బెదిరించేవారన్నారు. కట్టిన ఇళ్ళను కూల్చివేస్తానని, చంపుతానని బెదిరించారని తెలిపారు. ఆయన నుండి తనకు రక్షణ కల్పించాలని, మోసం చేసి తీసుకున్న డబ్బులు తిరిగి ఇప్పించాలని కేదారి వెంకట్రావు ఈ సందర్భంగా పోలీసులను కోరారు.

## పంటసాగు హక్కు పత్రాలపై అవగాహన

సత్తెనపల్లి, జూలై 2 ప్రభాతవార్త : మండలంలోని నందిగామ గ్రామంలో పంటసాగు హక్కు పత్రాలపై రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, వ్యవసాయ అధికారి మురళీ, శ్రీధర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌలు రైతులు సాగు పత్రాలు తీసుకోవాలన్నారు. విత్తనాల సబ్సిడీ, పంట నష్టపరిహారం, భీమా పొందాలన్నారు. పంటసాగు హక్కుపత్రం పంట కాలపరిమితి వరకు మాత్రమే ఉంటుందన్నారు.

## రైతులు ఉపాధిహామీ జాబ్ కార్డులు కలిగి ఉండాలి

రాజుపాలెం, జూలై 2 ప్రభాతవార్త : రైతులు ఉపాధిహామీ జాబ్ కార్డులు కలిగి ఉండాలని, దీని వలన పండ్ల తోటలు వేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎంపిడిఓ ఎన్.రామకృష్ణప్రసాద్ స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ ఐదు ఎకరాలలోపు పొలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులన్నారు. 17 రకాల పండ్ల తోటలు ఇస్తామన్నారు. మామిడి, జీడి మామిడి, బత్తాయి, కొబ్బరి, మునగ, సపోట, దానిమ్మ, డ్రాగన్‌ఫ్రూట్, నేరేడు, అంజూరా తదితర పండ్ల తోటల రకాలను సాగు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి ఉన్న లబ్దిదారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపిఓను సంప్రదించాలన్నారు.

## డిజిపికి శుభాకాంక్షలు తెలిపిన అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు

పెదకూరపాడు, జూలై 2 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏపి డిజిపి ద్వారకా తిరుమలరావును మంగళవారం అఖిలభారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన డిజిపికి పుష్పగుచ్చం అందజేసి



శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీరాంజనేయులు మాట్లాడుతూ డిజిపి ద్వారకా తిరుమలరావు ఏ పదవిలో పని చేసినా ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. ఏపిఎస్ఆర్టీసీలో ఉద్యోగుల మన్ననలు పొందారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## మొక్కలు నాటిన బిజెపి నేతలు

పెదకూరపాడు,జూలై 2 ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్రమోడీ, ఏపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు అమ్మకు ఒక మొక్కను సమర్పణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అమరావతిలో రాష్ట్ర ఎంపిపిల సంఘం అధ్యక్షులు, అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు, ఎంపిడిఓ గుంజి రాణి,



అమరావతి మండల బిజెపి అధ్యక్షులు మేకల వెంకటేశ్వరరావులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హుండీల లెక్కింపు

పెదకూరపాడు, జూలై 2 ప్రభాతవార్త : అమరావతిలోని పంచ ఆరామ క్షేత్రాలలో ప్రప్రదమ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించారు.



రూ.22 లక్షల 77 వేల 515 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి వేమూరి గోపి తెలిపారు. గత నాలుగు నెలల కాలం పాటు భక్తులు శ్రీ స్వామివారికి సమర్పించిన ప్రధాన హుండీల ద్వారా కానుకలు 21 లక్షల 10 వేల 619 లు, అన్నదానం హుండీల ద్వారా 1 లక్ష 66 వేల 896లు వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ కార్య నిర్వహణాధికారి తెలిపారు. ఈ హుండీల ఆదాయం గత 120 రోజులకు గాను వచ్చినట్లు ఆయన తెలిపారు.

# 'విరాజి' టైటిల్ రిలీజ్

ఇటీవల 'నింద' మూవీలో మంచి సక్సెస్ అందుకున్న హీరో వరుణ్ సందేశ్ తన కొత్త సినిమా 'విరాజి'తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు. ఈ చిత్రాన్ని మహా మూవీస్‌తో కలిసి ఎమ్3 మీడియా బ్యానర్‌పై మహేంద్ర నాత్ కూండ్ల నిర్మిస్తున్నారు. విరాజి చిత్రంతో ఆద్యంత్ హర్ష దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా



ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 2న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ రోజు విరాజి సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ, విరాజి చాలా మంచి ట్రైలర్. వరుణ్ సందేశ్ ఇప్పటిదాకా ఎన్నో మంచి మూవీస్ చేశారు. హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆయనను కొత్త అవతారంలో చూపించే చిత్రమిది. మేము కొత్తవాళ్లుగా ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నటి ప్రమోదిని మాట్లాడుతూ, విరాజి ఎంత మంచి పేరో సినిమా కూడా అంతే బాగుంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. సినిమా కంప్లీట్ అయ్యింది అన్నారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, విరాజి కథ చెప్పేందుకు హర్ష నా దగ్గరకు వచ్చాడు. ఫస్టాఫ్ వింటున్నప్పుడు పదినిమిషాల తర్వాత కథ ఇలా ఉంటుందని గెస్ చేశాను. సెకండ్ ఆఫ్ వచ్చేసరికి గూస్ బంప్స్ వచ్చాయి. కథ బాగుందని హర్షకు చెప్పాను ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యా. నటుడు కారుమంచి మాట్లాడుతూ, మా మూవీకి డైరెక్టర్ హర్ష విరాజి అనే తెలుగు టైటిల్ పేరు పెట్టారు. ఈ సినిమాలో నేను నటించాలని పట్టుబట్టి మరీ తీసుకొచ్చాడు హర్ష. వరుణ్ సందేశ్‌తో సినిమా చేయడం హ్యాపీగా ఉంది. ఈ నెల 10వ తేదీన విరాజి ఫస్ట్‌లుక్ రిలీజ్ చేస్తాం. మీరు చూడగానే సర్‌ప్రైజ్ అవుతారు అన్నారు. నటి ఫణి మాట్లాడుతూ, నేను యాంకర్ టేల్స్ అనే మూవీ చేశాను. విరాజి నాకు రెండో సినిమా. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు హర్ష, నిర్మాత మహేంద్రకి థ్యాంక్స్ చెబుతున్నా. మ్యూజిక్ డైరెక్టర్ ఎబినెజర్‌పాల్ (ఎబీ) మాట్లాడుతూ, విరాజి సినిమా కోసం ప్రొడ్యూసర్ మహేంద్ర, డైరెక్టర్ హర్ష నన్ను అప్రోచ్ అయ్యారు. ఈ మూవీకి మ్యూజిక్ చేసేందుకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు బీజీఎం కోసం 45డేస్ వర్క్ చేశాం. సినిమా మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది అన్నారు. దర్శకుడు ఆద్యంత్ హర్ష మాట్లాడుతూ, విరాజి దర్శకుడిగా నా మొదటి సినిమా. ఇది మా సినిమా ఫస్ట్ ప్రమోషనల్ ఈవెంట్ విరాజి సినిమా కోసం నేను ఇద్దరు వ్యక్తులకు థ్యాంక్స్ చెప్పాలి. ఒక మూవీ ప్రాజెక్ట్ హెడ్ సుకుమార్‌కిన్నెర. ఆయన కథ విని ప్రొడ్యూసర్ మహేంద్ర దగ్గరకు తీసుకెళ్లారు. వరుణ్ సందేశ్ చొరవగా విరాజి మూవీ చేశారు. త్వరలో రివీల్ చేసేమామూవీ ఫస్ట్‌లుక్ విడుదలకు వస్తుంది.

# 'భారతీయుడు2' 'క్యాలెండర్..' లిరికల్ సాంగ్

'పాలపుంతల్లో వాలి
– జంట మేఘుల్లో తేలి
భూమితో పనిలేకుండా – గడిపేద్దామా!
వెన్నెల మాటలు కొన్ని – చుక్కల ముద్దులు కొన్ని
దేవుడి నవ్వులు కొన్ని కలిపేద్దామా..'

అంటూ చిన్నది కొంటెగా పాడితే మగవాడు మామూలుగా ఉండగలడా ! అసలు తన అంద చందాల గురించి ఇంత అందంగా ..వన్నెంచి చిన్నది ఎవరు.. ఎవరితో ఆడి పాడుతుందనే విషయం తెలియాలంటే 'ఇండియన్ 2' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థ దక్కించుకున్నాయి. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ఇండియన్ 2 ఇంట్రో గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. 28 ఏళ్ల ముందు భారతీయుడు చిత్రంతో బాక్సాఫీస్ సెన్సేషన్ క్రియేట్ చేసిన కమల్‌హాసన్, శంకర్ కాంబోలో వస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు2' ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరిలోనూ ఆసక్తి పెరిగిపోతుంది. ఈ తరుణంలో మేకర్స్ ఈ సినిమా నుంచి 'క్యాలెండర్' సాంగ్‌ను విడుదల చేశారు. ఆసక్తికరమైన విషయమేమంటే ప్రముఖ దక్షిణాఫ్రికా మోడల్, 2017లో మిస్ యూనివర్స్ విజేత డెమి-లీ టెబో ఈ పాటలో నటించటం. ఇంక శంకర్ మేకింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన స్టైల్లో పాటలోని ప్రతి సన్నివేశాన్ని గ్లామర్‌గానే కాదు, వావ్ అనిపించేంత గొప్పగా చిత్రీకరించారని చూస్తుంటేనే అర్థమవుతుంది. ఈ పాటను సిల్వర్ స్క్రీన్‌పై చూస్తే ఆ ఫీల్ మరోలా ఉంటుందనటంలో సందేహం లేదు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తోన్న భారతీయుడు 2చిత్రంలో క్యాలెండర్ సాంగ్ లిరికల్ వీడియో సాంగ్‌ను చంద్రబోస్ రాయగా శ్రావణ భార్గవి ఆలపించారు. సేనాపతిగా మరోసారి కమల్‌హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందించగా, ఎ. శ్రీకరప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి. ముత్తురాజ్ వర్క్ చేశారు. బి. జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీశరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్ ప్లే అందించారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ రూపొందిస్తోన్న భారీ బడ్జెట్‌తో 'భారతీయుడు2'లో క్రియేటివ్ బ్రిలియన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఇది సినిమా ప్రపంచంలో ఓ సరికొత్త మైలురాయిని క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది. సినిమా చూసే ప్రేక్షకుల్లో గొప్ప ఆలోచన రేకెత్తించేలా సినిమాలు చేస్తూ తనఅభిరుచిని చాటుకుంటున్న లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ జులై 12న ఇండియన్2 పేరుతో తమిళంలో, భారతీయుడు2 పేరుతోతెలుగు, హిందుస్థానీ పేరుతో హిందీలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'నిన్ను వదలను'

లియుబా పామ్, కుష్బూ జైన్ ముఖ్యపాత్రల్లో యూవీటి హాలీవుడ్ స్టూడియో (యూఎస్ఏ), శ్రేయప్రొడక్షన్స్ బ్యానర్ సంయుక్తంగా అశోక్‌కుల్లర్, నిర్మాతగా దేవేంద్రనెగి సహ నిర్మాతగా షిరాజ్ మెహది దర్శకత్వంలో వస్తున్న సినిమా నిన్ను వదలను. గంగాధర్, వైజాగ్ షరీఫ్, వైజాగ్ రవితేజ, అజయ్, అనంత్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. గోవా హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగే ఈ సినిమా హర్రర్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉండబోతుంది. లియుబా పామ్ రష్యాలో పుట్టి పెరిగారు. ఆమె ఒక సింగర్, ప్రొడ్యూసర్ కూడా. రష్యాలో సేవ్ ద చిల్డ్రన్ అని ఒక డాక్యుమెంటరీ ఫిలింకి నిర్మాతగా, లవ్ ఓవర్ ఈవిల్ అనే టీవీ సిరీస్‌కి రైటర్, నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పుడు స్ట్రేట్ తెలుగులో నిన్ను వదలను అనే హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాతో మన ముందుకు వస్తున్నారు. నటీనటులు: లియుబా పామ్, కుష్బూజైన్, గంగాధర్, వైజాగ్‌షరీఫ్, వైజాగ్ రవితేజ, అజయ్, అనంత్. టెక్నీషియన్స్: బ్యానర్: యు వీ టి హాలీవుడ్ స్టూడియో (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్, నిర్మాత: అశోక్‌కుల్లర్, సహ నిర్మాత: దేవేంద్ర నెగి, కెమెరామెన్: ప్రవీణ్‌కొమరి, ఎడిటర్: కే. ప్రభు, డిఐ:శ్రీ, కొరియోగ్రాఫర్: సాయి రాజు, యాక్షన్ : షాపులిన్ మల్లేష్.



# ఫస్ట్ లుక్ 'జనక అయితే గనక'

తెలుగు సినీ ప్రేక్షకులకు వైవిధ్యమైన సినిమాలను అందిస్తూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తున్న నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్. ఈ బ్యానర్‌పై వచ్చిన బలగం ఎంత సెన్సేషనల్ సక్సెస్‌ను సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. లవ్‌మీ వంటి డిఫరెంట్ తర్వాత ఈ బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'జనక అయితే గనక' శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటిస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనింగ్ కోర్టు డ్రామా ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌ను గమనిస్తే.. సినిమా టైటిల్ ఉన్న పలకను పట్టుకున్న హీరో సుహాస్ దాన్ని ఓరగా ఓ కంటితో చూస్తున్నారు. ఇంకా పోస్టర్‌లో న్యాయదేవత, బొమ్మ, చిన్నపిల్లలకు సంబంధించిన స్కూల్ బ్యాగ్, స్కూల్ బస్, టెడ్డీబేర్ బొమ్మలను గమనించవచ్చు. హీరోగా వరుస విజయాలను అందుకుంటున్న సుహాస్ మరోసారి 'జనక అయితే గనక' వంటి డిఫరెంట్ మూవీతో అలరించటానికి సిద్ధమవుతున్నారు. సాయిశ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి విజయ్‌బుల్గానిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.




# 'ది ఇండియా హౌస్' టైటిల్ ఖరారు


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ థియేటర్లలో నేచురల్ హైస్ ఇచ్చే పాత్ బ్రేకింగ్ చిత్రాలను నిర్మించడానికి ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి అడుగుపెడుతున్నారు. 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌పై రూపొందనున్న సినిమాలకు యూవీ క్రియేషన్స్ విక్రమ్ రెడ్డి ప్రొడక్షన్ పార్ట్నర్. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ది కశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 వంటి సెన్సేషనల్ చిత్రాలను రూపొందించడంలో పేరుగాంచిన నిర్మాణ సంస్థ, మరో సంచలనాత్మక చిత్రం ది ఢిల్లీ ఫైల్స్ నిర్మాణ భాగస్వామిగా ఉంది. గతంలో కార్తికేయ 2 కోసం విజనరీ ప్రొడ్యూసర్‌గా ప్రశంసలు అందుకున్న అభిషేక్ అగర్వాల్‌తో కలిసి పని చేసిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్, గ్లోబల్ ఫోర్స్‌గా పేరు పొంది, దేశం గర్వించేలా చేసిన రామ్ చరణ్‌తో చేతులు కలిపారు. రామ్ వంశీకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ 'ది ఇండియా హౌస్'. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తమ ప్రతిష్టాత్మక చిత్రం 'ది ఇండియా హౌస్' ప్రారంభమైనట్లు మేకర్‌నస అనౌన్స్ చేశారు. 1905 బ్యాక్ డ్రాప్‌లో లవ్, రెవెల్యూషన్ థీంని ఎక్స్ ఫ్లోర్ చేసే ఈ పీరియడ్ డ్రామా కోర్ టీం సమక్షంలో హంపిలోని విరూపాక్ష దేవాలయంలో గ్రాండ్‌గా పూజా కార్యక్రమం జరిగింది. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాలో పని చేస్తున్నారు. కెమరూన్ బ్రైసన్ డివొపి కాగా, విశాల్ అబానీ ప్రొడక్షన్ డిజైనర్ చేశారు. ఈ ఎపిక్ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు. నటీనటులు: నిఖిల్‌సిద్ధార్థ్, సాయి మంజ్రే కర్, అనుపమ్ ఖేర్.






# 'భజే వాయు వేగం' స్ట్రీమింగ్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన 'భజే వాయు వేగం'



సినిమా జూన్ 28 నుంచి నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. నెట్ ఫ్లిక్స్‌లో ఈ సినిమా బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. అతి తక్కువ టైమ్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం టాప్2లో 'భజే వాయు వేగం' సినిమా నెట్ ఫ్లిక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. 'భజే వాయు వేగం' సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్‌కుమార్ రాజు.పి.కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. థియేటర్స్‌లో మంచి సక్సెస్ అందుకున్న 'భజే వాయువేగం' ఇప్పుడు నెట్ ఫ్లిక్స్‌లోనూ అదే సక్సెస్ రిపీట్ చేస్తోంది. నటీనటులు – కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్యమీనన్, రాహుల్‌టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ మాటలు: మధుశ్రీనివాస్, ఆర్ట్: గాంధీ నడికుడికల్, ఎడిటర్: సత్యజి, సినిమాటోగ్రఫీ: ఆర్.డి. రాజశేఖర్.

# 'డార్లింగ్' రాహిరే సాంగ్ లాంచ్

ప్రియదర్శి, నభానటేష్ లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్' అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. విడుదలకు ముందే సినిమా స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రొమోలతో పాజిటివ్ ఇంప్రెషన్ కలిగించింది. ఫ్రస్టేటెడ్ యాంథమ్‌గా ప్రమోట్ చేసిన ఫస్ట్ సింగిల్ సూపర్ హిట్ అయింది. మేకర్స్ సెకండ్ సింగిల్ – రాహిరే సాంగ్‌ని లాంచ్ చేశారు. ఫస్ట్ సింగిల్ ఫ్రస్టేటెడ్ యాంథమ్ ఐతే, రాహిరే ఏంజాయ్ బుల్ మెలోడీ. ఇది సోలో అడ్వెంచర్‌కి సౌండ్ ట్రాక్. సాంగ్ నభా నటేష్‌ను సోలో ట్రిప్‌లో ప్రజెంట్ చేస్తోంది. ఆమె ఇండియాలోని వివిధ ప్రదేశాలను ఎక్స్ ఫ్లోర్ చేస్తూ, బెస్ట్ మెమోరీస్‌ని ఎక్స్‌పీరియన్స్ చేస్తుంది. ఈ జర్నీని సినిమాటోగ్రాఫర్ నరేష్ రామదురై అందంగా చిత్రీకరించారు. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఈ పాటలో నభానటేష్ సూపర్ కూల్‌గా కనిపించింది. కాసర్ల శ్యామ్ లిరిక్స్ క్యాచీగా వున్నాయి. కపిల్ కపిలన్ అద్భుతంగా పాటని ఆలపించారు. ఫస్ట్ సాంగ్ లానే రాహే రే కూడా ఇన్స్టెంట్ హిట్‌గా నిలిచింది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. హేమంత్ డైలాగ్స్ రాయగా, లవ్‌టుడే ఫేం ప్రదీప్ ఇ రాఘవ్ ఎడిట్ చేస్తున్నారు. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్. 'డార్లింగ్' మూవీ జులై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. నటీనటులు : ప్రియదర్శి, నభానటేష్, బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్యనాగళ్ల తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన – దర్శకత్వం: అశ్విన్‌రామ్, నిర్మాతలు: కె. నిరంజన్‌రెడ్డి, చైతన్య, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: వివేక్‌సాగర్, డీవోపీ: నరేష్‌రామదురై, ఎడిటర్: ప్రదీప్ ఇ రాఘవ, డైలాగ్స్: హేమంత్, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచర్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సీతారామ్ వై, లిరిక్స్: కాసర్లశ్యామ్, కొరియోగ్రాఫర్: విజయ్‌పోలాకి, ఈశ్వర్‌పెంటి, ప్రాజెక్ట్ కన్సల్టెంట్: సన్నీ బాండ్, కాస్ట్యూమ్ డిజైనర్స్: పూర్ణిమా రామస్వామి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ :ప్రకాష్ రెడ్డిపన్నాల.



# 'డబుల్ ఇస్మార్ట్' నుంచి స్టెప్పామార్ పాట

ఉస్తాద్ రామ్ పోతినేనిన్, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ 'డబుల్ ఇస్మార్ట్' హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ ప్రాజెక్ట్, మచ్ ఎవైటెడ్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాధ్, ఛార్మి నిర్మించారు. ఈ సినిమా ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. దేశవ్యాప్తంగా ఈ చిత్రాన్ని దూకుడుగా ప్రమోట్ చేయాలని మేకర్స్ చూస్తున్నారు. టీజర్‌కు సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చిన తర్వాత టీం ఇప్పుడు ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్‌తో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించింది. స్టెప్పా మార్ ట్రూలీ మాస్ డాన్స్, రిథమ్, హై ఎనర్జీని సెలబ్రేట్ చేసుకునే సాంగ్. ఉస్తాద్ రామ్ పోతినేని అద్భుతమైన పెర్ఫార్మెన్స్, పూరిజగన్నాధ్ స్టైలిష్ టేక్ విజువల్ మాస్ ఫీస్ట్‌లా ఉంది. వోకల్స్, లిరిక్స్ లిజనర్స్‌కి గొప్ప ఉత్సాహాన్ని ఇచ్చాయి. మణిశర్మ కంపోజ్ చేసిన స్టెప్పా మార్ ఇన్స్టంట్ చార్ట్‌బస్టర్, ఇది మ్యూజిక్ ప్రమోషన్‌లను అద్భుతంగా ప్రారంభించింది. భాస్కర భట్ల సాహిత్యం హీరో వైబ్‌ని గొప్పగా వర్ణిస్తుంది. ప్రతి ఒక్కరికీ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతుంది. అనురాగ్ కులకర్ణి, సాహితీ తమ డైనమిక్ వోకల్స్‌తో సాంగ్‌కి మాస్ టచ్ జోడించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అద్భుతమైన మూమెంట్స్‌తో మరొక హైలైట్, ఇందులో రామ్ పోతినేని డ్యాన్స్ మూమెంట్స్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేశాయి. పవర్ ఫుల్ విజువల్స్, డైనమిక్ కెమెరా వర్క్ సాంగ్‌ని మరింత ఎలివేట్ చేసి మస్ట్ వాచ్‌గా నిలిపాయి. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటించగా, కావ్య థాపర్ హీరోయిన్. దేశవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్ ట్రూ మాస్ ఎసెన్స్‌ని క్యాప్చర్ చేసేలా బిగ్ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య థాపర్, అలీ, గెటల్ శ్రీను తదితరులు. రచన, దర్శకత్వం: పూరి జగన్నాధ్, నిర్మాతలు: పూరి జగన్నాధ్, ఛార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, సిఇఒ: విష్, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్‌కెనాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్.




3-7pg5.qxd:3-7pg5.qxd 01/01/01 6:20 AM Page 1



# నీట్ అవకతవకలపై పార్లమెంటులో చర్చించాల్సిందే

## ప్రధాని మోడీకి లేఖ రాసిన రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జులై 2:** నీట్ యుజి పరీక్షల్లో జరిగిన అవకతవకలపై చర్చలు జరపాలని ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీకి లేఖరాసారు. ఓపక్క సిబిఐ నీట్ యుజి అవకతవకలపై దర్యాప్తును ముమ్మరం చేసింది. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టు చేసింది. బీహార్ పోలీసులు ఈసందర్భంగా తన కుమారుడి విజయంకోసం ఒక బీహార్ వైద్యుడు నాలుగు లక్షల రూపాయలు పరీక్ష జవాబుపత్రం తయారీదారుకు చెల్లించినట్లు గుర్తించారు. భారీ ఎత్తున జరిగిన అవకతవకలపై మూడో తేదీనే చర్చించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. 24 లక్షలమంది నీట్ అభ్యర్థుల ఆకాంక్షల మేరకు తాము చర్చను కోరుతున్నామని, వీరందరికీ ఎన్డీయే ప్రభుత్వం జవాబుదారీ అని ఆయన అన్నారు. మీనేతృత్వంలోనే చర్చ జరగాలన్నది అభ్యర్థుల అభిమతమని అన్నారు. 18వ లోక్‌సభ మొదటి సెషన్ జరుగుతోందని, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చ వెనువెంటనే నీట్ యుజి అవకతవకలపై చర్చలు జరిపించాలని కోరారు. ఇప్పటికే ఇండియా కూటమి తరపున తాము అనేక సార్లు నీట్ యుజిపై చర్చ జరగాలని పట్టుబడుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పును తెలుసుకుని చర్చకు రావాలని కోరారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షలో వెల్లువెత్తిన అవకతవకలపై సిబిఐ తన దర్యాప్తు ముమ్మరంచేసింది. ఐదు రాష్ట్రాల్లో కేసులునమోదు చేసారు. బీహార్, రాజస్థాన్, గుజరాత్‌లలో కూడా కేసులు నమోదయ్యాయి. సిబిఐ మొత్తం ఐదురాష్ట్రాల్లోని కేసులను స్వాధీనంచేసుకుని తన సొంత ఎఫ్‌ఐఆర్‌ను నమదోఉచేసింది. మొత్తం ఆరుకేసులు నీట్‌పరీక్షకు సంబంధించి నమోదయ్యాయి. విద్యాశాఖ సిబిఐకు లేఖరాసిని తర్వాతనే ఏజెన్సీ దర్యాప్తు చేపట్టింది. ఇప్పటి వరకూ ఆరుగురిని అరెస్టుచేసింది. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌లోని ఒయాసిస్ స్కూలులో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్ ఇద్దరినీ సిబిఐ అరెస్టు చేసింది. గుజరాత్‌లోని జెజలారామ్ స్కూలు యజమాని, ఒక జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు. పరీక్షలో పాస్ చేయించేందుకు జలంరామ్ స్కూలు యజమాని పది లక్షలు చొప్పున అభ్యర్థుల నుంచి డిమాండ్ చేసారు. అలాగే ప్రయాగ రాజ్ నైనీ ప్రాంతంలో ఒక వైద్యుడు తన కుమారుడిని గట్టెక్కించేందుకు నాలుగు లక్షల రూపాయలు చెల్లించినట్లు అంగీకరించాడు. ప్రస్తుతం వీరిద్దరూ కూడా పరారీలో ఉన్నారు.



# ఆరు పైసలు క్షీణించిన రూపాయి

## డాలర్ వర్సెస్ రూపాయి 83.50

**ముంబయి,జులై 2:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించాయి. మంగళవారం రూపాయి విలువలు 83.50గా కొనసాగాయి. విదేశీ మార్కెట్‌లో డాలర్ కొంతమేర పటిష్టంకావడంతో రూపాయి విలువలు క్షీణించాయి. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ముడిచమురు ధరలపైనా ప్రభావంచూపించాయి. దేశీయ ఈక్విటీలు, విదేశీ ఫండ్ సంస్థలనుంచి పెట్టుబడులు వెనక్కిమళ్లడం, ఇన్వెస్టర్ సెంటిమెంట్లు, విదేశీ ట్రేడింగ్‌కూడా డాలర్‌పైనే ఎక్కువ జరగడంతో రూపాయి విలువలపై ప్రభావం చూపించినట్లు తేలింది. ఇంటర్ బ్యాంకు విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో స్థానిక రూపాయి డాలరుకు 83.51వద్ద ప్రారంభం అయింది. ఇంట్రాడేలో 83.47గా నమోదయింది. ఆ తర్వాత 83.56వద్దస్థిరపడింది. చివరకు ట్రేడింగ్‌ముగిసేసమయానికి ఆరుపైసలు క్షీణించి 83.50గా నడిచింది. సోమవారం కూడా రూపాయి 83.44 వద్ద ముగిసింది. అంటే పది పైసలు క్షీణించినట్లు ఫోరెక్స్‌ట్రేడర్లు చెప్పారు. ముడిచమురుధరలపరంగా డాలర్ మరింత పటిష్టం కావడంతో రూపాయి క్షీణత మరింత ఉంటుందని అంచనావేసారు. విదేశీ పెట్టుబడులు ఈక్విటీఫండ్ మార్కెట్లలోకి వస్తే కొంత మేర రూపాయి పటిష్టం అవుతుందని, రానున్న రోజుల్లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.20నుంచి 83.75 మధ్యలోట్రేడ్ కావచ్చని బిఎన్‌పి పరిబాస్ ఫోరెక్స్ విశ్లేషకుడు అనూజ్ చౌదరి అన్నారు. ఆరు విదేశీ కరెన్సీలతో పోలిస్తే డాలరు కొంతమేర 0.09శాతం పెరిగింది. ఇక బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్లు 0.76 శాతం పెరిగి బ్యారెల్‌కు 87.26 డాలర్లుగా నడిచింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్యాపిటల్ మార్కెట్లలో ఎక్కువ అమ్మకాలకే మొగ్గుచూపించారు. 426.03కోట్ల విలువైన షేర్లను అమ్ముకున్నారు.

# కుష్వాహాకు రాజ్యసభ ఆఫర్..

## ఆర్‌ఎల్‌ఎఫ్ నేతకు ఎన్డీయే పక్షాల బంపరాఫర్



**పాట్నా,జులై 2:** జెడియుమాజీ సీనియర్ నేత ప్రస్తుత రాష్ట్రీయలోక్‌మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే రాజ్యసభ సభ్యునిగా ఎంపికచేస్తోంది. వచ్చే 2025 అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలన్నీ కూడా బీహార్‌లో అత్యధికంగా ఉన్న కుష్వాహ్ ఓటు బ్యాంకును చేజిక్కించుకునేందుకు ఇపుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే గ్యాలం వేస్తోందని తెలుస్తోంది. వాస్తవానికి ముందు ఆర్జేడీ ఎమ్మెల్సీపై అనర్హత వేటు పడిన తర్వాత ఆస్థానం ఆర్‌ఎల్‌ఎఫ్‌కు కేటాయిస్తారని భావించారు. అయితే కేంద్ర మంత్రిగాపనిచేసిన అనుభవం ఉండటంతో కుష్వాహాను రాజ్యసభకు ఎంపికచేస్తున్నట్లు తేలింది. ఇదిలా ఉంటే మరో జెడియుసీనియర్ నాయకుడు భగవాన్‌సింగ్ కుష్వాహ్ మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నిక కోసం తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఉప ముఖ్య మంత్రులు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థి వెంట ఉన్నారు. గడచిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో జరిగిన సీట్ల పంపకంలో కుష్వాహ్ పోటీచేసినా ఓటమి పాలయ్యారు. అయితే ఆర్‌ఎల్‌ఎం చీఫ్ మీడియాతో మాట్లాడుతూ తనను రాజ్యసభకు పంపిస్తున్నట్లు ఎన్డీయే భాగస్వాములు చెప్పారని వెల్లడించారు. బిజెపి, నితీష్‌జీ, మాంఝిజి, చిరాగ్‌పాశ్వాన్‌జీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడచిన ఏడాదిగా ఆయన జెడియు నుంచి వైదొలగడమే కాకుండా ఎమ్మెల్సీ స్థానా నికి కూడా రాజీనామా చేసారు. ఇపుడు మీసా భారతి లోక్‌సభకు రావడంతోను, వివేక్‌ఠాకూర్ కూడా బిజెపినుంచి లోక్‌సభకు రావడంతో ఉప ఎన్నికలు అనివార్యం అవుతు న్నాయి. అందు వల్లనే ఇపుడు కుష్వాహ్ తనకు రాజ్యసభ ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉంటే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, రాంబలిసింగ్ చంద్ర వంశిపై అనర్హత వేటు వేసారు. అదటుంచితే ఈసారి ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఆర్జేడి ఎవ్వరినీ పోటీ పెట్టకపోవడం విశేషం. మంగళవారం ఎమ్మెల్సీ నామినేషన్ల దాఖలుకు చివరిరోజుకాగా ఉపసంహరణ కూడా శుక్రవారం చివరిరోజు. ఓటింగ్ ఈనెల 12వ తేదీ జరుగుతుంది.

# నెదర్లాండ్స్ ప్రధానిగా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్

## డిక్ స్కూఫ్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం



**హేగ్(నెదర్లాండ్స్), జులై 2:** డచ్ నిఘా వ్యవస్థ మాజీ చీఫ్ డిక్ స్కూఫ్ నెదర్లాండ్స్ ప్రధాన మంత్రిగా మంగళవారం ప్రమాణస్వీకారం చేసారు. గతంలో ఎన్నడూలేనంతగా కఠినమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థి విధానాలను అమలు చేస్తామని ప్రకటించారు. 67 ఏళ్ల డిక్ స్కూఫ్ ప్రస్తుత ప్రధాని మార్క్ రూట్‌పై గెలిచారు. అంతేకాకుండా మార్క్‌రూట్ నాటోకు తదుపరి సెక్రటరీ జనరల్‌గా వెళుతున్నారు. 14 ఏళ్ల తర్వాత నాటో సెక్రటరీ జనరల్‌పదవి నెదర్లాండ్స్‌కు వచ్చింది. ప్రధాన కార్యాలయం కూడా హేగ్‌లోనే ఉంది. మొట్టమొదటిసారిగా రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏఒక్క రాజకీయ పార్టీకి చెందని మాజీ అధికారి డచ్ దేశం ప్రధానమంత్రిగా ప్రమాణం చేసారు. స్కూఫ్ గతంలో కౌంటర్ టెర్రర్‌చీఫ్‌గా పనిచేసారు. అలాగే ఆదేశ ఇమ్మిగ్రేషన్ క్రమబద్ధీకరణ విభాగం చీఫ్‌గా కూడా కొనసాగారు. డచ్ రాజు కింగ్ విల్లెమ్ అలెగ్జాండర్ దేశ కొత్తప్రభుత్వం చేత ప్రమాణంచేయించారు. ఇస్లాం వ్యతిరేక పార్టీ ఏడునెలల క్రితం జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచింది. కొత్తప్రధాని డిక్ స్కూఫ్‌తోపాటు మరో 15 మంది మంత్రులు కూడా ప్రమాణం చేసారు. గీర్ట్‌వైల్డర్స్ పార్టీ భారీ ఎత్తున మెజార్టీ స్థానాలు గెలిచినా ప్రభుత్వం ఏర్పాటుకు 223 రోజులు పట్టింది. కొన్ని అంశాలకు సంబంధించి డిక్‌స్కూఫ్ ఒక అడుగు వెనక్కివేయడంతో ప్రధాని పదవి ఖరారు అయింది. ఇస్లామిక్ పాఠశాలలు, మసీదులు, ఖురాన్‌పై నిషేధం ఉపసంహరణకు కలిసి రావాలని తేల్చింది. తన సంకీర్ణ భాగస్వాములను సంతృప్తిపరిచేందుకు యూరోసహజనిర్ణయాలను కొంత సడలించుకోవాల్సి వచ్చింది. దీనితో సంకీర్ణంలోని ఫేమర్స్ పార్టీ బిబిబి, లిబరల్ కన్సర్వేటివ్ వివిడి, కొత్త అవినీతి వ్యతిరేక ఎన్ఎస్‌సి పార్టీలు ప్రధాని రేసునుంచి తప్పుకుంటామని హామీ ఇచ్చాయి. వాస్తవానికి ప్రధాని రేసులో స్కూఫ్ ఐదో వ్యక్తిగా నిలిచారు. వైల్డర్స్ పార్టీమొదటి ఛాయిస్ రొనాల్ట్ ప్లాస్టర్క్ కాగా ఆయన మెడికల్‌పేషెంట్ మోసం కేసు ఒకటి ఎదుర్కొంటుండటంతో వెనక్కి తగ్గారు. మంత్రుల్లో ఫెంకే వీర్‌స్మా వ్యవసాయ శాఖబాధ్యతలు స్వీకరిస్తూ తన మాతృభాష ఫ్రిసియన్‌లో డిక్లరేషన్ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం స్కూఫ్ మాట్లాడుతూ తాను నెదర్లాండ్‌ఖు ప్రజలందరి తరపున ప్రధానిగా ఉండాలని అభిలషిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక్క వైల్డర్స్ అభ్యర్థిగా మాత్రమే కొనసాగనని స్పష్టంచేసారు. దేశంలో కఠినతరమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థుల కట్టడి విదానం అమలు చేస్తామని వెల్లడించారు.

# పూరీ జగన్నాథ రథయాత్రకు రెండురోజుల సెలవులు

## ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ వెల్లడి



**పూరి,జులై 2:** ఒడిశాలో అత్యంత వైభవంగా జరిగే పూరీ జగన్నాథ రథయాత్రకు సంబంధించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ఈనెల 7,8 తేదీల్లో పూరీ జగన్నాథ రథయాత్రకు 53 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేకించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ ప్రకటనచేసారు. జగన్నాథుడు ఆయన సోదరిలు యాత్రకు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రెండురోజులపాటు జరిగే ఈ యాత్రలో 1971లో మాత్రమే నిర్వహించారు. రథయాత్ర రెండురోజులపాటు జరుగుతుందని, అధికారులందరినీ కూడా ప్రభుత్వ శెలవు దినాలుగా ప్రకటించాలని సూచించినట్లు చెప్పారు. ఈ వేడుక సజావుగా ఎలాంటి సమస్యలు రాకుండా నిర్వహించాలని, ఒడిశా, పూరీ రెండుప్రాంతాలకు కూడా ప్రతిష్టాత్మకమని మాఝీ వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్ర వేడుకల్లో పాల్గొనేందుకు వస్తారని, ఈనెల 6వతేదీ పూరికి వస్తారని జగన్నాథ రథయాత్రలో పాల్గొంటారని అన్నారు. నబార్ఘౌ ఐబానా దర్శన్; నేత్ర ఉత్సవ, గుండీచా యాత్రలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇద్దరు డిప్యూటి సిఎంలు కెవి సింగ్‌దేవ్, ప్రవతి పరీదాలతోపాటు అనేక మంది మంత్రులు, సీనియర్ అధికారులు రథయాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# మాకు 80 సీట్లు వచ్చినా ఇవిఎంలను విశ్వసించం

## ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, జులై 2:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చల్లో విపక్ష నేతలు మోడీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపి అఖిలేష్‌యాదవ్ పేపర్‌లీక్, ఇవిఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తరప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటు వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెబుతున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు అని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోంది అని మండిపడ్డారు. ఇవిఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి 80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఇవిఎంల సమస్య ఇంకా అలాగే ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్యలో బిజెపి ఓటమి పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. మోడీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోనీ. నిజం ఎప్పటికీ నిజమే అని రాహుల్ స్పష్టం చేశారు. తన ప్రసంగంలోకి కొన్ని మాటలను తొలగించడంపై స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. దాని గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# రాహుల్ వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగింపు

## స్పీకర్‌కు ప్రతిపక్ష నేతలేఖ!



**న్యూఢిల్లీ, జులై 2:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మోడీ సర్కారుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అయితే రాహుల్ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ తాజాగా వెల్లడించింది. స్పీకర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. హిందువులు, ప్రధాని మోడీ,బీజేపీ, ఆర్ఎస్ఎస్, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను తొలగించినట్లు వివరించింది. తన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించడంపై రాహుల్ గాంధీ విస్మయం వ్యక్తం చేశారు. తన స్పీచ్ నుంచి తొలగించిన భాగాలు, వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభలో విపక్షనేత,కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. తన ప్రసంగంలో తొలగించిన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని స్పీకర్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. తన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన తీరు తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని లేఖలో రాహుల్ పేర్కొన్నారు. కాగా, లోక్‌సభ ప్రసంగంలో రాహుల్ వ్యాఖ్యలపై పాలకపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ వేదికగా తప్పుడు సమాచారం అందించారని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ మండిపడ్డారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పార్లమెంట్ వేదిక కారాదని బయటపెట్టారని మనోజ్ తివారీ పేర్కొన్నారు. సభా వేదికపై అసత్యాలు మాట్లాడితే వాటిని రికార్డుల నుంచి తొలగించడం సభా సంప్రదాయాల్లో భాగమని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ స్పష్టం చేశారు.

# అమెరికాలో బిలియన్ డాలర్ల స్కామ్‌లో భారతీయులకు జైలు



**న్యూయార్క్, జులై 2:** అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్తలు బిలియన్ డాలర్ల స్కామ్‌కు పాల్పడినట్లు తేలడంతో జైలుశిక్ష విధించారు. ఒకప్పుడు చికాగోలోనే అత్యంత వేగంగా ఎదిగిన స్టార్టప్ మోసాలకు పాల్పడినట్లు ఈ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ఔట్‌కమ్ హెల్త్ పేరిట రిషి షా, శ్రద్ధా అగర్వాల్ ఓ హెల్త్ మీడియా సంస్థను 2006లో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ డాక్టర్ల వద్ద స్క్రీన్‌లు, టాబ్లెట్లను ఏర్పాటు చేసింది. వీటిల్లో పేషెంట్లను టార్గెట్ చేసుకొని వివిధ కంపెనీల మెడికల్ అడ్వర్టైజింగ్ ప్రకటనలు ప్రసారం చేసేది. ఈ సృజనాత్మక ఆలోచనకు అమెరికాలో మంచి స్పందన లభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి కాంట్రాక్టులు లభించాయి. 2010లో ఆ దేశ టెక్, హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్నత స్థానానికి చేరింది. దీంతో భారీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్, జెబి ప్యాట్రిక్స్ వెంచర్ క్యాపిటల్స్ వంటి సంస్థలు భారీగా ఇన్వెస్ట్‌మెంట్లు చేశాయి. చికాగో కార్పొరేట్ సర్కిల్స్‌లో షా అప్పట్లో ఓ స్టార్ అయిపోయాడు.

కానీ, రిషి, శ్రద్ధా, సిఎఫ్ఒ బ్రాడ్ పోర్డేలు కంపెనీ ఆపరేషనల్, ఫైనాన్షియల్ కార్యకలాపాలను పెంచి చూపిస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ డెలివరీ చేయగలిగిన స్థాయి కంటే ఎక్కువగా వాణిజ్య ప్రకటనల ఇన్వెంటరీని విక్రయిస్తున్నట్లు తేలింది. ఫార్మా జెయింట్ నోవో నార్డిస్క్, మరికొన్ని కంపెనీలు ఈ అంశాన్ని గుర్తించాయి. మరోవైపు షా విలాసవంతమైన జీవనశైలి ఇన్వెస్టర్లలో అనుమానాలు పెంచింది. అతడు 10 మిలియన్ డాలర్లు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ 2017లో కథనం ప్రచురించింది. ఆ తర్వాత గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్ వంటి ఇన్వెస్టర్లు కోర్టులో కేసు ఫైల్ చేశారు.

షాపై 2023 ఏప్రిల్‌లో డజను కౌంట్స్‌కుపైగా మనీ లాండరింగ్ కేసు నమోదైంది. మిగిలిన ఇద్దరిని కూడా దీనిలో భాగస్వాములను చేశారు. ఈ కేసు విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 26 నుంచి షాకు ఏడేళ్ల ఆరు నెలలు, జూన్ 30 నుంచి శ్రద్ధాకు మూడేళ్ల హాఫ్‌వే హౌస్‌లో ఉండేలా, పోర్డీకి రెండేళ్ల మూడు నెలల జైలు శిక్ష విధించింది. మరోవైపు తాను చేసిన పనికి సిగ్గుపడుతున్నట్లు షా తన నేరం అంగీకారంలో వెల్లడించారు.

# 31యేళ్ల తర్వాత చిక్కిన ముంబయి అల్లర్ల నిందితుడు..

**ముంబయి, జులై 2:** మూడు దశాబ్దాల క్రితం నాటి ముంబయి అల్లర్ల కేసులో తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు చిక్కాడు. గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి వెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1993లో ముంబయిలో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో నగరంలో చట్టవిరుద్ధంగా జనాలను పోగు చేసిన కేసుతో పాటు ఓ హత్య ఘటనలో సయ్యద్ నాదిర్ షా అబ్బాస్ ఖాన్ (65) అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై విడుదలైన అతడు అప్పటి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో కోర్టు అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సెంట్రల్ ముంబయి సేవ్రీలోని నిందితుడి ఇంటికి పోలీసులు అనేకసార్లు వెళ్లినా ఆచూకీ గుర్తించలేకపోయారు. చివరకు బంధువుల ఫోన్ల రికార్డులను పరిశీలించగా ఎట్టకేలకు ఆచూకీ లభ్యమైంది. జూన్ 29న తన ఇంటికి వెళుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ప్రణాళిక ప్రకారం వ్యవహరించిన పోలీసులు వలపన్ని అతడిని అరెస్టు చేశారు. 1993 కేసులో నిందితుడిని మళ్లీ అరెస్టు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



# కేజ్రీవాల్ అరెస్టుపై సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు!



**న్యూఢిల్లీ, జులై 2:** ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ అరెస్టును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తాజాగా దర్యాప్తు సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ అరెస్టుపై సమగ్రమైన సమాధానం ఇవ్వాలంటూ సీబీఐకి హైకోర్టు మంగళవారం నోటీసులు ఇచ్చింది. రిజాయిండర్ ఏదైనా ఉంటే రెండ్రోజుల్లోను, సమగ్రసమాధానం 7రోజుల్లోనూ తమకు సమర్పించాలని జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణతో కూడిన హైకోర్టు బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణను జులై 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, విచారణ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తన వాదనను వినిపిస్తూ, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ ను సీబీఐ అరెస్టు చేయాల్సిన అవసరమేమి లేదని అన్నారు. సీబీఐ 2022 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, 2023 ఏప్రిల్‌లో సమన్లు పంపి 9గం.ల సేపు ప్రశ్నించిందని, అప్పట్నించీ సీబీఐ చేసిందేమీ లేదని,ఎప్పుడో ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పుడు అరెస్టు చేసిందన్నారు. అరెస్టు మెమో అంటే కనీసం కొన్ని కారణాలైన ఉండాలని, ఏ కారణంతో చర్యతీసు కుంటున్నారనేది ఉండాలని వాదించారు. నిందితుడు ఉగ్రవాది అయినా, పరారయ్యే అవకాశం ఉన్నా అరెస్టు చేయవచ్చని అన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసులో తనక్లయింట్ జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నందున ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం లేదని సింఘ్వీ వాదించారు. అరెస్టు మెమో సైతం కేవలం ఒక పేరాలో, అది కూడా నాలుగు లైన్లలో ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు.

# అప్పడే హెచ్చరికలు.. అంతలోనే బాంబుల మోత..

## ఖాన్‌యూనిస్‌లో విధ్వంసం: 9 మంది మృత్యువాత, 50మందికి పైగా గాయాలు

**ఖాన్‌యూనిస్, జులై 2:** దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరం మరోసారి బాంబులతో దద్దరిల్లింది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ సేనలు మెరుపుదాడికి దిగాయి. స్థానిక ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించిన గంటల వ్యవధిలోనే ఐడిఎఫ్ తుపాకుల మోత మోగించింది. ఈ కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలిపారు. 50 మందికిపైగా సామాన్య ప్రజలకు గాయాలైనట్లు పేర్కొన్నారు. ఖాన్ యూనిస్ నగరాన్ని ఖాళీ చేయాలంటూ స్థానిక పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ సోమవారమే ఆదేశించింది. అంతలోనే దాడులకు పాల్పడటం గమనార్హం. ఖాన్ యూనిస్ నుంచి ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలపై హమాస్ ఉగ్రవాదులు రాకెట్లతో దాడులకు దిగారని, అందుకే ప్రతిదాడులు చేయాల్సి వచ్చిందని టెల్‌అవీవ్ సమర్థించుకుంటోంది. ఖాన్ యూనిస్‌లోని నిస్సార్ ఆస్పత్రిలో ఉగ్రవాదులు ఉన్నారని పసిగట్టిన ఇజ్రాయెల్ సేనలు సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్కడికి చేరుకున్నాయి. ఖాళీ చేయాలని ముందే హెచ్చరించినందున కాల్పులకు దిగాయి. అప్పటికే చాలావరకు రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఈ ప్రక్రియ చివరి దశలో ఉండగానే సైన్యం బాంబుదాడులు చేసిందని నిస్సార్ ఆస్పత్రి డైరెక్టర్ తెలిపారు. దీనివల్లే 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. మరోవైపు అక్కడికి దగ్గర్లోని యూరోపియన్ ఆస్పత్రి చుట్టుపక్కల భవనాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఆ భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. అయితే, ఈ దాడుల్లో ఇప్పటివరకు ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్న దానిపై స్పష్టత లేదు. ఖాన్ యూనిస్ జనాభా 14 లక్షలు. గాజా జనాభాలో సగం ఇక్కడే ఉండేది. హమాస్ అంతమే లక్ష్యం గా గత యేడాది అక్టోబర్ 7న యుద్ధం మొదలు పెట్టిన ఇజ్రాయెల్.. డిసెంబరులో ఈ నగరంపైకి సేన లను పంపించింది. హమాస్ ఉగ్రవాదులకు కీలక స్థావరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని జల్లెడ పట్టింది. ఒకప్పుడు భారీ భవంతులు, వాణిజ్య సముదా యాలతో కళకళలాడిన ఈ నగరం.. ఇజ్రాయెల్ దాడులతో నామరూపాల్లేకుండా పోయింది. ఖాన్‌యూనిస్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ దళాలు ఈ యేడాది ఏప్రిల్‌లో ప్రకటించాయి. దీంతో కొన్ని నెలలుగా తమ నివాసాలకు దూరంగా తలదాచుకున్న వేలకుటుంబాలు సొంతగూటికి తిరిగి చేరుకున్నాయి. ఈ తరుణంలో ఇజ్రాయెల్ మరోసారి దాడులకు దిగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



# విమానంలో కుదుపులు.. ఓవర్‌హెడ్ బిన్‌లో ఇరుక్కుపోయిన ప్రయాణికుడు



**మాడ్రిడ్, జులై 2:** ప్రయాణిస్తోన్న విమానంలో ఒక్కసారిగా కుదుపులు రావడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. ఆ కుదుపుల తీవ్రతకు కొందరు సీట్లలో నుంచి ఎగిరిపడ్డారు. ఒక వ్యక్తి ఏకంగా ఓవర్‌హెడ్ బిన్ వద్ద ఇరుక్కుపోయాడు. మిగతా ప్రయాణికులు అతడిని కిందికి దించుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో 30 మందికి పైగా గాయపడ్డారు. విమానయాన సంస్థ ఎయిర్ యురోపాకు చెందిన బోయింగ్ విమానం 325 మంది ప్రయాణికులతో స్పెయిన్ నుంచి ఉరుగ్వేకు బయల్దేరింది. ఆ సమయంలో ఒక్కసారిగా కుదుపులకు లోనయింది. ప్రయాణికులు ఎగిరపడడమే కాకుండా సీలింగ్ ప్యానెల్, సీట్లు దెబ్బతిన్నాయి. చిన్నారులు భయంతో ఏడుపు లంకించుకున్నారు. ఈ ఘటనతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. బ్రెజిల్‌లోని నాటల్ ఎయిర్‌పోర్టులో దింపారు. దీనిపై ఎయిర్ యురోపా సంస్థ స్పందించింది. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటనపై ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ ఐరోపా టూర్ ముగించుకుని తాను స్వదేశానికి తిరిగి వస్తున్నప్పుడు ఇలా జరిగిందని చెప్పారు. మార్గ మధ్యంలో ఉండగా కుదుపుల గురించి కెప్టెన్ వార్నింగ్ ఇచ్చారు. సీట్‌బెల్ట్ బిగించి పెట్టుకోవాలని సూచించారు. సీట్‌బెల్ట్ సరిగా పెట్టుకోనివారు గాల్లోకి ఎగిరిపడ్డారు. ఆ అనుభవం భయానకంగా అనిపించిందని మరో ప్రయాణికుడు వెల్లడించారు. ఇదిలా ఉంటే ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది.

3-7Pg6exHMNWJQE.qxd:3-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:28 AM Page 1



## అంగన్‌వాడీలకు బాబు, పవన్, సంధ్యారాణిల చిత్రపటాలు

**పుంగనూరు,జులై 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్‌వాడి, మహిళాసంఘాల భవనాలలో బాబు, పవన్, సంధ్యారాణిల చిత్రపటాలు తప్పని సరిగా ఉంటేనే శోభిల్లుతుందని విశ్రాంత డిఎస్పీ సుకుమార్‌బాబు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన అధ్వర్యంలో పుంగనూరు పట్టణ,గ్రామీణ ప్రాంతాలకు చెందిన 34 అంగన్‌వాడీ కేంద్రాలకు సిఎం,డిప్యూటీ సిఎంలతో పాటూ రాష్ట్ర మహిళా,శిశు,గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సంధ్యారాణి ఉన్న చిత్రపటాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే నాయకులు పాలకులుగా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రగతిదాత వాలంటరీ సేవా సంస్థ అధ్యక్షురాలు కనుమకుంటు సులోచన మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో కూడా సిఎం, డిప్యూటీలతో పాటూ మంత్రి సంధ్యారాణి కూడా ఉన్న ఫోటో ఉండడం ఎంతో అవసరమన్నారు. పాలకులను గౌరవించడం మన సాంప్రదాయ మన్నారు. సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ విశ్రాంత డిఎస్పీ సుకుమార్‌బాబు తన విరాళంతో చిత్రపటాలను అంగన్‌వాడి కేంద్రాలకు అందించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో అధికారులు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పిటిసి సభ్యురాలు ప్రభావతి వైఎస్సార్సీకి రాజీనామా



**అనంతపురం, జులై2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం జడ్పిటిసి సభ్యురాలు ప్రభావతి వైసీపీ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ఆ పార్టీ, రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు పంపారు. అయితే జడ్పిటిసి పదవికి మాత్రమే ఆమె రాజీనామా చేయలేదు. త్వరలో బిజెపిలో చేరుతారని చర్చ నడుస్తోంది. రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వర్గానికి చెందిన ప్రభావతి తన నేత బాటలోనే పయనించాలని నిర్ణయించుకొని వైసీపీకి రాజీనామా చేశారని సమాచారం.



మంగళవారం స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్

## నైపుణ్యాభివృద్ధితో యువత ఉపాధి కల్పనకు పెద్దపీట

### - స్కిల్ సెన్సెస్ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు
### - స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి నారా లోకేష్

**అమరావతి, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను గుర్తించి ఆయా విభాగాల్లో శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం స్కిల్ సెన్సెస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. స్కిల్ సెన్సెస్‌లో వివిధ శాఖలను భాగస్వామ్యం చేయటానికి విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ఎపిఎస్ఎస్ డిసి, పరిశ్రమల శాఖ ఆధ్వర్యాన గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించటానికి గల అవకాశాలపై చర్చించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అధ్యయం చేసి, మెరుగైన విధానాలతో తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు. ఇందుకోసం అధికారులు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను పరిశీలించాలని అన్నారు. విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సౌరభ్ గౌర్, ఎపి ఎస్ఎస్ డిసి ఎండి రాజబాబు, డిఈటి నవ్య, సిఇఒ సీడ్ యాప్ శ్రీనివాసులు, ఎడిజీ న్యాక్ రమేస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ఇంటికే లంచం తీసుకున్న వసూల్ రాజా సస్పెన్షన్

### - వెలుగుచూస్తున్న శాంతిపురం డిప్యూటి సర్వేయర్ లీలలు !



చంద్రబాబు ఇంటికి లంచం తీసుకున్న డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుసేన్

**కుప్పం, జులై 2 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో సొంత ఇంటిని నిర్మిస్తున్న విషయం విదితమే. ఈ ఇంటి నిర్మాణంకు సంబంధించి భూమిని వ్యవసాయేతర రంగానికి మార్పు చేసి డివిజన్ చేసేందుకు ఓ డిప్యూటీ సర్వేయర్ లంచం తీసుకుని భూబదలాయింపు (ల్యాండ్ కన్వర్షన్) చేసిన వ్యవహారం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. గత నెల 27న ఓ రైతు భూమి సర్వే చేసేందుకు లక్ష రూపాయలు డిమాండ్ చేసిన డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుసేన్‌ను సోమవారం సస్పెండ్ చేస్తూ చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉప సర్వేయర్ లీలలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. చివరకు సాక్షాత్తూ సిఎం చంద్రబాబు నాయుడు సొంతింటి నిర్మాణంలో దాదాపు 1.40లక్షల దాకా లంచం తీసుకున్న వ్యవహారం వెలుగుచూసింది. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి రెవెన్యూ సర్వే నెం 7/6లో సుమారు రెండు ఎకరాల భూమిని సిఎం చంద్రబాబునాయుడు గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో 2022సం॥లో ఇతరులనుంచి కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించారు. అయితే ఈ భూమి వ్యవసాయ భూమిగా ఉన్న నేపథ్యంలో భూబదలాయింపు చట్టం (ల్యాండ్ కన్వర్షన్ యాక్ట్) కింద వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు అప్పట్లో తన వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ ద్వారా ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేయించారు. ఈ నేపథ్యంలో శాంతిపురం మండల డిప్యూటీ సర్వేయర్‌గా ఉన్న సద్దాం హుసేన్ భూమిని సర్వే చేసి డివిజన్ చేసేందుకు సుమారు 1.80లక్షల దాకా లంచం డిమాండ్ చేశాడని సమాచారం. ఒపక్క సిఎం చంద్రబాబునాయుడుకు భూమిని విక్రయించిన వారినుంచి సుమారు 80వేలు మరో పక్క భూమి కొనుగోలు చేసిన అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తరపు నుంచి దాదాపు 60వేల దాకా ఈ లంచావతారి దాదాపు 1.40లక్షల దాకా లంచం తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయం అప్పటినుంచి సిఎం చంద్రబాబునాయుడుకు తెలియరాలేదని సమాచారం. ఇటీవల కుప్పం పర్యటనకు వచ్చిన సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి లంచం తీసుకున్న డిప్యూటీ సర్వేయర్ వ్యవహారాన్ని స్థానిక నేతలు తీసుకెళ్లారని ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గా ఠీ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకు ఈ అంశంపై విచారించాలని సిఎం చంద్రబాబు ఆదేశించడంతో జరిగిన వ్యవహారం వాస్తవమేనని ఉన్నతాధికారులు తేల్చారు. సర్వే శాఖ ఎడి గౌస్‌బాషా ఈ అంశంగా శాఖాపరమైన విచారణ చేయించగా డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుసేన్ సిఎం చంద్రబాబునాయుడు ఇంటితో పాటు మరికొందరు రైతులనుంచి సైతం లక్షలాది రూపాయలు లంచాల రూపంలో ఆరగించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుసేన్‌ను సస్పెండ్ చేస్తూ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తిరుమల సమాచారం

## నడకదారిలో జంతువుల కదలికలపై సిగ్నలింగ్ వ్యవస్థ

### - భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామస్మరణలతో తిరుమలకు నడచివచ్చే కాలినడక మార్గాల్లో వన్యప్రాణులు, అడవి జంతువుల కదలికలపై మెరుగైన సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుచేయాలని, కదలికలను గమనిస్తూ భక్తుల భద్రతకు చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ప్రస్తుతం ఉన్నట్రాఫ్ కెమెరాలేగాకుండా చిరుతలు, ఇతర జంతువుల సంచారం తెలుసుకునేందుకు మరిన్నిట్రాఫ్ కెమెరాలను ఏర్పాటుచేయాలన్నారు. అలిపిరి నడకమార్గంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి ఏడవ మైలు వరకు సంచరించే జంతువుల కదలికలు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టుమార్గంలో నడకమార్గాల్లో భక్తుల భద్రతపై మంగళవారం సాయంత్రం జెఇఒలు వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జూ పార్కుక్యూరేటర్ సెల్వం, తిరుపతి డిఎఫ్ఒ సతీష్, సబ్‌డిఎఫ్ఓ శ్రీనివాస్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒ నందకిశోర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,పంచాయతి అధికారి మల్లికార్జున్‌తో కలసి సమీక్షించారు.

కాలినడక మార్గాల్లో ఏఏ సమయాల్లో ఏనుగులు, చిరుతలు సంచరిస్తున్నాయి. అధికంగా, తక్కువగా ఏ సమయాల్లో వస్తున్నాయనే వివరాలు తెలుసుకున్నారు. కాలిబాట భక్తుల భద్రతకు చర్యలు తీసుకోవాలన్నారు.

## తిరుమల మొదటి ఘాట్‌లో కార్చిచ్చు

### - భక్తులు కర్పూరం వెలిగించడంతో మంటలు



**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు తెలియక చేసిన తప్పిదంతో తిరుమల మొదటిఘాట్‌లో మంటలు వ్యాపించి పచ్చని చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో 31వ మలుపువద్ద జరిగింది. తిరుమలలో కొందరు భక్తులు తమ మొక్కులుతీర్చుకుని వెనుదిరిగారు. తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ఇక్కడ 31వ మలుపువద్ద ఉన్న ఆంజనేయస్వామికి కర్పూర హారతులిచ్చారు. ఈ కర్పూరం క్రిందపడటంతో మెల్లగా చెత్తకు అంటుకుని చెట్లు కాలిపోయాయి. మంటలు వ్యాపించడంతో పెద్ద ఎత్తున చెట్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్,అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపుచేశారు. పెద్దప్రమాదం తప్పింది.

## పరిశ్రమల స్థాపనకు చేయూతనివ్వాలి

### - కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి విన్నవించిన ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు



**చిత్తూరు, జులై 2 ప్రభాతవార్త:** రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఇతోధికంగా నిధులు విడుదల చేయాలని, ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు చేయూత అందించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఎంపీ దగ్గమళ్ళ ప్రసాద రావు విన్నవించారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతుండటంతో మంగళవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పార్లమెంటు సమావేశాల్లో విడిది సమయంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు కేంద్ర మంత్రితో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను వివరించి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, ఆత్మనిర్భర్ పథకాల అమలుకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తోందని, దీని పరిష్కారం కోసం ఇక్కడ విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోని ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని జిల్లాను ప్రగతి పథంలోకి తీసుకెళ్ళడానికి కృషి చేస్తానన్నారు.

## రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 2, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం ముగింపులో మీడియా ప్రతినిధులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడారు. గత నెల రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రుల క్యాబినెట్ సమావేశం అనంతరం మంగళగిరి వెళ్తు ఒడగా భీమవరానికి చెందిన మైనర్ బాలిక గత 9 నెలలుగా కనిపించడం లేదని, తనకు తల్లి సమస్యను వివరించిందన్నారు. ప్రేమ పేరుతో తన కూతుర్ని మోసం చేసి తమకు కనిపించకుండా చేశారని ఆమె తెలిపిందన్నారు. వెంటనే ఈ విషయాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకుని దర్యాప్తు చేయాలని మాచర్ల, విజయవాడ రాష్ట్ర పోలీస్ అధికారులకు తెలియజేశానన్నారు. ఈ మిస్సింగ్ కేసును ఎలాగైనా ఛేధించాలని ప్రత్యేక బృందాలతో కేరళ, బెంగళూరు ప్రాంతాల్లో తనిఖీ చేయగా చివరిగా జమ్మూ కాశ్మీర్‌లో బాలికను గుర్తించి నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. కేసును నమోదు చేసిన 72 గంటల్లో పని పట్ల చిత్తశుద్ధి, సమర్థ నాయకత్వం తోడుగా ఉంటే ఏలాంటి సమస్యనైనా పరిష్కరించవచ్చని రాష్ట్ర పోలీసులు ఆచరణలో పెట్టి చూపించారని ఆయన తెలిపారు. ఇలాంటి కేసులు ఛేదించడం ద్వారా పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ, ఇతర పోలీస్ అధికార యంత్రాంగాన్ని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు.

## జగ్గయ్యపేట చిల్లకల్లు మక్కపేటగ్రామాల్లో కొనసాగుతున్న డయేరియా నియంత్రణ వైద్యశిబిరాలు

### ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్న జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి సుహాసిని



జగ్గయ్యపేట ప్రాంతంలో డయేరియా బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, డిఎం అండ్ హెచ్‌ఓ సుహాసిని

**జగ్గయ్యపేట, జులై 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో విస్తరించిన డయేరియా సమస్యలను పరిష్కరించే దిశలో ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టింది. దీంతో డయేరియా బాధితుల క్రమంగా తగ్గుముఖం పట్టింది. అయినప్పటికీ జగ్గయ్యపేట, చిల్లకల్లు, మక్కపేట, షేర్‌మహ్మద్‌పేట గ్రామాల్లో డయేరియా నియంత్రణ వైద్యశిబిరాలను వైద్యబృందం కొనసాగిస్తోంది. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని వైద్యశిబిరాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం నాలుగురు డయేరియా బాధితులు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సుహాసిని మంగళవారం తెలిపారు. జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు సచివాలయం పరిధిలోగల రామచంద్రునిపేటను సందర్శించి అక్కడ బూడిదతో ఇటుకలను తయారు చేస్తున్న కేంద్రానికి వెళ్ళి అక్కడి కార్మికుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అలాగే జగ్గయ్యపేట పిపి యూనిట్‌లో మిట్టగూడెం, కొల్లావారి కాంప్లెక్స్ వైద్యాధికారులకు ప్రోగ్రామ్ అధికారులు, పర్యవేటకులకు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు వైద్య విధి విధానాలు, చర్యలపై దిశా నిర్దేశం చేసినట్లు వివరించారు. కాగా ఈకార్యక్రమాల్లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, డిప్యూటి డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతి, ఎన్‌హెచ్ఎం డిసిఎంఓ డాక్టర్ నవీన్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ విద్యాసాగర్, , ఆయా పిహెచ్‌సిల పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార ్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సామూహిక పదవీ విరమణోత్సవం

### - సరికొత్త సంప్రదాయానికి అనంతపురం కలెక్టర్ శ్రీకారం



పదవి విరమణ పొందిన అధికారులు సిబ్బందితో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ తదితర జిల్లా అధికారులు

**అనంతపురం, జులై 2 ప్రభాతవార్త బ్యూరో** ప్రతి ఉద్యోగ జీవితంలో చివరకు పదవీ ఈవిరమణ అనేది తప్పనిసరి. ఇప్పటి వరకు పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి వారి కార్యాలయంలోనే ఉద్యోగ విరమణ చేయాల్సి వచ్చేది. అలా కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వినూత్నంగా ఆలోచించి సరికొత్త సంప్రదాయానాఇకి శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి, ఐఎఎస్ ఒక స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో ప్రతినెల ఉద్యోగ విరమణ పొందుతున్న వారందరికీ జిల్లా కలెక్టరేట్‌లోనే సన్మాన కార్యక్రమం చేయాలని నిర్ణయించారు. అనుకున్న వెంటనే దాన్ని ఆచరణలో పెట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో పదవీ విరమణ పొందిన 70 మంది జిల్లా అధికారుల న ఉంచి కింది స్థాయి అటెండర్, సిబ్బంది వరకు ఉద్యోగులకు సామూహిక పదవి విరమణోత్సవం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. దీంతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే సందర్భం అంటూ జిల్లా కలెక్టర్ నిర్ణయం స్ఫూర్తిదాయకం అంటూ చప్పట్లతో అభినందనలు, కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం రాత్రి జిల్లాలో రెండు నెలలుగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆత్మీయ అభినందన సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగంలో చేరిన రోజు, పదవీ విరమణ చేసి కార్యాలయం నుంచి ఇంటికి వెళ్లిన రోజు ఎంతో ముఖ్యమైనవన్నారు. అలాంటి ముఖ్యమైన పదవి విరమణ కార్యక్రమాన్ని మంగళవారం సామూహికంగా నిర్వహిస్తున్నా మని, ఇది ఎంతో పవిత్రమైన పని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది సుదీర్ఘమైన సేవ అని, ఉద్యోగంలో ప్రతి ఒక్కరు సేవలు అమూల్య మైనవన్నారు. ప్రతి ఒక్కరి సేవ గుర్తించేందుకు జిల్లా అధికారుల నుంచి కింది స్థాయి అటెండర్, సిబ్బంది వరకు పదవీ విరమణ పొందిన వారికి జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం చేపట్టడం జరుగు తుందన్నారు. 30 ఏళ్లకుపైగా అన్ని ర కాల అనుభవాలు ఎదుర్కొన్న వారికి సన్మానం చేయడం మంచి కార్యక్రమం అన్నారు. జిల్లా కేంద్రంలో మొట్టమొదటి కార్యక్రమమని, పదవీ విరమణ చేసిన తరువాత కార్యాలయాల వద్ద తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలన్నారు.

## తూర్పు మండలాల్లో ఉత్సవాల శోభ

### ధర్మరాజుల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,జులై 2 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతోంది. పాడి పంటలకు నిలయమైన తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంటలు చేతికొచ్చిన తరువాత గ్రామాల్లో పొంగళ్లు పెడతారు. కొలుపులు నిర్వహిస్తారు. జాతర సంబరాలు నిర్వహిస్తారు. శ్రీకాళహస్తిలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవాలు, ఆడికృత్తిక మహోత్సవాలు నిర్వహిస్తారు. ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవాలు బ్రహ్మోత్సవాలుగా నిర్వహిస్తారు.అన్ని వేసవి కాలంలో నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో సోమవారం శ్రీకాళహస్తిలోని ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో భారత పఠనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. శ్రీకాళహస్తి చుట్టుపక్కల గ్రామాలకు సంబరాలు: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం చుట్టుపక్కల సుమారు 40 గ్రామాలకు కేంద్ర బిందువు. ఇది వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందింది, నిత్యం ప్రజల రద్దీతో కిట కిట లాడుతుంటుంది. స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాల్లో వ్యవసాయం ప్రధాన వ్యాపకంగా ఉంది.ఇక్కడ నిర్వహించే ఉత్సవాల్లో ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు ముఖ్యమైనది.ఈ ఉత్సవాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తిరునాళ్ళుగా పిలుస్తారు. పురాతన కాలంలో గ్రామ పొలిమేరల్లో చక్కటి ఆలయం నిర్మించారు. ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. భారత పఠనంలోని ప్రధాన ఘట్టాలను వీధినాటకంగా ప్రతి రోజూ నిర్వహిస్తారు. ఈమేరకు సోమవారం రాత్రి ఆలయ ఆవరణలో భారత పఠనానికి శ్రీకారం చుట్టారు. చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య సారథ్యంలో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. సోమవారం ఇక్కడ ఉత్సవాలకు సంబంధించి లక్ష్మయ్య కొత్త ఇఓ ఎన్‌వియస్ మూర్తికి వివరించారు. ఈ ఏడాది ఉత్సవాలు కొత్త ఇఓ సారథ్యంలో నిర్వహించనున్నారు.

## ప్రమాదంలో స్కూల్ బస్సు! ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న విద్యార్థులు

### బస్సు క్లీనర్ మృతి, 29 మంది విద్యార్థులకు గాయాలు



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** కావలిలో భయానక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. స్కూలు బస్సు ప్రమాదంలో చిన్నారి విద్యార్థులకు ప్రాణాపాయం తప్పింది. స్కూలు బస్సులో ప్రయాణిస్తున్న 29 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. బస్సులో నుంచి విద్యార్థులు క్రిందపడిపోవడం రక్తగాయాలు కావడంతో భీతిల్లిన చిన్నారి విద్యార్థుల ఆర్తనాదాలు మిన్నుముంటాయి.జాతీయ రహదారి తల్లడిల్లింది. బస్సు క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. వివరాలు ఇలావున్నాయి. కావలి పట్టణం నుంచి విద్యార్థుల్ని ఎక్కించుకొని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ముసునూరు టోల్‌గేటు సమీపంలో వున్న పాఠశాలకు బయలుదేరింది. మార్గమధ్యంలో టోల్‌గేటు దాటిన తర్వాత పాఠశాలలోకి వెళ్తున్న బస్సును లారీ ఢీకొనింది.పాఠశాలకు వెళ్తున్న మలుపు వద్ద లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్లేక్లాసు నుంచి 10వ తరగతి వరకు వున్న విద్యార్థులు ఒక్కసారిగా కేకలు పెట్టారు. బస్సులో ప్రయాణిస్తున్న 29 మంది విద్యార్థులు గాయాలపాలయ్యారు. రక్తం చూసిన చిన్నారులు కేకలు పెడుతూ తల్లడిల్లిపోయారు.

## ఉచిత అన్నప్రసాదానికి నాణ్యమైన బియ్యం!

### - మళ్లీ పాతవిధానంలోనే కొనుగోలుకు టిటిడి ఆసక్తి

**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిత్యం నిరంతరాయంగా రుచిగా,శుచిగా తయారుచేసి వడ్డిస్తున్న అన్నప్రసాదానికి నాణ్యత ఉన్న బియ్యం వినియోగించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు దృష్టి సారించారు. ఇందుకోసం గతంలో రైస్‌మిల్లర్ల నుండి నేరుగా నాణ్యమైన బియ్యం కొనుగోలుచేసినట్లే మళ్ళీ కొనుగోలుచేయాలని ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే స్వామివారి నైవేద్యాల తయారీకి సేంద్రీయ వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలను వినియోగిస్తున్న విషయం విదితమే. ఇదేగాక రానున్న రోజుల్లో అన్నప్రసాదంలో కూడా సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయాలనేది గత టిటిడి అధికారులు, బోర్డు నిర్ణయం. అయితే అన్నప్రసాదాల నాణ్యతపై భక్తుల నుండి ఫిర్యాదులు, విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాత విధానంలో బియ్యం నాణ్యత ఉన్నది నేరుగా కొనుగోలు చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంగా టిటిడి ఇఒ శ్యామలరావు మార్కెటింగ్, అన్నప్రసాదం, విజిలెన్స్ వింగ్ అధికారులతో సమీక్షించారు. నిరంతరాయంగా తిరుమలలో భక్తులకు రుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదంకు దాతలు ఇచ్చిన విరాళాలు 1,800కోట్లు రూపాయల వరకు ఉంది. ఈ విరాళాల డిపాజిట్‌ల పై వచ్చే వడ్డీతోనే నిత్యం తిరుమలలో 1.30మంది వరకు భక్తులకు అవసరమైన అన్నప్రసాదం వడ్డిస్తున్నారు. వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ఇప్పటి అవసరాలకు అనుగుణంగా రోజువారీగా 12 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులకు భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. 1965కు ముందు ఇప్పటి అఖండ హరినామసంకీర్తన జరిగే మండపంలో క్యాంటీన్‌ను ఏర్పాటుచేశారు. అప్పట్లో ఇడ్లీ 10పైసలు, వడ 15పైసలు, టీ,కాఫీ 25పైసలు, మసాలా దోశ 40పైసలు, భోజనం 1.25రూపాయలకు విక్రయించేవారు. 1970 నుంచి 1980వరకు ఏఎన్‌సి ప్రాంతంలో ఓ కాటేజీలో ఎస్వీసిసి పేరుతో కాంప్లెక్స్ ప్రారంభించారు. ఇక్కడ కూడా స్వల్ప ధరలకే ఆహారపదార్థాలు విక్రయించారు. 1971లో ప్రముఖుల కోసం ఎస్వీ గెస్టుహౌస్‌లో అప్పటి ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా క్యాంటీన్‌ను ప్రారంభించారు. 1981నుంచి 1984వరకు ఆర్టీసి బస్టాండు కాంప్లెక్స్‌లో టిటిడి సెంట్రల్ క్యాంటీన్ ఏర్పాటుచేసి ప్లేట్‌మీల్స్ 1.75రూపాయలకు ,పుల్‌మీల్స్ 3రూపాయలకు విక్రయించారు.1980 జూన్ 5న అప్పటి ఇఓ పివిఆర్‌కె ప్రసాద్ క్యాంటీన్‌ను ప్రారంభించారు.

3-7P g7exHMNWJQE.qxd:3-7P g7exHMNWJQE.qxd 01/01/01 7:27 AM Page 1



# పరిశుభ్ర తిరుమల కోసం రాజీలేని ధోరణి!

## - స్వచ్ఛ తిరుమల నా లక్ష్యమంటున్న టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 2ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షమందికిపైగా భక్తులు...వేలటన్నుల చెత్త ప్రోగవుతున్న కలియుగవైకుంఠం తిరుమలను పరిశుభ్రంగా ఉంచడంలో తిరుమల తిరుపతి దేవస్థానమ్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే స్వచ్ఛతిరుమల అవార్డును అందుకున్న టిటిడి రానున్న రోజుల్లో తిరుమలను పూర్తిస్థాయిలో అత్యున్నత ప్రమాణాలతో పారిశుధ్య చర్యలు చేపట్టేలా టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తిరుమలలో పారిశుధ్యంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. దేశవిదేశాల నుండి సామాన్యభక్తులతో బాటు ప్రముఖులు కూడా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్నారు. ఇలా వస్తున్న భక్తులు తమవెంట తెచ్చుకున్న పలు రకాల ఆహారవ్యర్థాలను, ఇతరత్రా చెత్తాచెదారాన్ని కొండపై పడేస్తుంటారు. వీటినంతా ఎప్పటికప్పుడు షిఫ్టుల వారీగా, ఆరోగ్యపారిశుధ్య విభాగంలో శాశ్వత ఉద్యోగులు, సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమయానుకూలంగా శుభ్రం చేస్తుంటారు. అయినా భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాల్లో చెత్తపడేస్తుంటారు. దీన్నంతా ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ శుభ్రం చేయాలనే లక్ష్యంగా టిటిడి ఇఒ శ్యామలరావు చర్యలు తీసుకుంటున్నారు. తిరుమల పరిశుభ్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. ఇప్పటికే ఆయన తనదైన శైలిలో నారాయణగిరి ఉద్యానవనాల క్యూలైన్ల తనిఖీల్లో చెత్తాచెదారం పడిఉండటాన్ని గమనించారు. అక్కడికక్కడే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకునేదిశగా ఆదేశాలిచ్చారు. తాజాగా తిరుమలకొండపై పరిశుభ్రత విషయంలో ఆయన జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ ఆరోగ్యవిభాగం హరికృష్ణతో సమావేశమయ్యారు. సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి, పారిశుధ్యంపై ఆకస్మిక తనిఖీలు చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. కొండపై పారిశుధ్యంకోసం గతంలో సులభ్, ఏఆన్ సర్వీసు, ఆల్‌సర్వీసు,పద్మావతి ఏజెన్సీస్ ఇలా రకరకాల పేర్లతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పదివేలమందికిపైగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం లక్ష్మీశ్రీనివాస మేన్‌పవర్ కార్పొరేషన్ క్రిందకు పారిశుధ్యం విభాగాన్ని తీసుకురావడంతో వేలాదిమంది పురుష,మహిళలు సిబ్బంది మూడు షిఫ్టుల వారీగా తిరుమలను శుభ్రం చేస్తున్నారు. ఆరోగ్యఅధికారిణి ఆధ్వర్యంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, వారి క్రింద రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. అయినా తిరుమలలో ఆర్టీసి బస్టాండు, పిఎసిలు, సిఆర్ఓ, ఆలయం ముందు, రాంభగీచా, హెచ్‌వి కాంప్లెక్స్, నారాయణగిరి ఉద్యానవనాలు, మేదరమిట్ట, లడ్డూకాంప్లెక్స్, వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు ప్రాంతాల్లో నిత్యం భక్తులు పడేసే చెత్తాచెదారాలు ప్రోగవుతున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంలో కొందరు సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే సమయంలో తిరుమల ఆరోగ్యవిభాగం ఏకంగా అదికారిణి గత ప్రభుత్వంలో వైసిపి నేతల అండతో తిరుమలకు డిప్యూటేషన్‌పై రావడం, ఆమె పనితీరుపై గతంలోనే విమర్శలు వచ్చాయి. అయితే వైసిపి నేతల అండ ఉండటంతో ఆమె జోలికెళ్లలేకపోయారు. ఇప్పుడు నూతన ఇఒగా శ్యామలరావు రావడంతో ఆయన అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో పారిశుధ్యంపై సమీక్షించి, ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి సౌకర్యాలు లేమి, సమస్యలు తెలుసుకుంటున్నారు. తక్కువ సిబ్బంది ఉన్న సెక్టార్‌లలో తగినంతమంది కార్పొరేషన్ సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. మరీ రానున్న రోజుల్లో తిరుమల పారిశుధ్యం విషయంలో ఇఒ ఆకస్మికతనిఖీలతో ఏం వెలుగుచూడనున్నాయనేది ఇప్పుడు అందరినీ కలవరపరుస్తోంది.

# ఇంధన శాఖపై రూ.1.20లక్షల కోట్ల అప్పుల భారం

## - సీఎం చంద్రబాబు నాయుడు

### - నేడు అమరావతిపై శ్వేత పత్రం విడుదల

### - 8న ఇంధన శాఖపై శ్వేత పత్రం



**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని కీలక రంగాలపై గత ప్రభుత్వ రుణాల సిద్దాంత ప్రభావం తీవ్రంగా ఉందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు.ఏపీ సీఎం చంద్రబాబు వరుసగా వివిధ రంగాలు,శాఖలపై దృష్టిపెట్టారు.ఆయా శాఖల పరిధిలో అభివృద్ధి పనులు,ఆర్థిక అంశాలపై ఆయన అదికారులను ఆరా తీస్తున్నారు.గత ప్రభుత్వ విధానాల వలన ఆయా రంగాలకు జరిగిన నష్టంపై ప్రభుత్వం ఏడు శ్వేత పత్రాలను విడుదల చేయాలనుకుంటుంది.పలు శాఖలకు సంబంధించి సమీక్షలు నిర్వహిస్తున్నారు.ఆయా రంగాలకు సంబంధించి కీలక సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.ఇంధన శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంలో ఆయన గత ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు.గత ప్రభుత్వం స్వల్పకాలిక ఒప్పందాల ద్వారా అయిదేళ్ళ వ్యవధిలో బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసిన విద్యుత్తు ఎంత,ఆ పరిస్దితి ఎందుకు వచ్చిందనే విషయాన్ని అధికారులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.సంస్దపై అప్పులు భారం పెరగడానికి గల కారణాలు ఎంటి తదితరంశాలపై సీఎం చంద్రబాబు కీలకంగా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వం ఎన్నడు లేని రీతిలో గత అయిదేళ్ళలో ఇంధన శాఖపై రూ.1.20లక్ష కోట్లపైగా అప్పుల భారాన్ని ఇంధనశాఖపై మోపడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసారు.మనం దీనిని ఎలా అధిగమించాలనే అంశంపై స్పందించాలని ఆయన ట్రాన్స్‌కో,జెన్‌కో, డిస్కంల ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు.గత ప్రభుత్వం విద్యుత్తు సంస్ద నిర్వహణ కోసం రూ.53,560 కోట్లు అప్పులు చేసింది.శ్లాబ్లు మార్పు, టారీఫ్‌ల సవరణ,ట్రైఅప్ పేరిట ప్రజలపై సుమారు రూ.18,817 కోట్లు చార్జీల భారాన్ని వేసింది.ఈ పరిస్దితుల మధ్య కుడా ఇంధన శాఖ పరిధిలో భారీగా ఎందుకు అప్పులు చేసారనే అంశంపై తనకు పూర్తి స్దాయి సమాచార నివేదిక ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో భాగంగా వివిధ వర్గాలకు ఉచితంగా అందించిన విద్యుత్తుకు సంబంధించిన రాయి తీ రూ.15,036కోట్లు చెల్లించలేదు. ప్రభుత్వ శాఖలు రూ.15,795 కోట్లు విద్యుత్తు బిల్లులను పెండింగ్‌లో పెట్టాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.వాటితో పాటు ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు రూ.2000కోట్లు అప్పుగా ఇచ్చినట్లు తెలిపారు.గత ప్రభుత్వానికి విద్యుత్తు పన్ను కింద రూ.3100కోట్లు ముందస్తుగానే చెల్లించినట్లు తెలిపారు.ఇటువంటి పరిస్దితుల్లో అవసరమైన మొత్తాన్ని సర్దుబాటు చేయడానికి అప్పులు తీసుకోక తప్పలేదని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.అయితే ఈ అంశంపై సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసారంటున్నారు.2022-23,2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి రూ.17,137 కోట్లు ట్రూ అప్ ప్రతిపాదనలు ఉన్నాయని అవి వసూలు కావాల్సి ఉందని అధికారులు సీఎంకు తెలిపారు.తీసుకున్న రుణాలపై వడ్డీ రూపేణా ఏటా సుమారు రూ.6000కోట్లు చెల్లించాల్సి వస్తోందని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. కృష్ణపట్టణం, వీటీపీఎస్‌లో థర్మల్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం జరిగినందున ప్రజలపై సుమారు రూ.15వేల కోట్లు విద్యుత్తు చార్జీల భారం వేయాల్సి వచ్చిందని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.ఇంధన శాఖపై ఈ నెల 8న శ్వేతపత్రం విడుదల చేయడానికి ముందే తాను మరో ఇంధనరంగంపై మరో సమీక్ష నిర్వహిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఆ సమావేశం నాటికి పూర్తి స్దాయి సమాచారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

వాస్తవాలన్నింటిని ప్రజలకు సమగ్రం శ్వేత పత్రం ద్వారా తేటతెల్లం చేద్దామన్నారు.ఇదే సందర్భంలో పురపాలక, పట్టణాభివృది శాఖాధికారులతో జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు అమరావతి రాజధాని నిర్మాణం,అసంపూర్తిగా ఉన్న భవనాల పూర్తి,ఈ అంశంలో పడిన ఆర్థికభారంపై ఈ నెల3న శ్వేతపత్రం విడుదల చేయాలని ఆదేశించారు.

# పోలవరం విధ్వంస కారకుడు జగన్ 34 మంది పెన్షనర్ల మరణానికి అతడే బాధ్యుడు

## రాజీనామా చేసిన వలంటీర్లకు నో ఛాన్స్, జలవనరుల మంత్రి రామానాయుడు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రామానాయుడు

**ప్రభాతవార్త: పాలకొల్లు,నరసాపురం.** రాష్ట్రంలో ప్రధానమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో గడిచిన 5 సంవత్సరాలలో జగన్ ప్రభుత్వం అనుసరించిన అహేతుక చర్యల వల్లనే పోలవరం ప్రాజెక్టు నేడు ఈ దుస్థితికి వచ్చిందని ప్రాజెక్టు విధ్యంస కారకుడు జగనేనని రాష్ట్ర జలవనరులు శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.మంగళవారం ఆయన కార్యాలయంలో జరిగిన మీట్ ది ప్రెస్‌లో మాట్లాడారు పోలవరం ప్రాజెక్టు ఏ దుస్థితిలో ఉన్నది ఏ ఏ పనులు తిరిగి చేపట్టాలి వాటికి అయ్యే ఖర్చు ఎంత? ఎంత కాలానికి పూర్తి చేయగల్గుతారు? తదితర అంశాలను క్షుణంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడానికి అమెరికా,కెనడా నుండి వచ్చిన అంతర్జాతీయ నిపుణులు గత మూడు రోజులుగా పరిశీలిస్తున్నారని మరో రెండు రోజులు వారు ప్రాజెక్టులోనే ఉండి నాణ్యత తదితర అంశాలపై అధ్యయనం చేయగలరని రామానాయుడు అన్నారు. ప్రాజెక్టు ఈ దశకు రావటానికి పూర్తిగా నాటి ముఖ్యమంత్రి జగన్ కారకుడన్నారు.పెన్షన్ విషయంలో కూడా ఏప్రియల్,మే నెలలో వాలంటీర్లను కాదనందుకు వృద్దులకు, దివ్యాంగులకు నరకం చూపించారని 34 మంది చావుకు పూర్తిగా జగన్ బాధ్యుడన్నారు.ఆయన స్వార్ధ రాజకీయాలకు గురైపోయిన హత్యలే అవని స్పష్టం చేసారు.ఒక రోజులో సచివాలయ సిబ్బందితో 95శాతం పెన్షన్లను పంపిణి చేయలేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిత్యయంతో పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టారని అందుకే ప్రతి వాడా కూడా పెన్షన్ల పండగను జరుపుకున్నారన్నారు వారి ముఖాల్లో కనపడిన ఆనందం మనసుకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు గత ప్రభుత్వం రాబోయే 25 సంవత్సరాల ఆదాయాన్ని సైతం తాకట్టు పెట్టిందని లక్షల కోట్లు ఋణాలు తెచ్చారన్నారు.వాలంటీర్ల విషయం మాట్లాడుతూ రాజీనామా చేసిన వారిని విధుల్లోకి తీసుకునే పరిస్థితి లేదని వారు రాజీనామా చేసి ఎన్నికల్లో వైసిపికి పనిచేసారన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు పెచ్చెట్టి బాబు, జి.వెంకటేశ్వరరావు, గొట్టు ముక్కల సూర్యనారాయణ రాజు,కోడి విజయ భాస్కర్,బొప్పన హరి కిషోర్,మామిడిశెట్టి పెద్దిరాజు,పాముల రజిని తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్

**సచివాలయం,జూలై 2,ప్రభాతవార్త :** శాసనసభ్యుల కోటాలో శాసనమండలిలో ఏర్పడిన రెండు ఖాళీల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సచివాలయంలో శాసనసభ కమిటీ హాల్లో మంగళవారం జరిగింది.జనసేన పార్టీతరపున అభ్యర్థిగా పిడుగు హరిప్రసాద్,టిడిపి తరుపున సి.రామచంద్రయ్య ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మంగళవారం ఏపి సచివాలయంలో నామినేషన్లు దాఖలుచేశారు.రిటర్నింగ్ అధికారి ఎం.విజయరాజు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి.వి.సుబ్బారెడ్డి,నామినేషన్ల స్వీకరించారు.జనసేనపార్టీ ప్రతినిధులు నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్,లోకం మాధవి, మండలి బుద్ధప్రసాద్,టిడిపి ప్రతినిధులు పయ్యావుల కేశవ్,ఎన్ఎండి ఫరూఖ్,జూలకంటి బ్రహ్మానందరెడ్డి,యేలూరి సాంబశివరావు లు హాజరయ్యారు.

# పెన్షన్ సొమ్ముతో పంచాయితీ ఉద్యోగి పరార్

## పెన్షన్‌దారులను ఆదుకున్న మంత్రి నిమ్మల

**ప్రభాతవార్త: పాలకొల్లు.** పాలకొల్లు రూరల్ మండలం లంకలకోడేరుకు చెందిన పంచాయితీ ఉద్యోగి పెన్షన్ సొమ్ము రూ 2.50లక్షలు బ్యాంక్ నుండి డ్రా చేసి పెన్షన్‌దారులకు పంపిణి చేయకుండా పరారయ్యాడు ఈ మేరకు పాలకొల్లు రూరల్ పోలీస్‌లు పంచాయితీ సెక్రటరీ-2 బి.రాముపై కేసు నమోదు చేసారు.38 మంది పెన్షన్‌దారులకు చెందిన సొమ్ముతో పరారుకావడంతో పెన్షన్‌దారులు ఇబ్బందిపడకుండా జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఆ డబ్బును స్వయంగా ఏర్పాటుచేసారు.నిందితుడు రాముకోసం పోలీసులు గాలిస్తున్నారు.

# స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసి గ్రామీణ వ్యవస్థను చక్కదిద్దుతాం

## - జల జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

### - అధికారులతో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వెల్లడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 2, ప్రభాతవార్త :** స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసి గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వెల్లడించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తాను నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, జ్యోతుల వెంకట అప్పారావు, వరుపుల సత్యప్రభ, జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా ఎస్పి ఎస్ .సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సమీక్షను ప్రారంభించి ఆయా శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, చేపట్టిన పనులు, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను వివరించాలని అధికారులను కోరారు. తొలుత చేపట్టిన జిల్లా పరిషత్ సమీక్షలో జడ్పి సీఈఓ ఎ.శ్రీరామచంద్రమూర్తి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు వాటితో చేపట్టిన పనులను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. 203 కోట్లు జడ్పి సాధారణ నిధులతో 472 పనులు చేపట్టగా 121 కోట్ల వ్యయంతో 281 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 191 పనులకు 91.77 కోట్లు నిధులు అవసరం ఉందని తెలిపారు. అలాగే కాకినాడ జిల్లా పరిధి మండల పరిషత్‌లలో 4.39 కోట్ల సాధారణ నిధులతో 269 పనులు చేపట్టి 2.35 కోట్ల వ్యయంతో 233 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 31 పనులు పూర్తి చేసేందుకు 85.45 లక్షల నిధులు అవసరమని తెలియజేశారు. ఈ పనులు జిల్లా అంతటా జరిగాయా, లేక కొన్ని మండలాల్లోనే జరిగాయా అనే అంశంపై నివేదిక సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ఈ సమీక్షలో జడ్పి, ఎంపిపిలలో చేపట్టిన పనుల్లో ఎక్కువ రోడ్లు, డ్రైయిన్లు, బిల్డింగ్ పనులే ఉన్నాయని, త్రాగునీరు, పారిశుద్ధ్యం కోసం నిర్దేశించిన టైఅప్ నిధులను అందుకు వాడకుండా, నిర్మాణ పనులకు మళ్లించడం వల్ల ఆవాసాల్లో డయేరియా వంటి సమస్యలు ఎదురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాగే 2019-2021 కాలానికి ఏపి మినరల్ డవలెప్ కార్పొరేషన్ జిల్లాలో వసూలు చేసిన ఇసుక సీనరేజీ సుమారు 101 కోట్ల మొత్తాన్ని, 16.41 కోట్ల జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీలకు జమచేయకపోవడం వల్ల స్థానిక సంస్థలు అభివృద్ధి, నిర్వహణ పనులకు అవసరమైన నిధులు కోల్పోయాయన్నారు. జిల్లాలో 1 జడ్పిటిసి, 13 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉందని జిల్లా కలెక్టర్ మంత్రికి తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ సమీక్షలో జిల్లాలోని 385 గ్రామ పంచాయతీల్లోని 667 ఆవాసాల్లో 3384 హాండ్ పంపులు, 20 సిపిడబ్ల్యూ స్కీంలు, 551 పిడబ్ల్యూఎస్ స్కీంలు, 214 ఎంపిడబ్ల్యూఎస్ స్కీంలు నిర్వహణలో ఉన్నాయని ఆ శాఖ ఎస్ఈ ఎన్‌వివి సత్యన్నారాయణ మంత్రికి వివరించారు. సిపిడబ్ల్యూ స్కీంల నిర్వహణకు ఏడాదికి 16.83 కోట్లు నిధులు అవసరమని తెలిపారు. అలాగే పాతబడిన స్కీంల్లో పరికరాల మార్పుకు 5.93 కోట్లు, ఫిల్టర్ సాండ్ మార్చేందుకు 6 కోట్లు నిధులు కావాలన్నారు. జల్ మిషన్ క్రింద జిల్లాలో 408 కోట్ల నిధులతో చేపట్టిన 874 పనుల ద్వారా 3.89 లక్షల ఇంటింటిక కొళాయి కనెక్షన్లు ఏర్పాటు లక్ష్యానికి గానూ గత ఏప్రియల్ మాసాంతానికి 3.15 లక్షలు (81శాతం) కనెక్షన్లు కల్పన పూర్తయ్యిందన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద 1650 కోట్ల అంచనాతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని 12 నియోజక వర్గాల పరిధిలో 32 మండలాలకు నీరందించేందుకు ప్రతిపాదించి మెగా సంస్థకు అప్పగించిన వాటర్ గ్రిడ్ పథకం, హెడ్‌వర్క్స్ కొరకు అవసరమైన 14 ఎకరాల భూసేకరణ పూర్తి కాకపోవడం వల్ల పనులు ముందుకు సాగలేదని మంత్రికి వివరించారు. పిఠాపురం నియోజకవర్గంలో త్రాగునీటి సరఫరా సమీక్షలో పిఠాపురం సిపిడబ్ల్యూ స్కీం క్రింద పిఠాపురం - రాపర్తి మధ్య హైవే అభివృద్ధి పనుల వల్ల పైపులైన్లు దెబ్బతిన్నందున 17 ఆవాసాలకు నీటి సరఫరాలో ఎదురైన సమస్యను, యు.కొత్తపల్లి మండలంలో నాగులాపల్లి సిపిడబ్ల్యూ స్కీంకు కొత్త కూటమి పంచాయతీలో 20 ఎకరాల మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ నీటిని అగ్మెంట్ చేయాల్సిన అవసరాన్ని ఎస్ఈ మంత్రికి వివరించారు. గ్రామ పంచాయతీల నిర్వహణ సమీక్షలో పంచాయతీలు సేకరించుకున్న జనరల్ ఫండ్ నిధులు సిబ్బంది జీతాలకే సరిపోతున్నందున, వాటికి త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణకు తగిన ఆదాయ వనరులు ఉండటం లేదని, అందువల్ల 15వ ఆర్థిక సంఘం నిధులను ఇందుకు మళ్లించడం జరిగిందని డిపిఓ భారతీ సౌజన్య మంత్రికి తెలిపారు. జిల్లాలో 10 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలలో విలీనానికి ప్రతిపాదించనందున వాటికి ఎన్నికలు జరగలేదని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. అటవీ శాఖ సమీక్షలో జిల్లాలో 565 చకిమీ విస్తీర్ణంలో 18.68 శాతం భూభాగంలో అడవులు ఉన్నాయని, ఏలేశ్వరం మండలంలో టెరిటోరియల్ అడవులు, తాళ్లరేవు మండలంలో మడ అడవులు ఉన్నాయని, వనాల అభివృద్ధికి ఈ సంవత్సరం 9.92 కోట్లు నిధులు కేటాయింపు జారీ అయ్యిందని డిఎఫ్ఓ ఎస్.భరణి మంత్రికి తెలిపారు.

# పోడు భూములపై చెంచులకు హక్కు కల్పిస్తాం



చెంచులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

- సాగు భూములను కొనసాగించాలని కలెక్టర్, డిఎఫ్ఒలకు ఆదేశం
- విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట
- 3.50 కోట్లతో నిర్మించిన కెజిబివి పాఠశాల ప్రారంభం
- మహిళా సంఘాలకు రూ.50.10 కోట్ల వడ్డీలేని రుణాలు
- పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ, శిశుసంక్షేమ మంత్రి సీతక్క

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 2, ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో తిండి తిప్పలు లేక అవస్థలు పడుతూ జీవనం కొనసాగిస్తున్న చెంచులకు వారు సాగు చేసుకునే పోడు భూములపై హక్కు కల్పించి వారి జీవనోపాధికి మనుగడ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క పేర్కొన్నారు. చెంచులు సాగు చేస్తున్న పోడు భూముల్లో చెంచులకే పూర్తి హక్కులు అందించాలని కలెక్టర్, డీఎఫ్ఓలకు మంత్రి సూచించారు. మంగళవారం నల్లమల్ల ప్రాంతంలో పర్యటించిన పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క మన్ననూరు అతిథి గృహంలో చెంచులతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. కొత్తగా చెట్లను నరికి సాగు చేయవద్దని చెంచు ప్రజలకు తెలిపారు. అడవిని కాపాడటంతో అడవి సంపదతో వనరులను సృష్టించుకోవాలని ఆమె సూచించారు. ఇందిరాగాంధీ, నెహ్రూ ఐటీడీఎలను ఏర్పాటు చేసి ఎస్టీలుగా గుర్తింపు తీసుకొచ్చి పోడు భూములను సాగు చేసుకునే హక్కు, రిజర్వేషన్లు అనేక చట్టాలు ఏర్పాటు చేశారని ఆమె గుర్తు చేశారు. నల్లమల్ల బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఐటీడీఎలు వెనుకబాటుకు గురయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చెంచు ప్రజలకు సరైన వైద్యం, ఆహారం, విద్య, ఇండ్లు ఉండేలా ఏర్పాట్లు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వృత్తిరీత్య వైద్యులు అయిన వంశీకృష్ణ దంపతులు నల్లమల్ల ప్రజలకు ఎంతో సేవలు చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోయే జాతుల్లో చెంచుజాతి కూడా ఉందని, ఆ జాతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. పోడు భూముల విషయంలో అధికారులు, చెంచు ప్రజలు సామరస్యంగా సమస్యను పరిష్కరించు కోవాలని, చెంచు ప్రజలు తమ పొలాల్లో హార్టికల్చర్ విధానంతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రొత్సహించాలని అధికారులకు సూచించారు. అడవిని కాపాడుకోవడంతో చెంచులకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. నల్లమల్ల ప్రాంతం చెంచుల అభివృద్ధికై ఎమ్మెల్యేతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


**విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట..**

విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందించాలని మంత్రి సీతక్క అన్నారు. అమ్రాబాద్ మండలంలో తెలుగుపల్లిలో రూ.3.50 కోట్ల నిధులతో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ కస్తూర్బా పేరిట అందమైన అత్యాధునికమైన నూతన విద్యా లయంగా నల్లమల్ల ప్రాంతంలోని తెలుగపల్లి కేజీబీవీ నిలిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నారనడానికి ఈ దేశాన్ని పాలించిన ఇందిరమ్మ, ఈ దేశానికి మొదటి రాష్ట్రపతిగా ఆదివాసీ మహిళ ఉదాహరణ అని, ప్రతి రంగంలో మహిళలు ముందంజలోకి వస్తున్నారని ఆమె గుర్తు చేశారు. కస్తూర్బా పాఠశాలకు ప్రహరిగోడ, సీసీ రోడ్డు నిర్మించాలని మంత్రి సీతక్కను పాఠశాల అధ్యాపకులు కోరడంతో ఆమె నిధుల నుంచి తక్షణమే మంజూరు చేస్తున్నానని మంత్రి హామీ ఇచ్చారు.

# భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

## కమిషనర్ శ్రీదేవసేనకు ఆర్‌యుపిపి-టిఎస్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 18,942 మంది ఉపాధ్యాయులకి పదోన్నతులు లభించాయి. పదోన్నతులు పొందిన వారిలో భాషా పండితులు కూడా ఉన్నారు. భాషా పండితుల నుంచి స్కూల్‌న అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతులు పొందారు. రాష్ట్రంలో సుమారు 10వేల మంది భాషా పండితుల నుంచి స్కూల్ అసిస్టెంట్లు(ల్యాంగేజెస్)గా పదోన్నతులు పొందారు. ఈ నేపథ్యంలో భాషా పండితుల నుంచి ఎస్ఏలుగా పదోన్నతులు కల్పించడంలో ప్రక్రియను సజావుగా నిర్వహించిన పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్య అడిషనల్‌న డైరక్టర్ లింగయ్యలకి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్-తెలంగాణ స్టేట్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. దశాబ్ధాలుగా పదోన్నతుల కోసం ఎదురు చూసిన తమకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, అడిషనల్ డైరక్టర్ లింగయ్యకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానమోని నర్సింహులు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.



ప్రజావాణిలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటిన్‌ను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

# ప్రజావాణికి అందిన 601 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 2, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతి బా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని ప్రజాభవన్ అధికారులను కల్సి వినతి పత్రాలు అందజేసారు.మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 601 దరఖాస్తులు అందాయి.వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 142,పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 87,మున్సిపల్ శాఖకు సంబంధించి 53,హోంశాఖకు సంబంధించి 47దరఖాస్తులు, పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 52,ఇతర శాఖలకు సంబం ధించి 220 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

**ప్రజాభవన్ ప్రాంగణంలో అన్నపూర్ణ క్యాంటిన్ ప్రారంభం**

ప్రజాభవన్ ప్రాంగణంలో మంగళవారం అన్నపూర్ణ ఐదురూపాయల భోజనం క్యాంటిన్‌ను జీహెచ్ఎంసీ అధికారులు ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.

3-7pg10.qxd:3-7pg10.qxd 01/01/01 6:24 AM Page 1



## చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం

### ఇంటర్నేషనల్ చెస్ రేటింగ్‌లో భారత్ హవా




**ఢిల్లీ:** భారత్ చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ (ఫిడే) రేటింగ్ జాబితాలో (ర్యాంకింగ్స్) టాప్-14లో ఇద్దరు భారతీయ మహిళలు ఉన్నారు. ద్రోణవల్లి హారిక 2వ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకుంది. ఇటీవలె బాలికల జూనియర్ వరల్డ్ టైటిల్‌ను గెలిచిన దివ్య దేశ్‌ముఖ్ 4 స్థానాలు మెరుగుపర్చుకుంది. దీంతో 24వ స్థానం నుండి 20వ స్థానానికి ఎగబాకింది. ఇక పురుషుల విషయానికి వస్తే ఫిడే రేటింగ్ జాబితాలో తొలి సారి ముగ్గురు భారత గ్రాండ్ మాస్టర్లు టాప్-10లో నిలిచారు. జూలై నెలకు సంబంధించిన ర్యాంకింగ్స్‌లో ఎరిగైసి అర్జున్ 4వ స్థానంలో, డి గుకేశ్ 7వ స్థానం, ఆర్ ప్రజ్ఞానంద 8వ స్థానంలో నిలిచారు. భారతీయ చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్11వ స్థానంలో నిలిచాడు. అరవింద్ చితంబరం ఏకంగా 18.5ఎలో రేటింగ్ పాయింట్లు మెరుగుపర్చుకుని 44వ స్థానం నుండి 29వ స్థానానికి ఎగబాకాడు. జూలై నెల పురుషుల రేటింగ్ లిస్ట్ టాప్ 100 జాబితాలో ఏకంగా 10 మంది భారతీయులు ఉండటం విశేషం. వీరిలో ఎరిగైసి అర్జున్, డి గుకేశ్, ప్రజ్ఞానంద, విశ్వనాథన్ ఆనంద్, విదిత్ సంతోష్ గుజరాతీ, అరవింద్ చితంబరం, పెంటల హారికృష్ణ, నిహాల్ నరిన్, ఎసనఎల్ నారాయణన్, సద్వాని రౌనక్ ఉన్నారు.

## దంబుల్లా సిక్సర్స్‌పై ఫాల్కన్స్ ఘన విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024 ఎడిషన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ క్యాండీ ఫాల్కన్స్ ఘన విజయం సాధించింది. పల్లెకెలె వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దంబుల్లా సిక్సర్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సిక్సర్స్ మార్క్ ఛాప్‌మన్ 61 బంతుల్లో 91 పరుగులతో నాటౌట్‌గా 8 ఫోర్లు, 4 సిక్సర్లు, చమిందు విక్రమ సింఘే 42 బంతుల్లో 62 నాటౌట్‌గా 4 ఫోర్లు, 3 సిక్సర్లు మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. వీరిద్దరూ మినహా సిక్సర్స్ ఇన్నింగ్స్‌లో ఎవరూ రాణించ లేదు. గుణతిలక 11 పరుగులు, కుశాల్ పెరేరా 0 పరుగులు, నువనిదు ఫెర్నాండో 4 పరుగులు, తౌహిద్ హ్రిదోయ్ 1 పరుగు చేసి ఔటయ్యారు. ఫాల్కన్స్ బౌలర్లలో షనక 3 వికెట్లు పడగొట్టగా, హస్నైన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఫాల్కన్స్, దినేశ్ చండీమల్ 40 బంతుల్లో 65 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు, ఏంజెలో మాథ్యూస్ 20 బంతుల్లో 37 పరుగులతో నాటౌట్‌గా, 5 ఫోర్లు, ఒక సిక్స్, షనక 15 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా 23 ఫోర్లు, 5సిక్సులతో విజృంభించడంతో 17.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. షనక సిక్సర్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. ముస్తాఫిజుర్ వేసిన 16వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, బౌండరీ సహా 23 పరుగులు పిండుకున్నాడు. సిక్సర్స్ బౌలర్లలో నువాన్ తుషార, ముస్తాఫీజుర్ రెహ్మాన్, అచల ధనంజయ, చమిందు విక్రమ సింఘే తలో వికెట్ పడగొట్టారు.

## వరల్డ్ కప్-2026 షెడ్యూల్ ఖరారు



**ఢిల్లీ:** ఇటీవలే ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసింది. ఇందులో విశ్వవిజేతగా భారత్ ట్రోఫీని కైవసం చేసుకుంది. తాజాగా ఐసీసీ-2026 వరల్డ్ కప్ షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఖరారు చేసింది. దీనికి సబంధించిన ఫార్మాట్‌ను ప్రకటించింది. ఈ వరల్డ్ కప్ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇటీవల జరిగిన వరల్డ్ కప్ తరహాలోనే ఈ టోర్నీ కూడా జరగనుంది. 2026 వరల్డ్ కప్‌లో 20 జట్లుతో టోర్నీ జరుగుతుందని క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. వచ్చే ఈ ప్రపంచ కప్‌కు మొత్తం 12 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. ఆతిధ్య హోదాలో 2, గత టోర్నీలో ప్రదర్శన ఆధారంగా 7 జట్లకు అర్హత లభించనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రస్తుత ర్యాంకుల ఆధారంగా మరో 3 జట్లు అర్హత సాధించనున్నాయి. ఆతిధ్య జట్ల హోదాలో ఇప్పటికే భారత్, శ్రీలంక అర్హత సాధించాయి. మెరుగైన ర్యాంకులతో న్యూజిలాండ్, ఐర్లాండ్, పాకిస్థాన్ జట్లు ఈ టోర్నీలో ఆడబోతున్నాయి. ఇక మరో 8 జట్లకు క్వాలిఫైయింగ్ టోర్నీని నిర్వహిస్తారు. ఇక ప్రస్తుత టోర్నీలో మాదిరిగా 20 జట్లును 4 గ్రూపులుగా విభజిస్తారు. ఆ తర్వాత గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. ఈ సూపర్ 8లో అగ్రస్థానంలో నిలిచిన 2 జట్లు సెమీఫైనల్స్‌లో ఎంట్రీ ఇస్తాయి. సెమీఫనల్‌లో గెలుపొందిన జట్లు ఫైనల్‌లో ఆడతాయని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పేర్కొంది.

# ప్లేయర్ల రిటెన్షన్ వార్

### నలుగురికే ఛాన్స్ అంటున్న బిసిసిఐ

### 8 మంది కావాలంటోన్న ఫ్రాంచైజీలు

### ఐపిఎల్ 2025 వేలంపై కొనసాగుతున్న ప్రతిష్టంభన



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18 కోసం నిర్వహించే మెగా వేలానికి సంబంధించిన కొత్త నిబంధనలపై భారత్ క్రికెట్ బోర్డు (బిసిసిఐ), ఫ్రాంచైజీల మధ్య వార్ నడుస్తోంది. ఈ వేలానికి ముందు ప్రతి ఫ్రాంచైజీ కొంత మంది ఆటగాళ్లను మాత్రమే ఉంచుకోవాలి. మిగిలిన వారందరినీ విడుదల చేయాల్సి ఉంటుంది. ఐపీఎల్ సీజన్ 2025కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే బిసిసిఐ ప్రారంభించింది. ఈ నేపథ్యంలోఆటగాళ్ల రిటెన్షన్ అంశంపై బోర్డు తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. ఈ మెగా వేలానికి ముందే ఆగటాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. ఈ రిటెన్షన్ కోసం కొన్ని షరతులు కూడా విధించారు. ఈ షరతుల ప్రకారం ముగ్గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే వీలుంది. రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కింద మరో ప్లేయర్‌ను అంటే 4 గురురికి మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన ఫ్రాంచైజీలు తమ పాత ఆటగాళ్లలో 4గురు ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకునే వీలుంది. అంటే 42 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ముగ్గురిని రిటైన్ చేసుకుంటే 33 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు చెల్లించాలి. అదే ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఇవాల్సి ఉంటుంది. 4గురు ఆటగాళ్లను రిటైన్ చేస్తే 1వ ఆటగాడు 16 కోట్ల రూపాయలు, 2వ ఆటగాడు 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడు 8 కోట్ల రూపాయలు, 4వ ఆటగాడు 6 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అదే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 15 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 11 కోట్ల రూపాయలు, 3వ ప్లేయర్‌కు 7 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 14 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 10 కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఈ ప్రకారం మొత్తం 24 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఒకే ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 4 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి ద్వారా మొత్తం 4గురు ఆటగ్లాను రిటైన్ చేసుకునేందుకు బిసిసిఐ ఫ్రాంచైజీలకు అనుమతినిచ్చింది. అయితే ఇప్పుడు కొన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇది జట్టు బ్రాండ్ వాల్యూను తగ్గించేలా చేస్తాయని ఫ్రాంచైజీలు వాదిస్తున్నాయి. ఐపీఎల్-2025 కు సంబంధించి నిర్వహించే వేలానికి రి కొన్నిన ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతించాలని క్రికెట్ బోర్డును కోరుతున్నాయి. కొన్ని బలమైన జట్లు 8 మంది ఆటగాళ్లను నిలబెట్టుకోగా, ఇతర జట్లకు ఎంచుకునే అత్యుత్తమ ఆటగాళ్లు లేకపోవడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. ఉదాహరణకు ఐపీఎల్-2024కు సంబంధించి డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేస్తే, ప్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపించిన చాలా మంది ప్లేయర్లను రిటైన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు పేలవ ప్రదర్శన కనపర్చిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు మెగా వేలం ద్వారా కొత్త జట్లను సమకూర్చుకోవాలని యోచిస్తున్నాయి. అయితే కోల్‌కత్త నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వంటి ఫ్రాంచైజీలు 8 మంది ముఖ్యమైన ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మెగా వేలంలో స్టార్ ఆగటాళ్లు కనిపించే అవకాశం లేకపోలేదు. అందువల్ల ఫ్రాంచైజీలు మొదట్లో 8 మంది ఆటగాళ్లను ఉంచడానికి వ్యతిరేకించాయి. అయితే ఐపీఎల్ ఫ్రాంచైజీల అభ్యర్థనపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో మెగా వేలానికి ముందే ఆటగాళ్ల రిటెన్షన్‌కు క్రికెట్ బోర్డు కొత్త నిబంధనలు రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## టీమిండియా సిరీస్‌కై జట్టును ప్రకటించిన జింబాబ్వే

### టూర్‌కు బయలు దేరిన శుభ్‌మన్ గిల్ టీమ్

**ఢిల్లీ:** స్వదేశంలో భారత్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు జింబాబ్వే తన జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోవైపు ఇప్పటిఏ భారత్ తన జట్టును ప్రకటించింది. శుభమన్ గిల్ కెప్టెన్సీలోని టీమిండియా జింబాబ్వే టూరుకు బయలు దేరింది. ఇక జింబాబ్వే జట్టుకు సికిందర్ రజా సారథ్యం వహించనున్నారు. యువ బ్యాటర్ అంతుమ్ నక్వీకి తొలిసారి సెలక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. అయితే నక్వీ భారత్‌తో టీ 20 సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై ఇంకా క్లారిటీ రాలేదు ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగిన నక్వీ గత ఏడాది జింబాబ్వేకు మకాం మార్చాడు. ప్రస్తుతం జింబాబ్వే దేశీవాళీ క్రికెట్‌లో ఆడతున్నాడు. ఈ క్రమంలో జింబాబ్వేకు అత్యున్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని నక్వీ గట్టిగా నిర్ణయించుకున్నాడు. దీంతో ఆ దేశ పౌరసత్వం కోసం నక్వీ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అతడి సిటిజన్‌షిప్‌ను ఇంకా అక్కడి ప్రభుత్వం అంగీకరించ లేదు. ఇదే సమయంలో దేశీవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో జింబాబ్వే సెలక్టరులన అతడిని ఎంపిక చేశారు. ఇక గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న వెస్లీ మాధవెరె, బ్రాండన్ మవుతా సెలక్టర్లు పిలుపునిచ్చారు. ఫైనల్‌గా జింబాబ్వే జట్టులో సికందర్ రజా (కెప్టెన్), ఫరాజ్ అక్రమ్, బ్రియాన్ బెన్నెట్, జోనాధన్ క్యాంప్‌బెల్, టెండై చటారా, ల్యూక్ జోంగ్వే, ఇన్నోసెంట్ కైయా, క్లైవ్ మదాండే, వెస్లీ మాధవెరె, తాడివానాష మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, బ్రాండన్ మవుటా, బ్లెస్సింగ్ ముజరబానీ, ఆస్టుమ్‌డ్ మైకెర్ స్రాబానీ, డి మిల్టన్ శుంబాకు స్థానం కల్పించారు. ఈ సిరీస్ ఈ నెల 6 నుండి ప్రరంభం కానుంది. అన్ని మ్యాచ్‌లు హారారే వేదికగా జరగనున్నాయి.

## అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంలో కొత్త మలుపు..

**న్యూఢిల్లీ, జులై 2:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్, భారత వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌ల మధ్య వివాదం మంగళవారం మరో కొత్త మలుపు తిరిగింది. భారత కేపిటల్ మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి నుంచి తమకు షోకాజ్ నోటీసులు అందినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. అదానీ స్టాక్స్‌పై పెట్టుబడుల్లో తాము నిబంధనల్ని ఉల్లంఘించినట్లు అందులో పేర్కొన్నట్లు తెలిపింది. తాజా పరిణామాల్లో భాగంగా కోటక్ బ్యాంకును కూడా ఈ వ్యవహారంలోకి లాగడం విశేషం. సెబి షోకాజ్ నోటీసులను హిండెన్‌బర్గ్ 'అర్థం లేనివి'గా కొట్టిపారేసింది. ఉద్దేశపూర్వకంగా జారీచేసిందని ఆరోపించింది. భారత్‌లోని శక్తిమంతమైన వ్యాపారవేత్తల లోపాలను ఎత్తిచూపే వారిని బెదిరించే చర్యగా అభివర్ణించింది. అదానీ గ్రూప్ అవకతవకలను బయటపెట్టిన సమయంలోనే తాము ఆయా కంపెనీల స్టాక్స్‌పై షార్ట్ చేసినట్లు స్పష్టంగా వెల్లడించామని పేర్కొంది. అంటే అదానీ షేర్ల పతనాన్ని ముందే అంచనా వేసి వాటిపై ట్రేడ్ చేసినట్లు బహిర్గతం చేశామంది. కోటక్ బ్యాంకు విదేశీగడ్డపై ఓ ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. దాన్ని ఉపయోగించుకొని ఓ పెట్టుబడి భాగస్వామి ద్వారా అదానీ స్టాక్స్‌ను షార్ట్ చేసినట్లు ఆరోపించింది. దీని వల్ల కోటాక్ బ్యాంకు పెద్దగా లాభాలు మాత్రం ఆర్జించలేక పోయిందని తెలిపింది. ఆ పెట్టుబడి భాగస్వామి ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. సెబి అందించిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా కోటక్ పేరు గానీ, ఆ సంస్థ బోర్డు సభ్యుల ప్రస్తావన గానీ లేదని హిండెన్‌బర్గ్ పేర్కొంది. మరోవైపు సదరు ఇన్వెస్టర్‌తో ఉన్న సంబంధాలతోనే తాము అదానీ షేర్ల షార్టింగ్ చేశామని, తద్వారా 4.1 మిలియన్ డాలర్ల స్థూల ఆదాయం పొందినట్లు తెలిపింది. అదానీ అమెరికా బాండ్ల షార్ట్ ద్వారా 31వేల డాలర్లు లభించినట్లు వెల్లడించింది. ఖర్చులు, ఇతర వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటే తమకు లభించింది ఏమీ లేదని తెలిపింది. పైగా తాము కేవలం ఒకే ఒక్క పెట్టుబడి భాగస్వామితో కలిసి షార్టింగ్ చేశామని తెలిపింది. దీన్ని బట్టి లాభాల కోసం తాము వివిధ సంస్థలతో కలిసి కుమ్మక్కై అదానీ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నామని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని పేర్కొంది.



## బ్యాంకింగ్ రంగంపై కేంద్రం నిఘా..

**న్యూఢిల్లీ, జులై 2:** బ్యాంకింగ్ రంగంలో సమూల మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటిసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్కరణలపై ఫోకస్ పెట్టింది. పలు బ్యాంకుల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రెండు దఫాలుగా ముందుకు సాగింది. అయితే ఇదే రంగంలో త్వరలో మరో బిగ్ అప్‌డేట్ వస్తుందని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. రెండోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 4 చిన్న బ్యాంకుల విలీనానికి పనులు చకచకా జరిగిపోతున్నట్లు తెలిసింది. ఇందుకోసం బ్యాంకింగ్ రెగ్యులేషన్ సవరణ చట్టంలో మార్పులు చేసేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పలు నివేదికల ప్రకారం, విలీనం కోసం ప్రభుత్వం ముందు రెండు ప్లాన్స్ ఉన్నట్లు తెలిసింది. మొదటగా యుసిఒ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలను విలీనం చేయాలని చూస్తోంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు లేదా ఇండియన్ బ్యాంకుతో వీటిని విలీనం చేయడం అనేది రెండవ ప్లాన్‌గా సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు, మూడేళ్లుగా పరిశీలిస్తే సదరు 4 బ్యాంకుల పనితీరు గణనీయంగా మెరుగుపడింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో ప్రభుత్వానికి 98.25 శాతం వాటా ఉండగా, సెంట్రల్ బ్యాంకులో 93.08 శాతం, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 86.46 శాతం, యూకో బ్యాంకులో 95.39 శాతం వాటా ఉన్నాయి. 2019లో 10 ప్రభుత్వ రంగ బ్యాంకులను 4 సంస్థలుగా విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.



## డివైన్ పవర్ ఎనర్జీ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ ఐపిఒ మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. చిన్న కంపెనీ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన వెంటనే ఇన్వెస్టర్ల కళ్లు బైర్లుకమ్మే లాభాలను పంచింది. మంగళవారం మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు 287 శాతానికిపైగా లాభంతో రూ.155 వద్ద లిస్టయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును కేవలం రూ.40 ధరకు విక్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో దేశీయ మార్కెట్ల నుంచి మంగళవారం రూ.22.76 కోట్లను విజయవంతంగా సమీకరించింది. భారీ లాభకరమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.162.75 స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు ఏకంగా తొలి రోజే కంపెనీ ఐపిఒ నుంచి 300శాతం కంటే ఎక్కువ లాభం పొందారు. ఐపిఒలో కంపెనీ షేరుధర రూ.40 కాగా ఇప్పుడు దాని షేర్లు రూ.160 దాటాయి. డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ ప్లాట్‌ఫారమ్‌లో జాబితా అయ్యాయి. తాజా ఐపిఒ నుంచి విజయవంతంగా సమీకరించిన నిధులను కంపెనీ తన వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. వాస్తవానికి డివైన్ పవర్ ఎనర్జీ కంపెనీ 2001లో స్థాపించబడింది. తాజా ఐపిఒలో కంపెనీ 56.90 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. తాజా ఐపిఒ కోసం కంపెనీ ప్రైస్ బ్యాండ్ రూ.36-40గా నిర్ణయించింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1.20 లక్షల పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. లాట్ పరిమాణాన్ని 3వేల షేర్లుగా నిర్ణయించింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లోముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 18 పాయింట్లు నష్టపోయి 24,123 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 34పాయింట్లు నష్టపోయి 79,441 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టర్లు మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు లాభాల్లోకి చేరుకున్నాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## వాణిజ్యం

## కృత్రిమ మేధపై ప్రైవేట్ పెట్టుబడిలో పదో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జులై 2:** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్న నేపథ్యం లో ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు భారీ గా పెరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్‌లో ఏఐ వాడకానికి ప్రాముఖ్యత పెరుగుతుంది. దీంతో ప్రభుత్వం కూడా దేశంలో కృత్రిమ మేధస్సుపై ఎక్కువ దృష్టిపెట్టింది. ఇదిలా ఉండగా, ఇటీవల విడుదలైన బాండ్ కేపిటల్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఏఐలో రూ.11వేలకోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడితో భారతదేశం 10వ స్థానంలో ఉంది. భారత్ ఢిల్లీలో గ్లోబల్‌ఇండియా ఏఐ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఈ డేటా వచ్చింది. ఈ జాబితాలో రూ.5.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులతో అమెరికా అగ్రస్థానంలో ఉందని నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత 8 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో చైనా రెండవ స్థానం, తర్వాత యుకె, జర్మనీ, స్వీడన్, ఫ్రాన్స్, కెనడా, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా గరిష్టంగా ఏఐలో ప్రైవేట్ పెట్టుబడులను అందుకున్న జాబితాలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐపై ఎక్కువ పెట్టుబడి పెడుతున్న దిగ్గజ 17 కంపెనీలు మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, ఆపిల్, ఆల్ఫాబెట్, అమెజాన్ వంటివి ఎక్కువగా అమెరికాకు చెందినవిగా ఉన్నాయి. ఈ 17 కంపెనీలలో తొమ్మిది కంపెనీలు టెక్, ఏఐ రంగంలో ఉన్నాయి. నివేదిక ప్రకారం, 2వేల దశకం ప్రారంభంలో స్థాపించబడిన వాటి కంటే కొత్త తరం కంపెనీలు 100 మిలియన్‌ల వినియోగదారులను చాలా వేగంగా చేరుకుంటున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. ఏఐ పెట్టుబడుల పరంగా అమెరికా ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, దీనికి పోటీగా చైనా, భారత్ కూడా ఎక్కువ పెట్టుబడులను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.




## హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు నిలిపివేత..

**ముంబై, జులై 2:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్(సిబిఎస్)ను కొత్త ఇంజినీరింగ్ ప్లాట్‌ఫారమ్‌కు మారుస్తున్న నేపథ్యంలో యుపిఐ సేవలను తాత్కాలికంగా కొన్ని గంటల పాటు నిలిపేస్తామని ప్రకటించింది. దాని కోసం జులై 13, 2024 శనివారం ఉదయం 3:00 నుంచి 3:45 వరకు, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు యుపిఐ సేవలు పనిచేయవని తెలిపింది. బ్యాంకింగ్ పనితీరు, సామర్థ్యం, విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని బ్యాంకు ప్రకటనలో చెప్పింది. కస్టమర్లకు మరింత వేగంగా సేవలందించేందుకు ఈ మైగ్రేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపింది. బ్యాంక్ సర్వర్లను యాక్సెస్ చేసేటప్పుడు అధిక ట్రాఫిక్ వాల్యూమ్‌ను నిర్వహించడానికి ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. శనివారం బ్యాంకు సెలవు కావడంతో ఈ అప్‌డేషన్ కోసం జులై 13ను ఎంచుకున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి పేర్కొంది. యుపిఐ వినియోగదారులు మాత్రం శనివారం బ్యాంకు ప్రకటించిన సమయాన్ని గమనించాలని కోరింది. కస్టమర్లు అంతకు ముందుగానే బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్లాన్ చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14